అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 31-5-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 150 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

ఆగని రెజ్లర్ల పోరాటం

పతకాలను గంగా నదిలో కలిపేందుకు యత్నం

- వారి పతకాలను తీసుకుని ఐదు రోజుల సమయం కోరిన రైతు నేత నరేశ్ టికాయత్
- ఇండియా గేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్షకు మల్లయోధుల వెల్లడి



వివరాలు 2లో..



కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధం

దీనికి వ్యతిరేకంగా పార్లమెంటులో ఓటేస్తాం

- క్రేజీవాల్ పోరాటానికి మా మద్దతు
- రాజ్యాంగ రక్షణకు ముందుకు రావాలని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి
- సంయుక్త మీడియా సమావేశంలో సీతారాం ఏచూరి
- ఆర్డినెన్స్‌ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తాం : కేజ్రీవాల్
- సీపీఐ(ఎం) నేతలను కలిసిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ బృందం

న్యూఢిల్లీ : ఢిల్లీలో పరిపాలనా సేవల నియంత్రణపై మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయంలో సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, ఎంఎ బేబి, బృందాకరత్, ఎ. విజయ రాఘవన్‌లతో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతీషి మర్లెనా, ఎంపీలు సంజయ్ సింగ్, ...5లో



లోక్‌సభ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం


సీట్లను కోల్పోవడం బాధాకరం

- రాజకీయాలకతీతంగా గళమెత్తాలి : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జనాభా ప్రాతిపదికన జరగనున్న లోక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మంత్రి కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. అధిక జనాభాతో సతమతమవుతున్న దేశాన్ని కాపాడుకునేందుకు, జనాభా నియంత్రణ పద్ధతులు పాటించాలంటూ దశాబ్దాల నుంచి కేంద్రం చెబుతున్న మాటలను, విధానాలను నమ్మి ప్రగతిశీల విధానాలతో జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు ఈరోజు తీవ్ర అన్యాయానికి లోనయ్యే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. ప్రగతిశీల విధానాలతో ముందుకు పోతున్న దక్షిణాది రాష్ట్రాలు ఈ నూతన డిలిమిటేషన్‌తో తక్కువ లోక్ సభ స్థానాలు పొందడం అన్యాయం, బాధాకరమని వాపోయారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తులను పట్టించుకోకుండా జనాభాను నియంత్రించని చేయని రాష్ట్రాలు, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్ల పెంపులో లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. జనాభాను నియంత్రించిన కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు తమ ప్రగతిశీల విధానాల వల్ల శిక్షించబడుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేవలం జనాభా నియంత్రణ మాత్రమే కాకుండా అన్ని రకాల మానవాభివృద్ధి సూచీల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని, 18 శాతం జనాభా ...5లో



దిక్కుతోచని రైతన్న





కొనుగోళ్లలో ఆలస్యం.. తడిసిన ధాన్యం

- రెండ్రోజులుగా భారీ వర్షం

రైతు బతుకు ఆగమవుతోంది.. యాసంగి వరి పంట కోతలు పూర్తయి రెండు నెలలు కావస్తున్నా.. కొనుగోళ్లు ఇంకా పూర్తవ్వలేదు. ఇప్పటి వరకు 50లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించినట్టు పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. అయితే చాలా ధాన్యం కేంద్రాల్లోనే ఉండటం గమనార్హం. కొనుగోళ్లు ఆలస్యంగా ప్రారంభించడం.. లారీల కొరతతో తూకం వేసిన ధాన్యం కూడా కేంద్రాల్లోనే వారాల తరబడి ఉండటంతో అకాల వర్షాలకు రైతు ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. తాజాగా సోమవారం రాత్రి, మంగళవారం కురిసిన భారీ వర్షానికి మరోసారి కోలుకోలేని దెబ్బ తగిలింది. ధాన్యం బస్తాలు తడిసిపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు.

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

ఇప్పటికే దాదాపు పూర్తికావాల్సిన కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరగడం.. మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలు లేవనే సాకుతో అధికారులు అలసత్వం వహించడమే ఈ దుస్థితికి కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం తూకం వేసి వారం రోజులు గడుస్తున్నా మిల్లులకు తరలించకపోవడంతో క్వింటాళ్ల కొద్దీ ధాన్యం వర్షార్పణమైంది. తడిసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం పలుచోట్ల ఆందోళన చేశారు.

ఆదిలాబాద్ జిల్లా దండేపల్లి సమీపంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మంచిర్యాలలో యాసంగిలో లక్షకు పైగా ఎకరాల్లో వరి సాగు చేశారు. పంట చేతికొచ్చిన తర్వాత వడ్లను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన అన్నదాతలకు ఊహించని పరిణామం ఎదురైంది. వారం, పది రోజుల పాటు రైతులు తూకం వేసిన ధాన్యం వద్దే నిరీక్షించాల్సి వస్తోంది. రెండ్రోజులపాటు కుండపోత వర్షం కురవడంతో ధాన్యాన్ని కాపాడుకోలేకపోయారు. టార్పాలిన్లు పూర్తిగా కప్పే సమయం లేకపోవడంతో చాలా వరకు ధాన్యం తడిసిపోయింది. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దండేపల్లి సమీపంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. అధికారులు హామీనివ్వడంతో నిరసన విరమించారు.

> **పేచీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని అన్నదాతల డిమాండ్**

నల్లగొండ జిల్లా భూదాన్ పోచంపల్లిలో నేతన్న విగ్రహం రోడ్డుపై రైతులు ధర్నా చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి వడ్ల రాశులు పోసుకొని నిరీక్షిస్తున్నామని, వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలకు ధాన్యం తడిసి ముద్దైపోతుందని బిక్కు బిక్కుమంటూ ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు వెంట వెంటనే లారీలను పంపించకపోవడంతో కాంటా వేసిన ధాన్యం అక్కడే నిల్వ ఉంటోందని, దాంతో మిగతా ధాన్యం తూకం బంద్ చేస్తున్నారని తెలిపారు. మరోవైపు మిల్లర్లు తరుగు పేరిట మోసం చేస్తున్నారని, ధాన్యం సరిగా లేదంటూ కొనుగోలును పొడిగిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు పోలీసులు రైతులకు సర్ది ...6లో

నకిలీ కరెన్సీ హల్‌చల్

- 14శాతం పెరిగిన రూ.500 దొంగ నోట్లు
- ఇప్పటికీ నగదే కింగ్ : ఆర్‌బీఐ వార్షిక నివేదిక వెల్లడి



వివరాలు 5లో

37 మంది అభ్యర్థులపై వేటు

- పోటీ పరీక్షలు రాయకుండా శాశ్వత డీబార్
- టీఎస్‌పీఎస్సీ కీలక నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రశ్నాపత్రాల లీకేజీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. లీకేజీతో సంబంధమున్న 37 మంది అభ్యర్థులపై వేటు వేసింది. పోటీ పరీక్షలు రాయకుండా శాశ్వతంగా డీబార్ చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల ...2లో

హింసకు కేంద్రమే కారణం

- అమిత్ షాతో మణిపూర్ విద్యార్థి సంఘాలు



న్యూఢిల్లీ : మణిపూర్‌లో గత కొంతకాలంగా కొనసాగుతున్న హింసాకాండకు కేంద్ర, రాష్ట్ర భద్రతా దళాలే కారణమని మణిపూర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఢిల్లీ (ఎంఎస్ఏడీ) విమర్శించింది. రాష్ట్రంలోని కుకీలు, ...5లో

కార్మికుల పక్షాన నిరంతర పోరాటం

- సీఐటీయూ ఆవిర్భావ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణలు

వివరాలు 2లో..



ఆకలి చావుల నుంచి అభివృద్ధి వైపు...

వానాకాలం మొదలైందంటే రైతుల కండ్లు ఆకాశం వైపు, చేతులు వడ్డీ వ్యాపారస్తుల వైపు చాచేవారు. ఆకలిచావులు, అంబలి కేంద్రాలు, వలసలు, రైతు ఆత్మహత్యలు తెలంగాణాలో నిత్యకృత్యంగా ఉండేవి. పాలమూరు కూలీలంటేనే ప్రపంచ వ్యాప్తంగా పెట్టింది పేరు. అలాంటి ప్రాంతం నేడు అభివృద్ధిలో పరుగులు తీస్తోంది. రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే నేటి అభివృద్ధి. పది సంవత్సరాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలబెట్టేలా జరిగిన అభివృద్ధిని నెమరువేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సాధించిన విజయాలపై నిరంజన్‌రెడ్డి నవతెలంగాణా మహబూబ్‌నగర్ ఉమ్మడి ప్రాంతీయ ప్రతినిధి ఏ. పరిపూర్ణంకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వ్యవసాయం, అనుభంధ రంగాల అభివృద్ధిపై ఆయన మాటల్లోనే..

వ్యవసాయం నాడు తిరోగమనం - నేడు పురోగమనం

- గతంలో ఆకాశం వైపు చూసే రైతులు.. ఇప్పుడు కాలువల నీళ్లతో పంటల సాగు
- 14 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితం 10 సంవత్సరాల అభివృద్ధిలో ఓ మైలురాయి
- నవతెలంగాణతో వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ములాఖాత్





రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయంలో అభివృద్ధి ఏ మేరకు సాధించారు?

రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణా ఉద్యమ సమయంలో అప్పటి పాలకులు తెలంగాణాను కించపరిచే విధంగా మాట్లాడారు. నీళ్ల రావన్నారు, విద్యుత్ లేక రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. విద్య, ఉపాధికి నిధులు ఎక్కడ నుండి తెస్తారని ప్రశ్నించారు. వారి మాటలను తలకిందులు చేస్తూ ఉచిత విద్యుత్తు 24 గంటలు ఇస్తున్నాము. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఏడాదికి 2 పంటలకు సాగునీరునందిస్తున్నాం. ఇప్పుడు ఏ రాష్ట్రం వెళ్లినా తెలంగాణ పథకాలపైనే చర్చ జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్ళు, నిధులు, నియామకాల మీద దృష్టి సారించాం. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పురుడుపోసుకున్న తెలంగాణ ...5లో



దోస్త్‌కు 56,051 మంది రిజిస్ట్రేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, బీసీఏ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 56, 051 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి తెలిపారు.

37 మంది అభ్యర్థులపై వేటు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో సంబంధమున్న ఆ 37 మంది అభ్యర్థులను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. టీఎస్‌పీఎస్సీ భవిష్యత్తులో నిర్వహించే పోటీ పరీక్షలకు అనుమతించ కూడదని కమిషన్ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై అభ్యంతరాలుంటే రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆ 37 మంది అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు సిట్ 44 మందిపై కేసు నమోదు చేయగా, వారిలో 43 మందిని అరెస్టు చేసింది. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది. ఇంకోవైపు లీకేజీతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం ప్రక్షాళన చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్సీకి పది పోస్టులను మంజూరు చేసింది. టీఎస్‌పీఎస్సీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా బిఎం సంతోష్‌ను, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా ఎస్ జగదీశ్వర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించిన సంగతి విదితమే.

డీబార్ అయిన అభ్యర్థులు

1. పులిదిండి ప్రవీణ్‌కుమార్ 2. అట్ల రాజశేఖర్‌రెడ్డి 3. రేణుక రాథోడ్ 4. లావుడ్యావత్ డాక్యానాయక్ 5. కె రాజేశ్వర్, 6. కె నీలేష్ నాయక్ 7. పి గోపాల్ నాయక్ 8. కె శ్రీనివాస్ 9. కె రాజేందర్ నాయక్ 10. షమీమ్ 11. ఎస్ సురేష్ 12. డి రమేష్ కుమార్ 13. ఎ ప్రశాంత్‌రెడ్డి 14. టి రాజేందర కుమార్ 15. డి తిరుపతయ్య 16. సాన ప్రశాంత్ 17. వై సాయి లౌకిక్ 18. ఎం సాయి సుష్మిత 19. కోస్గి వెంకట జనార్ధన్ 20. కోస్గి మైబయ్య 21. కోస్గి రవి 22. కోస్గి భగవంత్ కుమార్ 23. కొంతమ్ మురళీధర్ రెడ్డి 24. ఆకుల మనోజ్ కుమార్ 25. ఆది సాయిబాబు 26. పొన్నం వరుణ్ కుమార్ 27. రమావత్ మహేష్ 28. ముడావత్ శివకుమార్ 29. దానంనేని రవి 30. గున్‌రెడ్డి క్రాంతి కుమార్‌రెడ్డి 31. కొంతమ్ శశిధర్‌రెడ్డి 32. అట్ల సుచిత్రరెడ్డి 33. జిపి పురేందర్ నూతన్ రాహుల్ కు మార్ 34. లావు దయ శాంతి 35. రమావత్ దత్తు 36. అజ్మీర పృథ్వీ రాజ్ 37. జాదవ్ రాజే శ్వర్.

VIJAYA DIAGNOSTIC CENTRE LIMITED

VIJAYA DIAGNOSTIC CENTRE

CIN: L85195TG2002PLC039075

Regd. Office: No.6-3-883/F, FPA Building, Near Topaz Building, Punjagutta, Hyderabad-500082, Telangana, India, Phone: 040-23420422, Website: www.vijayadiagnostic.com, Email: ir@vijayadiagnostic.in

31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో, ఒకవేళ పేర్కొనపోతే)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి రిఫర్ నోట్ 3)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంబంధిత 3 నెలలు 31.03.2022 (ఆడిట్‌చేసినవి రిఫర్ నోట్ 3)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	12,099.28	45,922.27	11,620.03
2	పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం	3,650.09	11,351.00	3,143.17
3	పన్నుకు ముందు మరియు మినహాయింపుగల ఐటంలకు తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం	3,650.09	11,351.00	3,143.17
4	పన్ను తరువాత మరియు మినహాయింపుగల ఐటంల తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం	2,772.67	8,520.70	2,388.36
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	2,778.50	8,540.86	2,415.41
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	1,020.71	1,020.71	1,019.66
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)		53,452.23	
8	వాటా ఒక్కింటికి రాబడులు (ముఖ విలువ రూ.1/-చొప్పున) (ముగిసిన త్రైమాసికానికి వార్షికం కానిది & సంవత్సరం నుండి తేదీ)			
	- బేసిక్: (రూ.లో)	2.69	8.29	2.33
	-. డైల్యూటెడ్:(రూ.లో)	2.68	8.26	2.31

నాన్ కంట్రోలింగ్ ఇంట్రెస్ట్ ముందు

గమనికలు:

1. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు దిగువ విధంగా కలవు:

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి రిఫర్ నోట్ 3)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంబంధిత 3 నెలలు 31.03.2022 (ఆడిట్‌చేసినవి రిఫర్ నోట్ 3)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	11,833.29	44,957.93	11,374.05
2	పన్నుకు ముందు కాలవ్యవధికి లాభం (పిబిటి)	3,554.45	11,127.30	3,092.86
3	పన్ను తరువాత కాలవ్యవధికి లాభం (పిఏటి)	2,692.40	8,323.39	2,346.96
4	పూర్తి సమగ్ర ఆదాయం	2,697.46	8,342.78	2,371.79

2) 31.03.2023తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29మే, 2023న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

3) 31 మార్చ్, 2023 మరియు 31 మార్చ్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు కన్సాలిడేటెడ్ అంకెలు అనునవి పూర్తి ఆ.సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ అంకెలు మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరాల మూడవ త్రైమాసికపు కన్సాలిడేటెడ్ అంకెల ప్రచురించిన ఆడిట్‌చేయని సంవత్సరం నుండి తేది మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు.

4) 01.04.2022 నుండి 31.12.2022 వరకు ర్రిటెన్ డౌన్ వ్యాల్యూ (డబ్ల్యుడివి) పద్ధతిపై ఆధారంగా ఆస్తి, ప్లాంట్& ఇక్విప్‌మెంట్‌పై తరుగుదలను గ్రూప్ చార్జీచేసింది. 01.01.2023 నుండి, ఆస్తులలో ఫ్యూచర్ ఎకనామిక్ బెనిఫిట్స్ ఎంబోడైడ్ వినియోగాల యొక్క అంచనా పద్ధతి యొక్క టెక్నికల్ అసెస్‌మెంట్ ఆధారంగా తరుగుదల పద్ధతిని డబ్ల్యుడివి నుండి ఎస్ఎల్ఎం (స్ట్రైట్ లైన్‌మెథడ్)కు గ్రూప్ మారింది. దాని ప్రకారం, 31.03.2023తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి తరుగుదల తక్కువ ఉంది మరియు రూ.904.34 లక్షల అత్యధికంగా పన్నుకు ముందు లాభం ఉంది.

31.12.2022తో ముగిసిన త్రైమాసికం & 9 నెలల వ్యవధికి ఫలితాల్లో కల్పించిన తరుగుదలకు సదరుమార్పు ఖాతాపై ఏలాంటి ప్రభావం లేదు.

5. 29 మే, 2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్‌డైరెక్టర్లు, ఆ.సంవత్సరం 2022-23లో రూ.1/- చొప్పునగల ఈక్విటీ వాటాకు రూ./- చొప్పున అనగా 100% డివిడెండ్‌ను ప్రతిపాదించారు మరియు సిఫారసు చేశారు, అది జరగబోయే సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆమోదానికి లోబడి ఉంటుంది.

6. సెబీ ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొనవి సారాంశం. ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: (www.nseindia.com and www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.vijayadiagnostic.com) లో లభించును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
Vijaya Diagnostic Centre Limited
సం/-
డా.ఎస్.సురేంద్రనాథ్ రెడ్డి
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
DIN Number: 00108599

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29 మే, 2023

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

UNITY Small Finance Bank

కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతాక్రుజ్ (ఈస్ట్), ముంబయి-400 098.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువ సంతకందారుడు యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తం బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతకు మరియు హామీదారులకు **15-03-2023** తేదీన డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

రుణగ్రహీత మరియు హామీదారులు పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **27-05-2023** తేదీన స్వాధీనం చేసుకొన్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు హామీదారులకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరపరాదని మరియు ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఛార్జీకు లోబడి ఉంటుందని మరియు బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుందని తెలియజేయనైనది.

రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

రుణగ్రహీతలు/ హామీదారులు	తనఖాపెట్టిన ఆస్తుల యొక్క వివరాలు	బకాయి ఉన్న మొత్తం
1. వికె ట్రావెల్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్, 2. బుర్ర వెంకట్ 3. బుర్ర స్వప్న	ఆస్తికి సంబంధించి స్థిరాస్తి యొక్క ఎంసిహెచ్ పరిధిలోని నివాసం నెం.8-3-169/60/1376/27, సర్వే నెం.127, విస్తీర్ణం 100 చ.గ. లేదా 84చ.మీ. రాజీవ్ గాంధీనగర్, ఎస్‌పిఆర్ హిల్స్, యూసుఫ్‌గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు దీని యొక్క హద్దులు: నాలుగు హద్దులు (గిఫ్ట్ డీడ్ ప్రకారం) ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: పొరుగువారి యొక్క నివాసం నెం.8-3-169/60/1376/28, పడమర: పొరుగువారి నివాసం నెం.8-3-169/60/1376/38.	రూ.25,37,330.28/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ముప్పై మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) తేది:10-03-2023 నాటికి

తేది:31-05-2023, ప్రదేశం: హైదరాబాద్ (అధీకృత అధికారి) యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,

క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జీకు లోబడి ఉంటుందని బకాయిలను తిరిగి చెల్లించుటకులోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు /లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	రాజు బిట్ల/ భార్గవి బిట్ల/ LBHYD00005031698	(లోన్ డాక్యుమెంట్‌లో వివరించిన విధంగా/ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.207, రెండో అంతస్తు, ఇంటి నెం.06-296/డి/207 (పిటిఐఎన్ నెం.1150502258) బ్లాక్-డి, విస్తీర్ణం 846చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 33.8చ.గ. మరియు స్కూటర్ పార్కింగ్ కోసం రిజర్వ్ చేయబడింది, దీని యొక్క విస్తీర్ణం 15చ.అ. బ్లాక్-డి, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ అన్నింటిని కలుపుకొని "సిల్వర్ స్ప్రింగ్స్" అపార్ట్‌మెంట్, దీని యొక్క సర్వే నెంబర్లు 12,13& 14, కుతుబుల్లాపూర్ గ్రామం, జిహెచ్‌ఎంసి సర్కిల్, మండలం& రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ కుతుబుల్లాపూర్, జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: (విస్తీర్ణంతో కలుపుకొని) ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.103, పడమర: ఓపెన్ టు స్కై / భౌతిక స్వాధీనతా తేది:25-05-2023	26.06.2021/ Rs. 25,42,692.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది:31 మే,2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ

hmda — 4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

హెచ్ఎండిఎ యాక్ట్,2008లోని సెక్షన్ 15(3) ప్రకారం బహిరంగ ప్రకటన

(గవర్నమెంట్ మెమో నెం.14303/పిఎల్‌జి.ఐ(1)/2022, తేది:04-04-2023)

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్,2008 (యాక్ట్8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15 సబ్-సెక్షన్ (1) ప్రకారం సంక్రమించిన అధికారాల ప్రకారం రోడ్డు నెట్‌వర్క్‌కు సంబంధించి డ్రాఫ్ట్ వేరియేషన్‌లో భాగంగా మాస్టర్ ప్లాన్‌లో నోటిఫై చేసిన విధంగా హైదరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌డిఎ) ద్వారా జి.ఓ. ఎంఎస్ నెం.538 ఎంఏ& యుడి, తేది:29-10-2001 ప్రకారం ఆమోదితమై ఎన్నిసేజ్ చేయాలని ప్రతిపాదించింది. ప్రస్తుతమున్న రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలంలోని కొత్తగూడ గ్రామంలోని సర్వే నెంబర్లు 75,76,77,78&79లోని సైట్, దీని యొక్క మొత్తం విస్తీర్ణం ఎ.2.09. దీన్ని హైదరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌డిఎ) ద్వారా నోటిఫై చేయబడిన మాస్టర్ ప్లాన్ ద్వారా ఓపెన్ జోన్‌గా ఐడెంటి మార్కు చేయబడినది మరియు దీని యొక్క విస్తీర్ణం జి.ఓ. ఎంఎస్ నెం.538 ఎంఏ& యుడి, తేది:29-10-2001 ప్రకారం ఆమోదితమైనది. ఇది ఓపెన్ స్పేస్‌లో ఏదైనా లేఅవుట్‌లో భాగం కాకపోయిన కారణంగా దీన్ని ప్రస్తుతం రెసిడెన్షియల్ జోన్‌గా డెసిగ్నేట్ చేయాలని ప్రతిపాదించబడింది.దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం దయచేసి http://gazette.telangana.gov.in మరియు http://hmda.gov.in వెబ్‌సైట్లను సందర్శించాల్సిందిగా కోరడమైనది. సంబంధిత ప్రతిపాదనకు సంబంధించి ఎవరైనా వ్యక్తి లేదా బాడీ నుండి వచ్చే అభ్యంతరాలు/సూచనలను పరిగణనలోకి తీసుకోబడును. వారంతా అభ్యంతరాలు/సలహాలను లిఖితపూర్వకంగా ఎంసి, హెచ్ఎండిఎ వారికి లేదా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, ఎంఏ& యుడి డిపార్ట్‌మెంట్, తెలంగాణ సెక్రెటేరియట్, హైదరాబాద్ వారికి ఈప్రకటన ప్రచురితమైన తేదీ నుండి పదిహేను (15) రోజుల్లోపు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చును. సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ కొరకు

DIPR R.O.No.2502-PP/CL/ADVT/1/2023-24, Dt:30-05-2023 హెచ్ఎండిఎ

పురపాలక సంఘం శంకర్‌పల్లి రంగారెడ్డి జిల్లా

తెలంగాణ ప్రభుత్వం

లెటర్ నెం.యంసిఎస్/ఎఫ్/2023 తేది.30.05.2023

పురపాలక సంఘం: శంకర్ పల్లి- శంకర్ పల్లి పురపాలక సంఘం పరిధిలో 2023-24వ సంవత్సరం నుండి 3 సంవత్సరముల వరకు చికెన్, మటన్ మరియు చేపల మాంసం వ్యర్థాల సేకరణకు గాను వేలం వేయుటకు ప్రకటన జారి చేయుట గురించి. ఇందుములముగా ఆసక్తి అర్హత మరియు అనుభవం గల ఏజెన్సీలు మరియు ఎన్జీవోలకు తెలియజేయునది ఏమనగా శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి చికెన్, మటన్ మరియు చేపల దుకాణాల నుండి వెలువడే మాంసపు వ్యర్థాలను సరియైన విధానములో సేకరించుటకు ఆసక్తి, అర్హత మరియు అనుభవం గల ఏజెన్సీలు మరియు ఎన్జీవోల నుండి దరఖాస్తులు కోరనైనది.కావున పై పని చేయుటకు ఆసక్తి గల వారు తేది: 02.06.2023 మ.3:00 లోపు శంకర్‌పల్లి కార్యాలయములో తమ యొక్క దరఖాస్తు సమర్పించగలరు. ఇతర సమాచారం కొరకు సానిటేషన్ విభాగము నందు కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరు. సం/- కమీషనర్,

DIPR R.O.No.2496-PP/CL/ADVT/1/2023-24, Date: 30.05.2023 పురపాలక సంఘం శంకర్‌పల్లి

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్కు, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి 400013 సంప్రదించాల్సిన నెం.
Contact No. (022) 61827414, (022) 61827375

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు టి టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ...

లోన్ ఖాతా	బాధ్యుల/చట్టపర వారసులు/ చట్టపర ప్రతినిధుల పేరు	మొత్తం & డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనత తేది
10355098	[illegible]	రూ.2,90,33,417.27 ... & 14.06.2021	27-05-2023

... సర్వే నెం.247 (పార్ట్) లోని వ్యవసాయ భూమి మొత్తం మరియు పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి స్థలం, దక్షిణం: పొరుగువారి స్థలం & రోడ్, తూర్పు: 30' వెడల్పు రోడ్ & సయ్యద్ నయూముద్దీన్‌కు చెందిన సర్వేనెం.246 (పి), పడమర: కొమరయ్య సర్వేనెం.247 (పార్ట్). 59.19చ.గ.ల విడదీయలేని స్థల భాగంతో 1450చ.అ.ల విస్తీర్ణపు 5వ అంతస్తు బ్లాక్-బీలోని **ఫ్లాట్ నెం.బి-501.** సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 27-05-2023 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

SURYALATA SPINNING MILLS LIMITED

Regd. Office : Surya Towers, 1St Floor,105, Sardar Patel Road,Secunderabad - 500 003.
CIN: L18100TG1983PLC003962 - GSTIN : 36AADCS0823M1ZA
Tel 040-27774200,27819908/09 , Fax: 040-27846859, Email- mail@suryalata.com , website : www.suryalata.com

31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో, ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 Audited	31.12.2022 Unaudited	31.03.2022 Audited	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 Audited	31.03.2022 Audited	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 Audited	ముగిసిన సం॥నికి 31.03.2023 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	10,798	12,434	13,701	48,310	48,203	11,214	48,726
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	869	920	2,932	4,329	6,058	1,196	4,655
3	పన్నుకు ముందు కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధా రణ ఐటెంల తరువాత)	869	920	2,932	4,329	6,058	1,196	4,655
4	పన్ను తరువాత కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	515	688	2,560	3,103	4,775	777	3,366
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	515	688	2,560	3,103	4,775	777	3,366
6	ఈక్విటీ వాటా మూలధనం	427	427	427	427	427	427	427
7	గత సం॥ యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)							
	బేసిక్ : (రూ.)	12.06	16.13	60.00	72.73	111.91	18.21	78.88
	డైల్యూటెడ్ : (రూ.)	12.06	16.13	60.00	72.73	111.91	18.21	78.88

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలు చేయబడిన 31 మార్చ్, 2023తో ముగిసిన మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ మరియు ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక సమూనాకు పైపేర్కొన్నవి సారాంశం. 31 మార్చ్, 2023తో ముగిసిన మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ మరియు ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ వెబ్‌సైట్లు: www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalata.com పై అందుబాటులో ఉన్నాయి.

2) పై పేర్కొన్న ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29.05.2023న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్షను నిర్వహించారు మరియు పై పేర్కొన్న ఫలితాలపై మార్పులులేని అభిప్రాయాన్ని జారీచేశారు.

3) నాన్ ప్రమోటర్ షేర్‌హోల్డర్లకు 31 మార్చ్, 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.10.00 చొప్పున పూర్తిగా చెల్లించిన ఈక్విటీ వాటాకు సెలెక్టివ్ డివిడెండ్ 30% (అనగా) రూ.3/- చొప్పున వాటాకు (గత సంవత్సరం 30% (అనగా) రూ.3/-చొప్పున వాటకు) కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫారసు చేశారు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున
Suryalata Spinning Mills Limited
సం/-
విఠల్‌దాస్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00012774)

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 29 మే, 2023

బీఆర్ఎస్‌లోకి మధ్యప్రదేశ్ నేతలు

కేసీఆర్ సమక్షంలో చేరిన బుద్దసేన్ పటేల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్‌లో చేరికల పరంపర నిర్విరామంగా సాగుతున్నది. మంగళవారం మరో ముఖ్యఘట్టం చోటుచేసుకున్నది. ఇప్పటికే పలు రాష్ట్రాల నుంచి చేరికలు జరుగుతున్న నేపథ్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు ప్రారంభమయ్యాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన మాజీ ఎంపీతో సహా మాజీ ఎమ్మెల్యేలు పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజల్లో పట్టువున్న ముఖ్యనేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకున్నది. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా పార్లమెంటరీ నియోజవర్గం బీజేపీకి చెందిన మాజీ ఎంపీ బుద్ద సేన్ పటేల్ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సమక్షంలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు బీఎస్పీ నుంచి మాజీ ఎమ్మెల్యే డా.నరేశ్‌సింగ్ గుర్జార్, ఎస్పీకి చెందిన సాత్నా మాజీ ఎమ్మెల్యే ధీరేంద్ర సింగ్, సాత్నా జిల్లా మాజీ పంచాయత్ సభ్యులు విమల బాగ్రి, సర్వజన్ కళ్యాణ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్, భోపాల్‌కు చెందిన రాకేశ్ మాల్వీయ, సత్యేంద్ర సింగ్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మాజీ ఎంపీ బుద్దసేన్ పటేల్‌ను మధ్యప్రదేశ్ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా జాతీయ కేసీఆర్ నియమించారు. తాము మధ్యప్రదేశ్‌కు తిరిగివెళ్లిన తర్వాత ఇప్పటికే ఆసక్తితో ఎదురుచూస్తున్న అక్కడి ప్రజలు, నేతలతో సమావేశమై విస్తతంగా చర్చించనున్నట్టు పార్టీలో చేరిన నేతలు తెలిపారు. తెలంగాణ మోడల్ పాలన కోసం మధ్యప్రదేశ్ ప్రజలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అనంతరం భోపాల్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని, సభకు అధినేత కేసీఆర్‌ను రావాల్సిందిగా వారు ఆహ్వానించారు. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ తదితరులు పాల్గొన్నారు.

NIHAR INFO GLOBAL LIMITED

NIHAR

CIN-L67120TG1995PLC019200
Regd. Office : Nihar house, Plot No. 34, Ganesh Nagar, West Marredpally, Secunderabad - 500 026. Telangana,Tel : 040-27705389/90,
Website : www.niharinfo.in

31, మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	125.41	124.71	276.02	530.78	955.21
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	9.81	(6.57)	11.08	11.48	36.27
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	9.81	(6.57)	11.08	11.48	36.27
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	7.56	(5.13)	11.06	8.75	32.54
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/నష్టం) (పన్ను తరువాత)	7.56	(5.13)	11.06	8.75	32.54
చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం(రూ.10చొప్పున ఈక్విటీ వాటా)	1,040.77	920.77	815.77	1,040.77	815.7
రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహాయించి గత సం.బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా) వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (వార్షికం	-	-	-	293.84	285.08
కానిది) బేసిక్ & డైల్యూటెడ్	0.08	0.06	0.14	0.10	0.40

ముఖ్యాంశాలు:

1. పై ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తర్వాత 30,మే,2023 తేదీన నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి ఆడిట్‌ను నిర్వహించారు.
2. గత కాలవ్యవధి/సంవత్సరపు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
3. ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.niharinfo.inలో కూడా అందుబాటులో ఉన్నవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Nihar Info Global Limited
సం/-
బోద దివ్యేష్ నిహార్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 02796318

తేది: 30-05-2023
ప్రదేశం: సికింద్రాబాద్

MANJEERA CONSTRUCTIONS LIMITED

MANJEERA Life Elevated

Regd.Office: #711, Manjeera Trinity Corporate, JNTU - Hi-Tech City Road, Kukatpally, Hyderabad – 500072
(CIN No:L45200TG1987PLC007228; Phones: 040 66479600; Website:www.manjeera.com)

31 మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,264.51	739.92	2,154.13	5,354.50	5,130.97	2,861.33	1,424.19	2,835.91	9,746.17	10,363.95
2	కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(18.96)	57.41	37.94	129.47	56.65	(1,233.20)	(1,301.03)	(952.73)	(4,717.55)	(4,211.82)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(18.96)	57.41	37.94	129.47	56.65	(1,233.20)	(1,301.03)	(952.73)	(4,717.55)	(4,211.82)
4	కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(11.83)	48.40	(16.90)	42.39	65.44	(1,218.78)	(1,347.04)	(1,046.22)	(4,847.06)	(4,241.67)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(10.91)	48.45	(24.49)	43.47	65.65	(1,213.03)	(1,346.57)	(1,059.77)	(4,839.88)	(4,239.76)
6	ఈక్విటీ వాటా మూలధనం	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84
7	ఇతర ఈక్విటీ				8,409.82	8,366.35				(11,600.74)	(6,760.55)
8	వాటా ఒక్కింటికి రాబడి-బేసిక్ & డైల్యూటెడ్ (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	(0.09)	0.39	(0.14)	0.34	0.52	(9.74)	(10.77)	(8.36)	(38.75)	(33.91)

గమనిక:

1) పైన పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30,మే,2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో పై ఫలితాలను బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడినట్లు 31 మార్చ్,2023తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.manjeera.com వద్ద అందుబాటులో ఉంటాయి.

3) 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి పై ఆర్థిక ఫలితాల ఆడిట్‌ను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు. స్టాండ్‌అలోన్ కొరకు మాడిఫై చేయని రిపోర్టు కన్సాలిడేటెడ్ ఫైనాన్సియల్స్ కొరకు మోడిఫైడ్ రిపోర్టును వారిచే జారీచేయబడినది.

For MANJEERA CONSTRUCTIONS LIMITED
సం/-
జి.యోగానంద్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2023

పబ్లిక్ నోటీసు

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా "ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ" పేరుతో రాజకీయ పార్టీని రిజిస్టర్ చేయాలని ప్రతిపాదించడం జరిగినది. పార్టీ కార్యాలయం ఇంటి నంబరు 8-6-666, శ్రీ బాలాజీ నగర్, బి.యన్.రెడ్డి నగర్, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500070 లో ఉన్నది. ఈ పార్టీ ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29A ప్రకారం రాజకీయ పార్టీగా నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల కమిషన్, న్యూఢిల్లీ వారికి దరఖాస్తును సమర్పించింది. పార్టీ ఆఫీస్ బేరర్ల చిరునామా క్రింది విధంగా ఉన్నాయి:

అధ్యక్షుడు: పి.సుబ్బరాయన్, హౌస్ నెం.8-6-666, శ్రీ బాలాజీ నగర్, వనస్థలిపురం, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా., 500070.

సెక్రటరీ జనరల్: పి.ఎస్.ఎన్.మూర్తి, ఇంటి నెం. 4-12-197, భాగ్యలత కాలనీ, వనస్థలిపురం. 500070, హైదరాబాద్.

కోశాధికారి: టి.నాగభూషణం, ఇంటి నెం. 2-111, శాంతి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్.

ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే, వారు తమ అభ్యంతరాన్ని దాని కారణాలతో, సెక్రటరీ (రాజకీయ పార్టీ) భారత ఎన్నికల సంఘం, నిర్వాచన్ సదన్, అశోకా రోడ్, న్యూఢిల్లీ - 110001 వారి ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోపు పంపవచ్చు.

ADITYA BIRLA CAPITAL

PROTECTING INVESTING FINANCE ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

CARE@BestAuctionDeal.com

స్థిరాస్తి అమ్మకం కొరకు సేల్ నోటీసు

[illegible]

ప్రదేశం: హైదరాబాద్
తేది:31-05-2023 ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి

వర్గ పోరాటాలు, కార్మికవర్గ ఐక్యతే లక్ష్యంగా
సీఐటీయూ ఆవిర్భావం

- పెట్టుబడిదారి విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకం పోరాటాలు: రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- సంఘం జెండాను ఆవిష్కరించిన ఉపాధ్యక్షులు ఎస్వీ రమ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సంఘాలు పాలకవర్గాల తొత్తులుగా పనిచేయడాన్ని జీర్ణించుకోలేక, వర్గపోరాటాలు, కార్మికవర్గ ఐక్యతే లక్ష్యంగా 1970లో సీఐటీయూ ఆవిర్భవించిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తెలిపారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని జమీస్తాన్‌పూర్‌లో రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భూపాల్ మాట్లాడుతూ 'ఐక్యత–పోరాటం' నినాదంతో ఏర్పడిన సీఐటీయూ దేశంలోఇప్పటి వరకు అనేక సమ్మెలను విజయవంతంగా నిర్వహిచిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టిందని అన్నారు. ప్రారంభంలోనే రైల్వే సమ్మె మొదలుకుని, తద్వారా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేకవిధానాలకు నిరసనగా రెండురోజులపాటు సమ్మె నిర్వహించడంలో సీఐటీయూ కృషి ఎంతో ఉందన్నారు.1991లో పీవీ నరసింహారావు హయాంలో నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెలో ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్ లాంటి కేంద్ర కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గొప్ప విజయం సాధించిందని చెప్పారు. నరేంద్రమోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలను



అవలంబిస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ సంపదను తాకట్టు పెట్టిందని అన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని తెలిపారు. రూ.60లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను రూ.6లక్షల కోట్లకు పెట్టుబడిదారులకు అర్పించిందని అన్నారు. కనీస వేతనాలు పెంచకపోవడంతోపాటు ధరలను విపరీతంగా పెంచిందని అన్నారు. ప్రజలపై తీవ్రమైన భారాలను మోపి కార్పొరేట్లకు రాయితీలు ప్రకటించిందని తెలిపారు. నిరుద్యోగం, దారిద్ర్యాన్ని పెంచిపోషించిందని, వీటన్నింటిని మరుగపడేయ డానికి మతం, కులాల పేరుతో ఘర్షణలు సృష్టించిందని విమర్శించారు.

రాజ్యాంగాన్ని తుంగలోతొక్కిందని, ప్రజాస్వామ్యాన్ని మంట గలిపిందని చెప్పారు. పెట్టుబడిదారి విధానం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే కార్మికుల తక్షణ కర్తవ్యమని, అందుకు అన్ని కార్మిక సంఘాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, సునీత, నగేష్, నాయకులు రాజ్‌కుమార్, భారతి, సుమలత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ నూతన కమిటీని నియమించాలి

- ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానందంగౌడ్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్



వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) నూతన కమిటీని నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది, జులై నుంచే కొత్త పీఆర్సీ అమలు కావాల్సి ఉందని చెప్పారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పాఠశాలల పున:ప్రారంభం నాటికి ఉపాధ్యాయ ఖాళీల మేరకు విద్యావాలంటీర్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. న్యాయపరమైన చిక్కులను పరిష్కరించి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. మన ఊరు– మనబడి కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని చెప్పారు. అందుకనుగుణంగా పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను ఆర్థిక శాఖ మంజూరు చేయాలని కోరారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. అవసరమైతే ఐక్య ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం పర్వత్‌రెడ్డి, నాయకులు బి రవి, ఏవి సుధాకర్, ఎల్‌ఎం ప్రసాద్, బ్రహ్మచారి, శ్రీధర్‌రావు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

'శ్రీరంగనీతులు'



'డొక్కలో గుద్ది తల నిమరడం' మన ప్రధానికి తెలిసినంతగా మరెవరికీ తెలియదనుకుంటా..! ఇటీవల నీటి అయోగ్ సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలను బట్టి ఇది స్పష్టమవుతుంది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యతతో పని చేస్తేనే దేశ అభివృద్ధి అంటూ గొప్పగా

> తెలంగాణలో మాదిరిగా పంజాబ్‌లో కూడా శాసనసభ ఆమోదించిన ఆర్థిక బిల్లును ఆపే ప్రయత్నం చేశారు. దీనికి కూడా గవర్నర్‌ను పావులా వాడుకున్నారు. చివరికి పంజాబ్ ముఖ్యమంత్రి కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళి ఆర్డర్ తెచ్చుకుంటే తప్ప ఆ బిల్లును ప్రవేశ పెట్టలేకపోయారు. ఇదీ ఇప్పుడు దేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిస్థితి. ప్రతి దానికి కోర్టుకు వెళ్తే తప్ప రాష్ట్రాలు నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయి.

ప్రకటించారు. రాష్ట్రాల అభివృద్ధే దేశాల అభివృద్ధి అని కూడా సెలవిచ్చారు. ఆయన చెప్పింది అక్షర సత్యం. మరి గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం చేస్తున్న పెత్తనం సంగతేంటి..? దీనికి ఢిల్లీ ప్రభుత్వం పడుతున్న కష్టమే తాజా ఉదాహరణ. మనది సమాఖ్య వ్యవస్థ. రాష్ట్రాల సమాహారం. ఇది రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు, విధులను కూడా స్పష్టంగా విభజించారు. అవేమీ పట్టకుండా ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వాల గొంతును నొక్కేస్తున్నారు. దీనికి ఆయన సమాధానం ఏం చెబుతారు?

రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్న మోడీ నుంచి ఏది ఆశించినా అది ప్రజల అత్యాశే అవుతుంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అడుగడుగునా రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా అణిచివేసే చర్యలే కనిపిస్తున్నాయి. వీసీల నియామకంలోనూ అది స్పష్టంగా కనిపించింది. తాము అధికారంలో లేని చోట గవర్నర్లను ఉపయోగించుకొని పెత్తనం చెలాయించడాన్ని బీజేపీ ఓ విధంగా అమలు చేస్తుంది. మన రాష్ట్రంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి గవర్నర్ ఏ విధంగా అడ్డుపడుతున్నారో అందరికీ తెలిసిందే. అలాగే కేరళలో పినరాయి విజయన్, ఢిల్లీలో కేజ్రీవాల్, తమిళనాడులో స్టాలిన్, బెంగాల్‌లో మమత ప్రభుత్వాలను గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు ఏ విధంగా సతాయిస్తున్నారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వీటితో పాటు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్రల్లోనూ గవర్నర్‌ల జోక్యం తీవ్రమయింది. వీసీల నియామకంలో ఇది మరింత రుజువవుతోంది. తమ హిందుత్వ ఎజెండాను యూనివర్సిటీల్లోకి తీసుకెళ్ళడానికి రోడ్ మ్యాప్ రూపొందించుకున్నారు. చివరకు కేంద్రం నియంతృత్వాన్ని భరించలేక ఛాన్సలర్‌గా గవర్నర్ స్థానంలో ముఖ్యమంత్రులే ఉండేలా కొన్ని రాష్ట్రాలు నిర్ణయం తీసుకునే పరిస్థితి వచ్చింది.

ఎక్కడో ఎందుకు తెలంగాణలో సైతం శాసనసభ అమోదించిన బిల్లును గవర్నర్ తొక్కిపెట్టడం, బిల్లులను క్లియర్ చేయకుండా జాప్యం చేయడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. దీని అంతర్యం ఏంటో, దీని వెనుక ఉన్నదెవరో కూడా బహిరంగ రహస్యమే. నిజంగా దేశ అభివృద్ధి కోరుకున్న ప్రధానే అయితే గవర్నర్లను అడ్డు పెట్టుకొని ఇలా సమాంతర ప్రభుత్వాలను నడుపుతాడా? ఇదేనా ప్రజాస్వామ్యమంటే. ఇదేనా సమాఖ్య వ్యవస్థ అంటే. ఇదేనా రాజ్యాంగ విలువలను కాపాడటమంటే..?

ఢిల్లీలో అధికార పంపిణీపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టమైన తీర్పును ఇచ్చింది. అయినా మోడీ సర్కారు ఆర్డినెన్స్ తీసుకొచ్చి దాన్ని ధిక్కరించడం ఎంతటి దుర్మార్గం. ఢిల్లీ ముఖ్యమంత్రికి కనీసం విద్య, వైద్య శాఖల కార్యదర్శులను, కనీసం ఉపకార్యదర్శులను కూడా బదిలీ చేయలేని స్థితి కల్పించారు. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంకెళ్ళు వేశారు. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించగా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పని చేయనీయకుండా చేయడం నియంతృత్వమని కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అయినా మన ప్రధాని మాత్రం అడ్డదారిలో ఆర్డినెన్స్ తేవడం ఎంతటి బరితెగింపు. కేంద్రం బీజేపీయేతర రాష్ట్రాలపై ఎంతగా కక్ష కట్టిందో దీన్ని బట్టే తెలుస్తోంది. మన ప్రధానికి కోర్టులన్నా, కోర్టు తీర్పులన్నా ఎంతటి గౌరవం ఉందో కూడా అర్థమవుతోంది.

తెలంగాణలో మాదిరిగా పంజాబ్‌లో కూడా శాసనసభ ఆమోదించిన ఆర్థిక బిల్లును ఆపే ప్రయత్నం చేశారు. దీనికి కూడా గవర్నర్‌ను పావులా వాడుకున్నారు. చివరికి పంజాబ్ ముఖ్యమంత్రి కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళి ఆర్డర్ తెచ్చుకుంటే తప్ప ఆ బిల్లును ప్రవేశ పెట్టలేకపోయారు. ఇదీ ఇప్పుడు దేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిస్థితి. ప్రతి దానికి కోర్టుకు వెళ్తే తప్ప రాష్ట్రాలు నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే రాజ్‌భవన్‌లన్నింటిని బీజేపీ కార్యాలయాలుగా మార్చేసుకుంటున్నారు. ఈ మొత్తం పరిశీలించినప్పుడు ఓ విషయం స్పష్టం. నీటి అయోగ్‌లో మోడీ గారి మాటలన్నీ కేవలం "శ్రీరంగనీతులే" అని.

ఏకపక్ష ఆంక్షలతో దేశాలను సాధిస్తున్న సామ్రాజ్యవాదం!

'కొట్టవద్దు, తిట్టవద్దు, పొమ్మనకుండా పొగబెట్టు' ఎలా దారికిరారో చూద్దాం అన్నట్లుగా ఆర్థిక ఆంక్షలను ఆయుధాలుగా చేసుకొని అమెరికా, పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు, వాటి తొత్తులు అనేక దేశాల మీద దాడులు చేస్తున్నాయి. అవి ఇటీవలి కాలంలో బాగా పెరిగాయి. వాషింగ్టన్ కేంద్రంగా పని చేస్తున్న ఆర్థిక, విధాన పరిశోధనా కేంద్రం (సిఇపిఆర్) "ఆర్థిక ఆంక్షల మానవీయ పర్యవసానాలు" అనే శీర్షికతో ఒక అధ్యయనాన్ని ప్రచురించింది. మానవహక్కులు, ప్రజాస్వామ్యం వంటి పెద్ద కబుర్లు చెప్పే పశ్చిమ దేశాల దుర్మార్గాన్ని అది ఎండగట్టింది. ఆంక్షలలో రెండు రకాలు, ఐరాస విధించేవి ఒక తరగతి. ఇవి సొంత పౌరుల పట్ల లేదా ఇతర దేశాల మీద కాలుదువ్వే పాలకులను దారికి తెచ్చేందుకు సమిష్టిగా విధించేవి. ఐరాసతో నిమిత్తం లేకుండా కర్ర ఉన్నవాడిదే గొర్రె అన్నట్లుగా తమకు లొంగని దేశాలు, సంస్థలు, వ్యక్తుల మీద ఏకపక్షంగా అమెరికా, దాని మిత్రదేశాలు విధించేవి రెండవ కోవకు చెందినవి. కేవలం కమ్యూనిస్టులుగా ఉన్నందుకు, ప్రపంచమంతటా కమ్యూనిజాన్ని అరికట్టే మొనగాడిగా ఉన్న తమకు కూతవేటు దూరంలోనే ఒక సోషలిస్టు దేశం ఉనికిలోకి రావటాన్ని సహించలేని అహంతో అమెరికాలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ అమానవీయ ఆంక్షలను క్యూబా మీద అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. 1992 నుంచీ ప్రతి ఏటా 2020లో కరోనా కారణంగా తప్ప వాటిని ఖండిస్తూ ఐరాస సాధారణ అసెంబ్లీలో తీర్మానం పెట్టటం దాన్ని అమెరికా, ఇజ్రాయెల్ వ్యతిరేకించటం, అమెరికా ఒత్తిడిని తట్టుకోలేక కొన్ని దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండటం



ఎం. కోటేశ్వరరావు
8331013288

> అన్ని దేశాల మీద ప్రకటిస్తున్న ఆంక్షల లక్ష్యం కూడా లొంగదీసుకోవటమే. అణుపరీక్షలు జరుపుతున్నదనే కారణంతో ఇరాన్ మీద భద్రతా మండలి విధించిన ఆంక్షలు కొన్ని కాగా దానితో నిమిత్తం లేకుండా అమెరికా, ఇతర దేశాలు విధించినవి మరికొన్ని. అణు కార్యమం నిలిపివేతకు అంగీకరించిన ఇరాన్‌తో దానికి ప్రతిగా స్పందించాల్సిన అమెరికా ఏకపక్షంగా ఒప్పందం నుంచి వైదొలిగింది. తమ భద్రతకు ముప్పుతెచ్చే ఎత్తుగడలో భాగంగా ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోవద్దన్న రష్యా వినతిని ఖాతరు చేయకుండా ముందుకు పోతుండటంతో తప్పనిసరై సైనిక చర్యకు దిగిన పుతిన్‌పై ఆంక్షలు విధించి దేశ ఆర్థిక రంగాన్ని దెబ్బతీసి జనాన్ని వీధుల్లోకి తెచ్చి పుతిన్ సర్కార్‌ను గద్దెదింపాలని అమెరికా చూసింది.

తప్ప మిగిలిన దేశాలన్నీ ఖండించినా అమెరికా ఖాతరు చేయటం లేదు.

ఐరాస విధించేవి తప్ప భద్రతా మండలి అనుమతి లేని మిగిలిన ఆంక్షలన్నీ చట్టవిరుద్ధమైనవే. 'దేశమంటే మట్టి కాదు, మనుషులు' అని చెప్పిన మహాకవి గురజాడ ప్రకారం అనేక దేశాలను అనేకంటే అక్కడి పౌరుల జీవితాలను అతలాకుతలం చేస్తున్న ఈ దుర్మార్గాలను నిరోధించే సత్తా ఐరాసకు లేదు. 1960 దశకం నాటికి ప్రపంచంలోని నాలుగు శాతం దేశాలు ఐరాస, అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలకు గురికాగా ప్రస్తుతం 54 దేశాలు లేదా 27శాతానికి చేరాయి. వీటి జీడీపీ నాలుగు నుంచి 29శాతానికి పెరిగింది. ఇది ఆందోళన కలిగించే అంశం. ఇటీవలి పరిణామాలను చూస్తే ఒబామా ఏలుబడిలో సంస్థలు లేదా వ్యక్తుల మీద ఏడాదికి 544 కొత్త ఆంక్షలు విధిస్తే అవి ట్రంప్ కాలంలో 975, వర్తమాన జోబైడెన్ ఇప్పటి వరకు సగటున 1,151గా ఉన్నాయి. దీర్ఘకాలంగా అమల్లో ఉన్నవాటిలో క్యూబా మీద 1960 దశకం నుంచి అమలు జరుగుతుంటే ఇరాన్ మీద 1979, ఆఫ్ఘనిస్తాన్ మీద 1999 నుంచి అమల్లో ఉన్నాయి. ఐరాస మానవహక్కుల మండలి 2014లో ఆమోదించిన తీర్మానంలో ఏకపక్ష ఆంక్షలు పౌరుల మీద చూపుతున్న ప్రతికూల ప్రభావాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నది. ఆ తరువాత తీవ్రత, సంఖ్య రీత్యా ఇంకా పెరిగాయి తప్ప తగ్గలేదు.

ఔషధాల దగ్గర నుంచి అన్నింటి మీద అమెరికా విధించిన ఆంక్షల వలన క్యూబా అపార నష్టానికి గురైంది. ఒక దశలో వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్ల వంటి వాటికి కూడా డీజిల్, పెట్రోల్ దొరక్క గుర్రాలతో సాగు చేసుకోవాల్సి వచ్చింది. క్యూబా మీద ఆంక్షల వలన తమకు జరిగిన నష్టం గురించి అమెరికా సంస్థలు కూడా గగ్గోలు పెట్టాయి. ఎవడిగోల వాడిది. క్యూబా పాలసీ ఫౌండేషన్ అనే సంస్థ 2002లో వేసిన అంచనా ప్రకారం ఏటా అమెరికా ఆర్థిక వ్యవస్థకు 360 కోట్ల డాలర్ల నష్టం జరిగింది. తరువాత అక్కడి కార్పొరేట్ల వత్తిడి మేరకు ఆంక్షలను సడలించటంతో 2000-2006 కాలంలో అమెరికా వార్షిక ఎగుమతులు 60లక్షల నుంచి 35 కోట్ల డాలర్లకు పెరిగాయి. అయినప్పటికీ తమకు ఏటా 120 కోట్ల డాలర్ల మేర నష్టం జరుగుతున్నట్లు 2009లో అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొన్నది. ప్రారంభం నుంచి తమకు 753 బి. డాలర్ల నష్టం జరిగిందని క్యూబా సర్కార్ చెప్పింది. అమెరికాకు ఏటా 484 కోట్ల డాలర్ల మేర, క్యూబాకు 68.5కోట్ల డాలర్ల మేర నష్టం జరిగినట్లు క్యూబా పాలసీ ఫౌండేషన్ అంచనా వేసింది. భిన్నమైన అంశాల ప్రాతిపదికన చెప్పే ఈ అంచనాలు ఒకదానికి ఒకటి పొసగవు. ఉదాహరణకు 2015లో అల్ జజీరా ప్రచురించిన ఒక విశ్లేషణ ప్రకారం ఆంక్షలు ప్రారంభమైన 55 సంవత్సరాలలో క్యూబాకు 1.1లక్షల కోట్ల నష్టం జరిగింది.

ఇరాన్ మీద విధించిన ఆంక్షల కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన అత్యవసర ఔషధాల జాబితాలోని 32తో సహా 73ఔషధాలకు అక్కడ కొరత ఏర్పడింది. ఆఫ్ఘనిస్తాన్‌లో తలసరి ఆదాయం దారుణంగా తగ్గింది. 2021లో అమెరి కాతో చేసుకున్న ఒప్పందం ప్రకారం తాలిబాన్లు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత అదే అమెరికా, ఐరోపా సమాఖ్య 960 కోట్ల డాలర్ల విలువగల ఆఫ్ఘాన్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయి. ఇది ఆ దేశ జీడీపీలో సగం. ఆంక్షల కారణంగా విదేశాల నుంచి ఏటా వచ్చే 80 కోట్ల డాలర్ల మేర నిలిచిపోయాయి. వెనెజులా మీద 2017లో విధించిన ఆంక్షల కారణంగా 2020 నాటికి దేశ దిగుమతులు 91శాతం తగ్గాయి. దాదాపు పూర్తిగా దిగుమతుల మీదనే ఆహారం సమకూర్చుంటున్న వెనెజులా దిగుమతులు 78శాతం పడిపోయాయి. చమురు ఎగుమతులపై ఆంక్షల కారణంగా జీవన ప్రమాణాలు తగ్గి శిశ, సాధారణ మరణాల రేటు పెరిగింది. తమ ఆంక్షల కారణంగా ఇబ్బందులు పడిన జనం ఇరాన్, వెనెజులా పాలకులపై తిరుగుబాటు చేసే విధంగా పురికొల్పటమే లక్ష్యమని అమెరికా విదేశాంగశాఖ మాజీ మంత్రి మైక్ పాంపియో గతంలో చెప్పాడు. ప్రపంచ భద్రత, ప్రజాస్వామ్యం, మానవహక్కుల పేరుతో ఇలాంటి దుర్మార్గమైన

> దాలరు పెత్తనం తగ్గుతుందని అనేక మంది చెబుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితి చూస్తే అది అంత తేలిక కాదని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వివిధ దేశాల రిజర్వుబాంకుల్లో డాలరు నిల్వలు 2021 డిసెంబరులో 7,085.92 బిలియన్ డాలర్లుంటే 2022 ఆగస్టులో 6,652.32 బి.డాలర్లకు మాత్రమే తగ్గాయి. ఇదే కాలంలో మొత్తం రిజర్వుబాంకుల ఆస్తుల్లో చైనా యువాన్ నిల్వలు నామమాత్రం నుంచి 6.2శాతానికి పెరిగాయి. అందువల్లనే అమెరికా నిమ్మకు నీరెత్తినట్లు ఉంది, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. సామ్రాజ్యవాదులు, దానితో చేతులు కలుపుతున్న శక్తుల తీరు తెన్నులను చూస్తే తమకు లొంగని దేశాల మీద ఆంక్షలను రోజు రోజుకు పెంచటాన్ని గమనించాము.

ఎత్తుగడలను అమలు చేస్తున్నారు. ఆంక్షలు ప్రకటించిన ఏ దేశంలోనైనా జనాన్ని ఇబ్బంది పెట్టటం తప్ప వీటిని సాధించలేదు. అవి సమర్థించే అనేక దేశాల్లో వాటి జాడే కనపడదు. సోషలిస్టు బాట నుంచి వైదొలిగేట్లుగా లేదా తనకు అనుకూలంగా మార్చుకొనేట్లు క్యూబా మీద అమలు జరుపుతున్న ఆంక్షల ప్రభావం ఏమాత్రం లేదని విలియం లియోగ్రాండే అనే విశ్లేషకుడు చెప్పాడు. ప్రాణాలైనా ఇస్తాంగానీ అమెరికాకు లొంగేది లేదన్న కమ్యూనిస్టుల ప్రత్యేకత ఇది.

అన్ని దేశాల మీద ప్రకటిస్తున్న ఆంక్షల లక్ష్యం కూడా లొంగదీసుకోవటమే. అణుపరీక్షలు జరుపుతున్నదనే కారణంతో ఇరాన్ మీద భద్రతా మండలి విధించిన



ఆంక్షలు కొన్ని కాగా దానితో నిమిత్తం లేకుండా అమెరికా, ఇతర దేశాలు విధించినవి మరికొన్ని. అణు కార్యమం నిలిపివేతకు అంగీకరించిన ఇరాన్‌తో దానికి ప్రతిగా స్పందించాల్సిన అమెరికా ఏకపక్షంగా ఒప్పందం నుంచి వైదొలిగింది. తమ భద్రతకు ముప్పుతెచ్చే ఎత్తుగడలో భాగంగా ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోవద్దన్న రష్యా వినతిని ఖాతరు చేయకుండా ముందుకు పోతుండటంతో తప్పనిసరై సైనిక చర్యకు దిగిన పుతిన్‌పై ఆంక్షలు విధించి దేశ ఆర్థిక రంగాన్ని దెబ్బతీసి జనాన్ని వీధుల్లోకి తెచ్చి పుతిన్ సర్కార్‌ను గద్దెదింపాలని అమెరికా చూసింది. వాణిజ్య పోరు పేరుతో చైనాను తన దారికి తెచ్చేందుకు అంతకు ముందే పూనుకుంది. వివిధ సందర్భాలలో మనతో సహా అనేక దేశాలను బెదిరించటం చూస్తున్నదే. ఉక్రెయిన్ మీద మిలిటరీ దాడులు జరుపుతున్నదనే కారణంతో రష్యాకు చెందిన సంస్థలు, వ్యక్తుల మీద ఆంక్షలు విధించారు. రష్యా ఐటి, ఇంజనీరింగ్ వంటి రంగాలకు అవసరమైన వస్తువులు, సేవల ఎగుమతుల మీద బ్రిటన్ నిషేధం విధించింది, 70శాతం సెమీ కండక్టర్ల ఎగుమతులు నిలిచాయి. అమెరికా, ఇతర నాటో దేశాల చమురు, గ్యాస్ ఎగుమతుల నిషేధం, చమురు ధరలపై ఆంక్షల గురించి తెలిసిందే. దేశాల వారీ చూస్తే అమెరికా 374, కెనడా 156, బ్రిటన్ 95, ఐరోపా సమాఖ్య 44, స్విట్జర్లాండ్ 42, ఆస్ట్రేలియా 28 చొప్పున కొత్త ఆంక్షలు విధించాయి. ఇరాన్ మీద కొత్తగా 115 ఆంక్షలు ఈ దేశాలు విధించాయి. హిరోషిమాలో ఇటీవల జరిగిన జి7 దేశాల శిఖరాగ్ర సమావేశానికి ముందు పలు ఆంక్షలకు తెరతీశారు. వాటి వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. ఇప్పటికే అమలు జరుపు తున్న ఆంక్షల వలన రష్యా ప్రభావితం అవుతున్నది. చమురును ఆరవై డాలర్లకు మించి కొనకూడదన్న ఆంక్ష వలన గానీ రాయితీ ధరలకు వివిధ దేశాలకు అమ్ముతున్నకారణం కావచ్చు ప్రస్తుత రష్యా చమురు సగటు ధర 58.62 డాలర్లు ఉంది. ఆర్మీనియా నుంచి అది దిగుమతి చేసుకున్న ఎలక్ట్రానిక్స్ 3,700 శాతం పెరిగాయి. వివిధ దేశాల మీద 2023 ఫిబ్రవరి 22 నాటికి విధించిన ఆంక్షల సంఖ్య గురించి స్టాటిస్టా సమాచారం ఇలా ఉంది.

దేశం పేరు	మొత్తం	2022, ఫిబ్రవరి	2022 ఫిబ్రవరి తరువాత
రష్యా	14,081	2,754	11,327
ఇరాన్	4,191	3,616	575
సిరియా	2,644	2,598	46
ఉ.కొరియా	2,133	2,052	81
బెలారస్	1,154	788	366
వెనెజులా	651	-	-

చైనా మార్కెట్‌లో మరింతగా తన వస్తువులను అమ్ముకొనేందుకు, దిగుమతులను అడ్డుకొనేందుకు, చైనాకు అధునాత సాంకేతిక పరిజ్ఞానం అందకుండా చూసేందుకు అమెరికా ఆంక్షలను అమలు జరుపుతోంది. 2008లో రెండు కొత్త ఆంక్షలను విధించగా తరువాత 2018నాటికి వాటిని 59కి పెంచింది. తరువాత నాలుగు సంవత్సరాలలో 29,300,89,36 కొత్తగా విధించింది. వీటిలో ఇటీవలి కృత్రిమ మేధ, సెమీకండక్టర్ల ఎగుమతుల మీద విధించిన ఆంక్షలు తీవ్రమైనవి. తద్వారా చైనా ఆర్థిక రంగాన్ని కుదేలు కావించాలని చూస్తున్నది. 2023తొలి మూడు మాసాలలో విధించిన ఆంక్షలను పరిగణలోకి తీసుకుంటే పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల సంఖ్య 36,500 దాటింది. తాము విధించిన వాటితో పాటు ప్రతిగా తమ మీద విధించిన ఆంక్షలతో పశ్చిమ దేశాలు కూడా కొంత మేరకు ప్రభావితం అవుతాయి. వాటి తీవ్రత పెరిగి తమ లాభాలు, అసలుకే ముప్పు వచ్చేంత వరకు కార్పొరేట్ సంస్థలు రంగంలోకి రావు. డాలరు పెత్తనం తగ్గుతుందని అనేక మంది చెబుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితి చూస్తే అది అంత తేలిక కాదని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వివిధ దేశాల రిజర్వుబాంకుల్లో డాలరు నిల్వలు 2021 డిసెంబరులో 7,085.92 బిలియన్ డాలర్లుంటే 2022 ఆగస్టులో 6,652.32 బి.డాలర్లకు మాత్రమే తగ్గాయి. ఇదే కాలంలో మొత్తం రిజర్వుబాంకుల ఆస్తుల్లో చైనా యువాన్ నిల్వలు నామమాత్రం నుంచి 6.2శాతానికి పెరిగాయి. అందువల్లనే అమెరికా నిమ్మకు నీరెత్తినట్లు ఉంది, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. సామ్రాజ్యవాదులు, దానితో చేతులు కలుపుతున్న శక్తుల తీరు తెన్నులను చూస్తే తమకు లొంగని దేశాల మీద ఆంక్షలను రోజు రోజుకు పెంచటాన్ని గమనించాము. రానున్న రోజుల్లో ఇదే ధోరణి కొనసాగితే ఆయుధ యుద్ధాలకు బదులు ఆంక్షల దాడులతో జనాలకు ఇబ్బందులు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఐరాస వీటిని నిరోధించలేదని ఇప్పటికే తేలిపోయింది. అందువలన యుద్ధాలనే కాదు ఆంక్షలనూ వద్దంటూ జనం వీధుల్లోకి రావాల్సిన అవసరం ఉంది.



'నో స్మోకింగ్ ప్లీజ్...'

సిగరెట్ తాగకు రా... ధూమపానం మానరా..! కాశిగా... అని ఎన్ని సార్లు ప్రాధేయపడి ఉంటానో లెక్క లేదు. నేను ఇంటర్ చదివే రోజుల్లో నా ఆప్త మిత్రుడు ఎస్ కాశీ వరప్రసాద్‌ను ఆత్మీయంగా అడుక్కునే వాణ్ణి. ఇంటరయ్యాక కాశీ కానిస్టేబుల్ అయ్యాడు. ఓ పదేళ్ళ తర్వాత సికింద్రాబాద్ తిరుమల్‌గిరి చౌరస్తా మీదుగా మా ఊరు మేడ్చల్ జిల్లా కేశవరం వెళ్తున్నాను. అక్కడ ఎడమ పక్క ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఉంది. దానికి సమీపంలో ఉన్న పాన్ డబ్బాలో మా అమ్మకు ఇష్టం అని క్రేన్ వక్కపొడి కొంటున్న. ఇంతలో వీపుపై దెబ్బ పడింది. ఎవడ్రా అని వెనుతిరిగి చూస్తే... కళ్ళల్లో నీళ్ళు ఆగలేదు. ఇంకెవరు ఇంటర్ దోస్తు దీక్షితులు. ఏరా ఎలా ఉన్నావన్నా... ఏముంది, రాంగ్ రూట్లో వచ్చే వాళ్లకు నేను చలానా వేస్తే... పైవాడు నాకు చలానా వేశాడు రా అన్నాడు. అంటేచ అర్థం కాలేదు రా అన్నా. అదేరా... నువ్వు ఊకే నస పెట్టేవాడిని కదా! దమ్ము కొట్టకు రా అని, నేను వినలేదు ఇప్పుడు కూడా సిగరెట్‌ల కోసమే వస్తె నువ్వు కలిశావన్నాడు. కానీ అప్పుడు నేను బాగానే ఉన్నాను, ఇప్పుడు టికెట్ తీసుకుని "వెళ్ళడానికి" రెడీగా ఉన్నా. క్యాన్సర్ అనే వీసా, అనారోగ్యం అనే పాస్ పోర్టుతో అన్నాడు అంతే సరదాగా. నాకు నమ్మ బుద్ధి కాలేదు. ఏ నిజం కాదు కదు నువ్వు అబద్ధం చేపుతున్నావు అని సందేహించా. సరే మళ్లీ కలుద్దాం అని చెప్పి నాకు ఇష్టం అని ఓ మీనాక్షి పాన్ కట్టించి నోట్లో పెట్టీ మరీ ఆలింగనం చేసుకున్నాడు. ఏడుపును ఆపుకోలేక దుఃఖాన్ని దిగమింగుకోని కేశవరం వచ్చేశా. మరో ఏడాది ఇట్టేగడచి పోయింది. ఓ రోజు మాతో పాటే ఇంటర్ బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కాలేజీలో చదివిన స్నేహితుడు, బంధువు గద్దె వెంకటనరసింహ వద్దకు వెళ్ళా. "మాచన" కాశి గాన్ని చూసొచ్చావా? అన్నాడు. వెంటనే ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పేరిట వైద్యానికి అంత సులువుగా లొంగని క్యాన్సర్‌తో పోరాటం చేసిచేసి అలసి సొలసి ఊపిరాడక పొగాకు పగకు బలి కాబోతున్న ఆప్తమిత్రుడు అంపశయ్యపై కనబడ్డాడు. పొగకు చిక్కి శల్యమై రఘు జీతం నుంచి రిటైర్‌మెంట్ కాకముందే... జీవితం నుంచి రన్ అవుట్ అవుతున్నా...రా అన్నాడు. 'నీకేం కాదురా' అన్నా వినడే. నీతో పాటు డిగ్రీ చదివి ఉంటే నీ నస భరించలేక సిగరెట్ మానేసే వాణ్ణి అన్నాడు. నాదో చివరి కోరిక తీర్చరా అన్నాడు. చెప్పరా... నా కాలేయం ఇవ్వనా అన్నా... చచ్చే వానికి నీ కాలేయం ఎందుకు గానీ, నీకు చదువుకు సాయం చేశా అన్నవే... అందుకు బదులుగా నాకోసం సమాజానికి సాయపడు. నాకు పదేపదే చెప్పావు కదా! సిగరెట్ మాను అని, అదే మాట రోజూ ఒక్కరికో ముగ్గురికో చెప్పు... చెప్తా అని మాట ఇస్తే... చాలు తృప్తిగా "వెళ్ళి పో..తా" అన్నాడు. సరే అని చేతిలో చెయ్యి వేసి... మనసా వాచా కర్మనా ప్రమాణం చేస్తున్నా. ఇకపై మరే మిత్రుడు స్మోకింగ్ మూలంగా తన స్నేహితున్ని కోల్పోకుండా నాకు చేతనైన మేరకు చెపుతూనే ఉంటా అని ప్రతిజ్ఞ చేశా. అని మిత్రుని ఆత్మకు ఆత్మీయంగా సమర్పించి. వచ్చేశా ఓ రెండు వారాలు నిద్ర పట్టలేదు, అన్నం తిందాం అంటే ఆకలి కాదే. వాణ్ణి తలచుకుంటే గుండె తరుక్కుపోయేది. కాలేజీకి వెళ్తే లాక్కెళ్లి టిఫిన్ పెట్టించేవాడు. ఆకలిగా లేదురా అంటే ఇడ్లీ చట్నీతో అమ్మ లా తినిపించే ఒకే ఒక్క మిత్రున్ని పొగాకు పొట్టన పెట్టుకుంది అన్న వాస్తవం కలచి వేసింది. మైత్రి అనేదే తెలియని నాకు స్నేహ మాధుర్యం ఇలా ఉంటుంది అని, చెప్పిన నేస్తం పోయాక ఓ ఆర్నెళ్లు మతి పోయింది. ఎవరైనా సిగరెట్, పొగ, తాగుతూ కనిపిస్తే అతనే కనిపించి, చెప్పరా అతనికి దమ్ము కొట్టొద్దు అని ప్రాధేయ పడ్డట్టు అనిపించేది. వెంటనే వెళ్ళి 'సార్... దయచేసి చేతులు జోడించి ప్రార్థిస్తున్నా దమ్ము కొట్టకండి ప్లీజ్' అని ప్రార్థించే వాణ్ణి. ఈ కృషి ఇలా ఉండగా... కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ వాళ్ళు నా సమాజ సేవా తపన గమనించి ఒపీనియన్ లీడర్‌గా 2009లో ప్రోత్సహించారు. ఈశాన్య భారతం చూసి వచ్చే అరుదైన అవకాశం దక్కింది. ఆ టూర్ నుంచి వచ్చాక సాక్షి పాత్రికేయుడు నా ఇంటర్వ్యూ రాశాడు. ధూమపానం, గుట్కా నిషేధం అతని లక్ష్యం అని ఆ వార్త కథనం. పొగాకుపై పోరు ప్రస్థానం మరింత బాట వేసింది. నేను ఎక్కడ కనిపించినా అడిగే వాళ్ళు 'బాబూ ఎన్నో జీవితాల్లో వెలుగు నింపుతున్నావు. నువ్వు కారణ జన్ముడివి' అని ఆశీర్వదించే వాళ్లు. నా పెళ్లి అయ్యేటప్పుడు కూడా మధ్యవర్తిగా ఉన్న మా మామ అంబటి లక్ష్మీ నారాయణ ఓ స్లోగన్‌తో నన్ను ప్రమోట్ చేసేవారు. అబ్బాయికి ఏ అలవాట్లు లేవు. వాడికి మీ పిల్ల నచ్చడమే గొప్ప అని చెప్పే పెళ్లి కుదిర్చాడు. ఏంది... ఏ అలవాట్లు లేవు అనేది అది నీ క్వాలిఫికేషన్ లా... ఉందే అంటే అవును... నేను ఇంతే అని చెప్పా. వెడ్డింగ్ కార్డులో కూడా 'మాచన సూచన' అని ఓ మాటను అచ్చు వేయించా. నా పెళ్లికి వచ్చే వాళ్లకు పొగాకు ధూమపానం అలవాటు ఉంటే రావద్దు అని. అదేంటి అని నాకు కాబోయే శ్రీమతి అడిగింది. 'మతి ఉన్నోడు దమ్ము కొట్టడు. ధూమపానంకు ప్రాణం బలి పెట్టడు. అమ్మా నాన్నలకు పుత్రశోకం పెట్టడు' అన్నా. నా అభిప్రాయం తప్పు అని భావిస్తే... వీడు నాకు కరెక్ట్ కాదు అనుకుంటే... నా బదులు వెరొకర్ని పెళ్లిచేసుకో అని చెప్పా. జనం కోసం నువ్వు ఆలోచించడమే నాకు బాగా నచ్చింది అని మూడు ముళ్లు వేయించుకుంది. మీ ఆయన ఏమ్ చేస్తారమ్మ అని వారి తరపు చుట్టాలు అడిగితే. పొగాకుపై పోరాటం చేస్తాడు అని గర్వంగా చెప్పింది. అదే స్ఫూర్తితో నేటితరానికి నేను చెప్పేదొకటే 'నో స్మోకింగ్ ప్లీజ్'.

(నేడు ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం)

- మాచన రఘునందన్

కౌటిల్య రాజదండకు ప్రజాస్వామ్యం దండా?



సెంగోల్ సెంగోల్!
నేను ఒంగోల్‌ను అడుగుతున్నా చెప్పు!
నిన్ను చేతబుచ్చుకున్న మోడీశ్వరుడు
నందీశ్వరుడు కాడు గదా చెప్పు?

సెంగోల్ సెంగోల్!
నేను ఒంగోల్‌ను ఆందోళన చెందుతున్నా చెప్పు!
ఇది లౌకిక హేతువాదాలపై
ఆధ్యాత్మిక హింస కాదని చెప్పు?

సెంగోల్ సెంగోల్!
నేను ఒంగోల్ ను ప్రశ్నిస్తున్నా చెప్పు!
ఇది ప్రజాస్వామ్యంపై
రాజరికం ప్రతిష్ట కాదని చెప్పు?

సెంగోల్ సెంగోల్!
నేను ఒంగోల్‌ను నిలేస్తున్నా చెప్పు!
ఇది ద్రావిడీశ్వరునిపై
ఉత్తరాది ఆర్యేశ్వరుని ఆధిక్యత కాదని చెప్పు!

సెంగోల్ సెంగోల్!
నువ్వు దక్షిణాదివైనా
కౌటిల్య రాజదండకు అలంకృతవయ్యావు
ఒంగోల్ నిన్ను ఎప్పుడో నిరాకరించింది సెంగోల్!

సెంగోల్ సెంగోల్!
లంకేశ్వరిని కాటేసిన గుర్తులకు
హిజాబులను నిషేధించిన గాయాలకు
కన్నడనాడు కసి తీర్చుకుంది
కిందబడ్డా మీదేనన్నట్టు పరివారం
నిను పూతమందుకుంది!

సెంగోల్ సెంగోల్!
మఠంలోనో గుళ్ళోనో
మ్యూజియంలోనో వుంటే వుండు
కానీ, ప్రజాస్వామ్య క్షేత్రంలో నీకు తావు లేదు
నేను ఒంగోల్‌ను చెబుతున్నా!
రాకు సెంగోల్! వెళ్లు సెంగోల్!


- కృపాకర్ మాదిగ

దండించేందుకా రాజదండం?

- ఏమేవ్! ఎక్కడ చచ్చావే... పేపర్లో, టీవీల్లో రాజదండంతో మన ప్రధాని మోడీగారి ఆ రాజవైభోగం చూస్తుంటే... వళ్ళు పులకరిస్తున్నది సుమా! నీవేంటి అసలు ఇదేమీ పట్టనట్టు ఇంటి పని, వంటపని అంటూ అలా అఘోరిస్తే ఎలా..?

- భావం - భాష తెలియని మీకూ, మీలాంటి వారికి మీ గొడవ. అది మా బోటి ప్రజలకు ఎందుకండీ..?

- ఆ... ఇది మా గొడవా..? మాకు భావం - భాష తెలియదా? ఎంతమటన్నావ్. శుభమా అని దేశంలోని అత్యున్నత పార్లమెంటు భవనం సెంట్రల్ విస్టాను వేదపండితులు, వేదమంత్రాలు, హోమ గుండాల మధ్య ప్రధాని ప్రారంభిస్తే అది నీకు వేళాకోళంగా ఉందా..?



కె. శాంతారావు
9959745723

- కాకపోతే ఏమిటి? నా పనేదో నామానాన నేను చేసుకుంటూ ఉంటే ఎక్కడి చచ్చివే అంటూ ఆ పలకరింపు ఏమిటి? నేను చచ్చినదాన్నా..?

- ఆ... అదేదో ఊతపదం. దాన్ని పట్టుకుని బట్టతలకు మోకాలుకు ముడివేస్తావేమిటి?

- ముడి వేస్తున్నది మీరు. మీది ఊతపదం కాదు, ఆధిపత్యం. ఎదుటివారు ఏమన్నా, ఏం చేసినా పడి ఉంటారనే అహంభావం. రోజులు మారుతున్నాయనే స్పృహ అస్సలుండదు. ఎంత స్థాయిలో ఉంటే మాత్రం ఏం సుఖం. ఛాదస్త భూతం పట్టాక...

- ఎవరికీ నాకా... నా అధినాయకునికా..?

- ఇద్దరికీ. లేకపోతే ఏమిటండీ..? మన దేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును పిలువక అదేం ప్రారంభమండీ..? ఇప్పుడు... మనది ప్రజాస్వామ్యదేశం. ఏదైనా ఓ చట్టం అమలుకావాలంటే పార్లమెంటు ఉభయ సభల ఆమోదంతో పాటు రాష్ట్రపతి సంతకం కూడా కావాల్నా... అక్కరల్లేదా..? ఉభయ సభల్ని ఉద్దేశించి మాట్లాడేదెవరండి. రాష్ట్రపతి కాక మరెవరున్నారు? అంతెందుకు మన భారత సైన్య త్రివిధ దళాల అధిపతి కూడా రాష్ట్రపతే కదా..! మరెందుకు పిలవలేదు? భర్తలేని మహిళగా వైధవ్యంతో ఉంది గనుక, మీరనుకునే ఆ శుభకార్యానికి రాకూడదని పిలవలేదా? చెప్పండి..? ఇదంతా మీడియా కోడై కూస్తున్నా మీరు మాత్రం కిమ్మనరు. పైగా అదేదో గొప్పకార్యంలా ఊగిపోతారు పోతురాజులా?

- మళ్ళీ పోతురాజా..?

- సామెతలు ఊరికేరావండీ... తరతరాల అనుభవసారం. తిండికి తిమ్మరాజు.. పనికి పోతురాజు అంటే తిండి ఎక్కువ పని తక్కువ అని అర్థం.

- పన్నెండు వందల కోట్లు ఖర్చుపెట్టి పార్లమెంటు భవనం కట్టిస్తే అది గొప్పపని కాదా..?

- ఎవరి డబ్బు అది? ప్రజల డబ్బు. మీ సొంత డబ్బు కాదు కదా! సొంత డబ్బాకొట్టుకోవడానికి. గొప్ప పని అంటే ప్రజల సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్ని ఉత్పత్తులుగా తీర్చిదిద్దాలి. ఏ రోజు పత్రిక చూసినా ఎక్కడో ఓ చోట రైతుల ఆత్మహత్యలు, ఆడపిల్లలపై అత్యాచారాలు. అంతెందుకు? ఆ పార్లమెంటు భవనం ప్రారంభం రోజునే పాపం న్యాయం కోసం రోడ్డెక్కిన రెజ్లర్ల పోరాటాన్ని అత్యంత కర్కశంగా అణచివేసారే. కనీసం మీకు ఆడపిల్లలనే సానుభూతైనా ఉన్నదా... అరెరెరే...

- పార్లమెంటు భవనాన్ని ఓ పక్కన ఘనంగా ప్రారంభిస్తుంటే ఆ పక్కనే ఆందోళనలు చేయడం ఏమిటి? ప్రతిష్టపోదూ..?



- మీరూ... మీ ప్రతిష్ట మండిపోనూ... ఆందోళన చేయడం ప్రజాస్వామ్యపు హక్కండీ... అయినా వారేమైనా సామన్య మహిళలా... ఒలంపిక్స్‌లో మన భారత పతాకాన్ని అంతర్జాతీయంగా రెపరెపలాడించిన మల్లయోధులండీ... నెల రోజులుగా శిబిరం వేసుకుని నిరసన దీక్ష చేస్తుంటే... మీకు చీమకుట్టినట్టుగా కూడా లేదు. నేరం చేసినవాడు మాత్రం మీ పాలకుల అండతో దర్జాగా ఆ పార్లమెంటులోనే కూర్చుంటాడు. మా ఆడవాళ్ళు మాత్రం ఇలా రోడ్లపై పోలీసుల బూటుకాళ్ళ దెబ్బలు తినాలి.

- ఇదేంటి నీవు రెజ్లర్లతో కలసిపోతున్నావు?

- మీరు పాలకుల మోడీతో కలిసిపోతున్నప్పుడు నేను పోరాడే రెజ్లర్లతో కలసిపోవడం తప్పా..?

- ఆ... ఆ... అన్ని పోరాటాలు... నిరసనలతోనే తేల్చుకుంటారా ఏంటి?

- మరెలా..?

- కాస్త సర్దుబాట్లు, క్షమాపణలు చెప్పుకుంటూ ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయి గానీ...

- హమ్మయ్య, దారికొచ్చారు. అందుకే దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ప్రాణత్యాగం చేస్తే... ఆ వీరుల్ని కాదని, ఎవరూ చెప్పని రీతిలో బ్రిటిష్ పాలకులకు క్షమాపణ చెప్పిన సావర్కర్ జన్మదినాన్నే పార్లమెంటు భవన ప్రారంభ రోజుగా మోడీ ఎంపిక చేసుకున్నారు. ఈ విషయాన్ని మీరు, మీ నోటితోనే ఇలా చెప్పారు. యద్భావం.. తత్ భవతి. భావాల కనుగుణంగానే పనులు. అందుకే రాజదండాన్ని కూడా అణచివేతకు చిహ్నంగా పట్టుకున్నారిప్పుడు.

- తప్పు చేసినవారిని రాజులు దండించరా ఏమిటి?

- అయ్యో! రాజులు కాలం పోయి చానాళ్ళయింది. జనం ప్రజాస్వామ్యంలోకి వచ్చారు. మీరింకా ఆ... ఆలోచనల్లోకి రాలేదు. ఏం చేస్తాం? కర్మ కర్మ అందుకే అన్నాడు ఐన్‌స్టీన్.... ముందుకు చూస్తూ వెనక్కి నడిచేవారు ఎప్పటికైనా వెళ్ళేది అజ్ఞాన గాధంలోకే అని. ఛాదస్తపు లోతులకూ అంతం ఉండదు సుమా. నా దౌర్భాగ్యం ఏమంటే... మీ అధినాయకులతో పాటు మీరూ అదేదారిలో నడవడం...



చిన్నతనంలోనే పెండ్లి. నలుగురు పిల్లలకు తల్లి. మద్యానికి బానిసైన భర్త. అతను పెట్టే చిత్రహింసలు. పిల్లలకు తిండి పెట్టలేని దుస్థితి. ఇవన్నీ ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాయి. కానీ ఆశ కోల్పోలేదు. పిల్లల కోసం ఏదో చేయాలనే తపన. వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలనే కోరిక. వినూత్న ఆలోచనలకు నాంది పలికాయి. వ్యవసాయ వ్యవస్థాపకురాలిగా ఆమెను మార్చాయి. ఆమే కస్పూర్‌కు చెందిన దులోరిన్. ఈ మహిళా రైతు సాధించిన విజయాలేంటో మనమూ తెలుసుకుందాం...

గృహహింస నుండి బయటపడింది రైతుగా స్థిరపడింది

ముప్పై ఐదేండ్ల దులోరిన్ మార్కమ్, నిర్మల్ అనే వ్యక్తిని 16 ఏండ్ల వయసులో వివాహం చేసుకుంది. నూతన వధువు తన కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ఛత్తీస్‌గఢ్‌లోని కస్పూర్ గ్రామానికి వచ్చింది. వరుసగా నలుగురు పిల్లలకు తల్లి అయ్యింది. భర్త మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ బాధ్యతల ఒత్తిడి ఆమెపై పడింది. వ్యసనం కారణంగా భర్త కూలి పనులు వెళ్లేవాడు కాదు. పైగా మత్తులో మునిగి భార్యను నిత్యం కొట్టేవాడు. ఆమె ఏడుస్తుంటే ఆనందించేవాడు. 2010లో నిర్మల్‌కు మానసిక ఆరోగ్యం క్షీణించింది. అందరూ అతన్ని "పిచ్చి" అని పిలిచేవారు. "నేను నా భర్తను గొలుసులతో కట్టివేయాలి. లేకపోతే అతను మానసిక అనారోగ్యం కారణంగా నన్ను కొట్టేవాడు. అంతకన్నా నాకు వేరే మార్గం లేదు" అంటూ ఆమె తన బాధను పంచుకుంది. వైద్యం తర్వాత అతని ఆరోగ్యం కొంత మెరుగుపడింది. కానీ 2016లో పరిస్థితులు మరింత దిగజారాయి. ఆమెకు మరిన్ని కష్టాలు మొదలయ్యాయి.

వ్యవసాయం మెరుగుపరుకుంది

స్వయం సహాయ బృందం నిర్వహించే శిక్షణలో పాల్గొంది. అది ఆమెకు వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంలో సహాయపడింది. సహజసిద్ధమైన ఎరువులు, జీవామృతం, బ్రహ్మాస్త్ర వంటి క్రిమిసంహారక మందుల తయారీ, వాడే విధానం గురించి తెలుసుకుంది. వాటిని తన సొంత పంటకు వినియోగించాలని నిర్ణయించుకుంది. అది వరి సాగులో ఎంతో ఉపయోగపడింది. ఆమెకే కాదు మిగిలిన వారికి కూడా మునుపెన్నడూ చూడని ఫలితాలను ఇచ్చింది. గతంలో కేవలం 36 క్వింటాళ్లు మాత్రమే పండే భూమిలో ఆ ఏడాది ఆమె భూమిలో 52 క్వింటాళ్ల వరి దిగుబడి వచ్చింది. అప్పటి నుండి దులోరిన్ తను సంపాదించిన ప్రతి అదనపు పైసాను పొదుపు చేసింది. తన పెద్ద కుమార్తెను 200 కి.మీ దూరంలో ఉన్న జగదల్‌పూర్‌లోని పాఠశాలలో చేర్పించింది. గత రెండేండ్ల తన కలను నెరవేర్చుకుంది. తన పిల్లలకు చదువు చెప్పించడంలో ఈ తల్లి ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ ఉండేది.

కూరగాయలపై దృష్టి పెట్టి...

దులోరిన్ దూరదృష్టితో వరితో పాటు కూరగాయల సాగులో కూడా శిక్షణ తీసుకుంది. ఇది తనకు కొంత శ్రమ, ఖర్చుతో కూడుకున్నదని తెలుసు. కానీ ఇవన్నీ చేయడానికి ఆమెకు ఇంకా మూడు ఎకరాల భూమి ఉంది. అందుకే కొత్త సాగు పద్ధతులపై దృష్టి పెట్టింది. తన ఇంటి పక్కన ఉన్న చిన్న భూమిలో మిరప నారులను తయారు చేసి నాటింది. దీనికి ఆమె ప్రారంభ పెట్టుబడి రూ.1,800. అయితే రూ.9,600 సంపాదించింది. తర్వాత బీన్స్, పొద్దుతిరుగుడు విత్తనాలు కూడా నాటింది. ఏండ్ల తరబడి సాగుకు నోచుకోని భూమి ఇప్పుడు సారవంతమయింది. ఆమె తన జ్ఞానాన్ని తన వద్దనే ఉంచుకో లేదు. తన తోటి సభ్యులకు కూడా వీటిపై అవగాహన కల్పించింది. "నా పరిస్థితిని చూసి నా పిల్లలు ఎప్పుడూ చదువు మానేసి నాతో కలిసి పనికి వెస్తామని చెబుతుంటారు. కానీ నేను దానికి ఒప్పుకోను. నా పిల్లల చదువు కోసం నేను ఎంత కష్టమైనా చేస్తాను" అని ఆమె అంటున్నారు.



చేపల చెరువు వద్ద...

చేపల పెంపకం మొదలుపెట్టి...

ఆదాయం పెంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను చూసిన తర్వాత దులోరిన్ తన ప్రయత్నాలను ఆపలేదు. తన గ్రామంలో ఒక ఫామ్ పాండ్ ప్లాన్ చేయడాన్ని చూసింది. తను కూడా చేపల పెంపకం మొదలుపెట్టాలని భావించింది. వెంటనే తెలిసిన వారి భూమిని చెరువు తవ్వడానికి తీసుకుంది. ప్రధాన్ సిబ్బంది 2 కిలోల ఫింగర్లింగ్స్ (బేబీ ఫిష్) కొనుగోలు చేయడంలో ఆమెకు సహకరించారు. అలా పెంచిన చేపలను అమ్మి మంచి ఆదాయాన్ని పొందుతుంది. ఇవన్నీ ఆమె ఎవరి సహాయం లేకుండా తనే స్వయంగా నిర్వహిస్తుంది. నిర్మల్ ఇప్పటికీ దాదాపు రోజంతా గొలుసులతో కట్టి వేయబడి ఉంటాడు. వివిధ వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవడానికి ఆమె ఇతర గ్రామాలకు వెళ్లేది. అక్కడ చూసి బిందు సేద్యం పద్ధతులను నేర్చుకుంది. దానితో కస్పూర్‌లోని 2.5 ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చింది.

శిక్షణ కోసం పిలుస్తున్నారు

పెండ్లి తర్వాత ఇంత సంపాదిస్తానని దులోరిన్ ఎప్పుడూ అనుకోలేదు. ఇప్పుడు ఆమె వ్యవసాయ వ్యవస్థాపకురాలు. అన్ని గ్రామాల నుండి ప్రజలు తమ పంటలను మెరుగుపరచడానికి, వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడానికి శిక్షణ కోసం ఆమెను పిలుస్తున్నారు. "ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ శిక్షణ ద్వారా కూడా నేను కొంత డబ్బు సంపాదిస్తున్నాను" ఆమె గర్వంగా చెబుతుంది. సంపాదించడం మొదలుపెట్టిన తర్వాతనే కుటుంబ సభ్యులు తనను గౌరవించే వారని ఆమె అంటున్నారు.


ఆశ ఎప్పుడూ కోల్పోలేదు

భర్త మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం ఆమె తదుపరి లక్ష్యం. ఇప్పటివరకు ఆమె కోసం అతను ఏమీ పని చేయలేదు. ఆమె ప్రయత్నాలు, విజయాల్లో అతని భాగస్వామ్యం ఏమీ లేదు. కానీ దులోరిన్ ఎప్పుడూ ఆశ కోల్పోలేదు. అతనికి తగిన సహాయం, చికిత్స అందించి పూర్తిగా నయమయ్యేలా చూడాలని బలంగా కోరుకుంటుంది. భర్త విషయంలో కూడా ఆమె విజయం సాధించాలని నిశ్చయించుకుంది.



మార్పు తీసుకురావాలనే సంకల్పం

రాత్రిపూట భర్త చేతిలో దెబ్బలు తింటూనే పగలు ఎనిమిది మంది కుటుంబ సభ్యుల కడుపు నింపడం కోసం దులోరిన్ కష్టపడేది. తనకున్న కొద్దిపాటి భూమిలో వరిపంటను పండించేది. అలాగే దినసరి కూలీగా పని చేస్తూ జీవనం సాగించింది. కానీ ఆమె కష్టం కుటుంబ పోషణకు సరిపోయేది కాదు. రోజంతా కష్ట పడి ఖాళీ కడుపుతో మంచంపై పడిపోయేది. 2020 ఆమె జీవితం ఓ మలుపు తిరిగింది. దులోరిన్ జీవితంలో కొంత మెరుగుదల ప్రారంభమయింది. ఆమె స్థానిక స్వయం సహాయ బృందంలో చేరింది. సామూహిక బలం, పురోగతి, సాధికారత కోసం ఆ బృందం పని చేస్తుంది. అప్పటి వరకు తాను పడిన కష్టాలతో ఉక్కిరిబిక్కిరి అయిన ఆమెకు కొంత ఊరట లభించింది. అతి తక్కువ కాలంలోనే విస్తృతమైన సంకల్పంతో నడిచే వ్యక్తిగా ఉద్భవించింది



బరువు తగ్గాలంటే...

సాధారణంగా బరువు తగ్గాలంటే పూర్తిగా తిండి మానేయాలనుకుంటారు చాలా మంది. రోజూ మనం తీసుకునే ఆహారాన్ని ఒక క్రమపద్ధతిలో తీసుకుంటే శరీరంలో కొవ్వును తేలికగా కరిగించు కోవచ్చు. రోజుకు మూడుసార్లు తినే ఆహారాన్ని అయిదు లేదా ఆరు భాగాలుగా విడగొట్టి కొంచెం కొంచెంగా తీసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు పరిశోధకులు.

- పీచు అధికంగా ఉండే ఆహారం తీసుకున్నట్లయితే జీర్ణ ప్రక్రియ నెమ్మదిగా జరిగేలా చేస్తుంది. దాని వల్ల చాలాసేపు కడుపు నిండుగా ఉంటుంది. అందుకే భోజనం చేసిన ప్రతిసారి ఐదు గ్రాముల పీచు ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు పోషకాహార నిపుణులు.
- పొట్టుతో సహా ఏవైనా చిరుధాన్యల్ని ఒక కప్పు అయినా తప్పనిసరిగా తినాలట. అలాగే ఒక కప్పుడు గింజలను తీసుకోవాలి. దీని వల్ల సుమారు ఐదు గ్రాముల పీచు పదార్థం లభిస్తుంది. కాబట్టి వీటిని ఉదయం టిఫిన్ తినటానికి ముందు తినటం మంచిది.
- ఆపిల్, నారింజ, అరటిపండు, జామలలో ఏదో ఒకటి, పల్లీలు, క్యారెట్, కీర వంటివి మధ్యాహ్న ఆహారంలో చేర్చాలి. భోజనానికి ముందు క్యారెట్, కీరా భోజనం తర్వాత పండు తింటే సుమారు 4 గ్రాముల దాకా పీచుపదార్థం లభించినట్టే. ముడి బియ్యంలో కూడా పీచుపదార్థం లభిస్తుంది. కాబట్టి తినగలిగే వాళ్ళు ముడిబియ్యం అన్నం తినటం మంచిది.
- ఆకుకూరలలో ఇనుము సమృద్ధిగా లభిస్తుందని మనందరికి తెలుసు. ప్రపంచం మొత్తం మీద 'రక్తహీనత' భారతీయ స్త్రీలలోనే చాలా ఎక్కువ అని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. 'ఇనుము' లోపం దీనికి ప్రధాన కారణం. అయితే ఈ సమస్య తీవ్రమై ఇతర దుష్ప్రభావాలు జరిగే దాకా గుర్తించటం లేదని పేర్కొంటున్నారు.

నకిలీ కరెన్సీ హల్‌చల్

ముంబయి : దేశంలో నకిలీ కరెన్సీ నోట్లు హల్‌చల్ చేస్తున్నాయి. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 2,25,769 దొంగ నోట్లు పట్టుబడ్డాయి. ఇందులో అత్యధికంగా రూ.500 నోట్లు ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 2022-23నకు సంబంధించి ఆర్‌బీఐ తన వార్షిక రిపోర్ట్‌ను మంగళవారం విడుదల చేసింది. దీనిలో నకిలీ కరెన్సీ, నగదు చెలామణీ, వృద్ధిరేటు, కరెన్సీ ముద్రణ వ్యయం, ఆర్‌బీఐ బ్యాలెన్స్ షీట్ తదితర వివరాలను వెల్లడించింది. ఆ అంశాలు.. "అన్ని నోట్ల కంటే రూ.500 నోట్లలోనే ఎక్కువ నకిలీలు చలామణీలో ఉన్నాయి. 2022-23లో మొత్తం 91,110 నోట్లను గుర్తించారు. ఇంతక్రితం ఏడాది రూ.500 దొంగ నోట్లతో పోల్చితే.. 14.4 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. అదేవిధంగా 78,699 రూ.100 నోట్లు, 27,258 రూ.200 నోట్లు, 9,806 రూ.2వేల నోట్లను గుర్తించింది. స్థూలంగా రూ.10, రూ.100, రూ.2000 డినామినేషన్లలో గుర్తించిన నకిలీ నోట్లు 11.6శాతం తగ్గాయి. 2021-22లో బ్యాంకింగ్ రంగంలో గుర్తించినవి మొత్తం 2,30,971 నకిలీ కరెన్సీ నోట్లు కాగా, 2022-23 సంవత్సరంలో 2,25,769 నోట్లకు మాత్రమే తగ్గింది. మొత్తం నకిలీ కరెన్సీ నోట్లలో ఆర్‌బీఐ వద్ద 4.6 శాతం, ఇతర బ్యాంకుల్లో 95.4 శాతం చొప్పున గుర్తించడం జరిగింది' అని రిజర్వ్ బ్యాంక్ తన రిపోర్ట్‌లో తెలిపింది.

డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నప్పటికీ దేశంలో నగదు చలామణీనే ఇప్పటికీ

రారాజులా కొనసాగుతోంది. '2022-23లో కరెన్సీ నోట్ల చలామణి విలువ 7.8శాతం పెరిగింది. ఇదే సమయంలో నోట్ల సంఖ్య 4.4శాతం పెరిగింది. చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ నోట్ల విలువలో రూ.500, రూ.2,000 నోట్ల విలువే 87.9 శాతం. ఇది 2021- 22లో 87.1 శాతంగా ఉంది. 2023 మార్చి 31 నాటికి చలామణిలో ఉన్న నోట్లలో సంఖ్యాపరంగా రూ.500 నోట్లే ఎక్కువ. వీటి వాటా 37.9 శాతం. తర్వాత రూ.10 నోట్లు 19.2 శాతం ఉన్నాయి. మొత్తం 5,16,338 లక్షల రూ.500 నోట్లు చలామణిలో ఉన్నాయి. వీటి విలువ రూ.25,81,690 కోట్లుగా ఉంది. రూ.2,000 నోట్లలో 4,55,468 లక్షలు చలామణిలో ఉన్నాయి. వీటి విలువ రూ.3,62,220 కోట్లుగా ఉంది. 2021-22తో పోలిస్తే చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్ల సంఖ్యలో 1.3 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. రూ.10.69 కోట్ల హోల్‌సేల్ ఈ-రూపీలు, రూ.5.70 కోట్ల రిటైల్ ఈ-రూపీలో చలామణీలో ఉన్నాయి. నోట్ల ముద్రణ కోసం 2022- 23లో రూ.4,682.80 కోట్లు వ్యయం అయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇది రూ.4,984.80 కోట్లు ఖర్చు అయ్యింది' అని ఆర్‌బీఐ వెల్లడించింది.

రూ.2.30 లక్షల కోట్ల బంగారం నిల్వలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో భారత వృద్ధి పెరగనుందని ఆర్‌బీఐ వార్షిక రిపోర్ట్‌లో అంచనా వేసింది. కమోడిటీ ధరలు, ద్రవ్యోల్బణం తగ్గుతున్నందున్న జీడీపీకి మద్దతు లభించనుందని పేర్కొంది. 2022-23లో అధిక ఆదాయం ద్వారా ఆర్‌బీఐ బ్యాలెన్స్ షీట్ 2.5 శాతం పెరిగి రూ.63.45 లక్షల కోట్లకు చేరింది. ఇది ఇంతక్రితం ఏడాది రూ.61.90 లక్షల కోట్లుగా ఉంది. గడిచిన ఆర్థిక సంవత్సరం ఆర్‌బీఐ ఆదాయంలో 47.06 శాతం వృద్ధి చోటుచేసుకోగా.. వ్యయం 14.05శాతం పెరిగింది. మిగులు నిధులు 188 శాతం వృద్ధితో రూ.87,416 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2021-22లో రూ.30,307 కోట్ల మిగులు నిధులు చోటు చేసుకున్నాయి. మిగులు నిధుల నుంచే కేంద్రానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ఆర్‌బీఐ వద్ద మొత్తం బంగారం 760.42 మెట్రిక్ టన్నుల నుంచి 794.63 మెట్రిక్ టన్నులకు చేరింది. విలువ పరంగా 17.20 శాతం పెరిగి రూ.2,30,733.95 కోట్లకు చేరింది. ఇది 2022 మార్చి ముగింపు నాటికి రూ.1,96,864.38 కోట్లుగా ఉంది.

లోక్‌సభ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

కలిగిన ఆయా రాష్ట్రాలు 35శాతం జాతీయ స్థూల జాతీయోత్పత్తికి నిధులు అందిస్తున్నాయని వివరించారు. జాతీయ ఆర్థికాభివద్ధికి, దేశాభివద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న ఈ రాష్ట్రాలు అసంబద్ధమైన లోక్‌సభ డిలిమిటేషన్ విధానంతో భవిష్యత్తులో తమ ప్రాధాన్యత కోల్పోకూడదని అభిప్రాయపడ్డారు. తమ ప్రగతిశీల విధానాలకు లబ్ధి పొందాల్సిన చోట తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న ఆయా రాష్ట్రాలు తమ వాణిని వినిపించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ విషయంలో రాజకీయాలకతీతంగా జరుగుతున్న అన్యాయంపై నాయకులు, ప్రజలు గళమెత్తాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

రాఘవ్ చద్దాలతో కూడిన బృందం సమావేశమైంది. ఢిల్లీలో పరిపాలనా సేవల నియంత్రణపై కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్‌కు సీపీఐ(ఎం) తమ మద్దతు తెలిపింది. అనంతరం కేజ్రీవాల్‌తో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఏచూరి మాట్లాడారు. ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక అధికారాలను రద్దు చేసేందుకు పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తామని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను మేం ఖండిస్తున్నాం. ఇది రాజ్యాంగ విరుద్ధం. ఇది కోర్టు ధిక్కారమే. కేంద్ర ప్రభుత్వం ఫెడరలిజంపై దాడి చేస్తున్నది. పార్టీలో అంతర్గత సమస్యలను పక్కనబెట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలని అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం' అని ఏచూరి అన్నారు. 'రాష్ట్రాల హక్కులపై అనేక దాడులు జరుగుతున్నాయి. ఆర్డినెన్స్ తీసుకురావడం ఒక దౌర్జన్య మార్గం. దీనికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బీజేపీయేతర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు మోడీ ప్రభుత్వం ఎంతకైనా తెగించవచ్చు' అని ఏచూరి చెప్పారు.

ఇప్పటికైనా నిరంకుశ ప్రభుత్వాన్ని అడ్డుకోకపోతే ఫాసిస్టుగా తయారవుతారని కూడా ఏచూరి గుర్తుచేశారు. ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది. ఢిల్లీకి ఏం జరిగిందో రేపు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, వామపక్ష పాలిత కేరళ, ఇతర ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనూ జరగవచ్చని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మూల స్తంభాలపైన, దాని సమాఖ్య నిర్మాణంపైన దాడి చేస్తున్నదనీ ఆయన అన్నారు.

సుప్రీంకోర్టులో సవాల్ చేస్తాం : కేజ్రీవాల్

దేశ రాజధాని ప్రజలకు అండగా ఉంటానని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని సీపీఐ(ఎం) నిర్ణయించిందని కేజ్రీవాల్ తెలిపారు. సీపీఐ(ఎం) మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ఈ అంశంపై అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకతాటిపైకి వచ్చి తమకు మద్దతు ఇస్తాయని ఆశిస్తున్నామన్నారు. రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేదని, ప్రతిపక్షాలు ఏకమైతే బిల్లు ఆమోదం పొందదని స్పష్టంచేశారు. తనను కలిసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉన్నారా? అనేది సమస్య కాదనీ, ఇది ప్రజాస్వామ్య సమస్య అని కేజ్రీవాల్ అన్నారు. 'కేజ్రీవాల్‌ను మర్చిపోవాలని, అయితే ఢిల్లీ ప్రజల పక్షాన నిలబడాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను, బీజేపీతో ఉంటారా? ఢిల్లీ ప్రజలతో ఉంటారా? వారు నిర్ణయించుకోవాలి' అని తెలిపారు. ఈ విషయమై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌లను కలిశానని చెప్పారు. ఈ ఆర్డినెన్స్ తనకు మాత్రమే సంబంధించినది కాదని ఢిల్లీ ప్రజలకు, దేశం మొత్తానికి సంబంధించినదని కేజ్రీవాల్ తెలిపారు.

హింసకు కేంద్రమే కారణం

(మొదటిపేజీ తరువాయి)

మీతీల ప్రాణాలు, ఆస్తులను పరిరక్షించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మండిపడింది. ఈ మేరకు ఎంఎస్ఏడీకి చెందిన విద్యార్థులు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు మెమొరాండం సమర్పించారు. రాష్ట్రంలో సుస్థిర శాంతి స్థాపనకు కృషి చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో పెచ్చరిల్లుతున్న హింసాకాండ నేపథ్యంలో అమిత్ షా సోమవారం సాయంత్రం మణిపూర్ చేరుకొని గవర్నర్‌తో, రాష్ట్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర భద్రతా దళాల పర్యవేక్షణలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు ఉద్దేశపూర్వకంగా జాతి ఘర్షణలను ప్రేరేపించాయని విద్యార్థులు ఆరోపించారు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని ముక్కలు చేసేందుకు ఈ శక్తులు కుట్ర పన్నాయని మండిపడ్డారు. ఇలాంటి విచ్ఛిన్నకర శక్తుల వలలో పడవద్దని రాష్ట్ర ప్రజలను కోరారు. మణిపూర్ ఐక్యత, సమగ్రతలకు భంగం కలిగించేందుకు జరుగుతున్న మతపరమైన ప్రచారానికి వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. నెల రోజులుగా రాష్ట్రం హింసతో అట్టుడుకుతుంటే కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పైగా జాతుల మధ్య హింసను ప్రేరేపించిందని చెప్పారు. రాష్ట్రంలో సాయుధ సిబ్బంది తగిన సంఖ్యలో ఉన్నప్పటికీ హింస చల్లారలేదని గుర్తు చేశారు. విధి నిర్వహణలో సాయుధ దళాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఇప్పటికే రెండు జాతులకు చెందిన 40 వేల మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు.

ఆకలి చావుల నుంచి అభివృద్ధి వైపు...

(మొదటిపేజీ తరువాయి)


నేడు అభివృద్ధిలో దూసుకుపోతోంది. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటాల ఫలితాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువవుతున్నాయి. దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయ్యే విధంగా కార్యక్రమాలను ప్రభుత్వం సిద్ధం చేసింది.

14 ఏండ్ల సుదీర్ఘ పోరాట అనుభవాలు ఏంటి ? రాష్ట్ర ఏర్పాటు ఫలితాలు వస్తున్నాయా ?

రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన 14 ఏండ్ల ఉద్యమం, చేసిన త్యాగాల ప్రతిఫలాలు మన కండ్లముందే కనిపిస్తున్నాయి. ఎంతో మంది యువత బలిదానాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనుభవంతో సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలేమిటి ? వ్యవసాయ రంగాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే కోణంలో పరిశోధనాత్మక చర్చలు చేసి పరిష్కారాలు కనుగొన్నారు. సాగు సక్రమంగా జరగాలంటే సాగునీరు కావాలి. అందుకే ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తి చేశాము. గోదావరి మీద కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి, కృష్ణా నది మీద పాలమూరు-రంగారెడ్డి పథకానికి శ్రీకారం చుట్టాము. మూడేండ్లలో కాళేశ్వరాన్ని పూర్తి చేశాం త్వరలోనే పాలమూరు-రంగారెడ్డి ద్వారా నీటిని పంటపొలాలకు మళ్ళిస్తాము. గతంలో కాలువలలో మోటార్లు వేసి నీటిని మళ్ళించడంపై ఆంక్షలుండేవి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన వెంటనే శిస్తును రద్దు చేయడంతోపాటు మోటార్లపై వున్న నిషేధాన్ని ఎత్తివేశాము. 26 వేల చెరువులను, కుంటలను పునర్నిర్మాణం చేయడం ద్వారా ప్రాజెక్టులు ఎత్తి పోతల పథకాల పరిధిలో వున్న కాల్వలకు అనుసంధానించి చేసి సాగునీటిని ఇచ్చాము.

వలసలు, ఆకలి చావులు ఆగాయా ?

వర్షాలు లేక, సాగు నీరు రాక, బోరు బావుల్లో నీరు లేక సాగు కుంటుపడేది. విద్యుత్తు సక్రమంగా వుండకపోవడం వల్ల పంటలు ఎండిపోయేవి. దీనితో ఇక్కడ రైతులు సాగును వదిలి ముంబయి, మహారాష్ట్ర, దుబాయ్ వంటి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలసలు వెళ్లేవారు. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మస్థైర్యం కోల్పోయిన రైతులకు భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యంగా సాగుకు పెట్టుబడి కోసం రైతుకు ఇబ్బందులు లేకుండా రైతుబంధు కింద ఎకరాకు 10 వేలు అందిస్తున్నారు. ఏ కారణం చేతనైనా రైతు చనిపోతే రైతు బీమా ఏర్పాటు చేశారు. అన్నం పెట్టే రైతు యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి రావాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటి వరకు 65 వేల 190 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి బదిలీ చేయడం జరిగింది. ప్రభుత్వమే పూర్తిగా ప్రీమియం చెల్లించే రైతుబీమా పథకం మూలంగా రైతు ఏ కారణం చేత మరణించినా పది రోజులలోపు ఆ రైతు కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుంది. 2018 ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటి వరకు 1,02,124 మంది రైతు కుటుంబాలకు రూ. 5106.20 కోట్ల బీమా పరిహారం అందించాం.



ఉచిత విద్యుత్తు, సాగునీటిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రైతాంగం సాగునీటి కోసం బోరుమోటార్ల మీదనే ఆధారపడింది. అందుకే వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందించాలని నిర్ణయించి 2018 జనవరి 1 నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. మొత్తం తెలంగాణలో 26 లక్షల పైచిలుకు వ్యవసాయ మోటార్లకు ఉచిత కరెంటు పథకం విజయవంతంగా అమలవుతూ ఐదేండ్లు పూర్తి చేసుకున్నది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ట్రాన్స్‌కో, డిస్కం వ్యవస్థలను పటిష్టం చేసేందుకు రూ.37,911 కోట్లు ఖర్చు చేశారు. ట్రాన్స్‌కోలో అతిముఖ్యమైన 400 కేవీ సబ్‌స్టేషన్లను 2 నుంచి 23కు పెంచారు. 220 కేవీ సబ్‌స్టేషన్లను 51 నుంచి 99కి, ఈహెచ్‌టీ లైన్ల పొడవును 16,379 సర్క్యూట్ కిలోమీటర్ల నుంచి 27,573 సర్క్యూట్ కిలోమీటర్లకు పెంచారు. డిస్కంల పరిధిలో 33 కేవీ సబ్‌స్టేషన్లను 2,138 నుంచి 3,190కి పెంచగా, ఎల్టీ లైన్ల పొడవును 4.89 లక్షల కిలోమీటర్ల నుంచి 6.67 లక్షల కిలోమీటర్లకు పెంచారు. రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 7,778 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉండగా.. గత డిసెంబరు నాటికి దాన్ని 18,829 మెగావాట్లకు చేర్చారు. పులిచింతలలో 30 మెగావాట్ల నాలుగో యూనిట్, కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్లాంట్, 270 మెగావాట్ల సామర్థ్యంతో ఉండే నాలుగు యూనిట్ల భద్రాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్ (1,080 మెగావాట్లు)ను నిర్మించి ప్రారంభించాం. దీనికి సింగరేణి 1,200 మెగావాట్లు జత చేశారు. తెలంగాణ ఏర్పడే నాటికి 74 మెగావాట్లుగా ఉన్న సౌర విద్యుత్తును 5,117 మెగావాట్లకు తీసుకుపోయాం. యాదాద్రిలో 4,000 మెగావాట్లు సహా మరో 8,705 మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. రాష్ట్రంలో వినియోగించే విద్యుత్తులో 33 శాతం వ్యవసాయానికే వినియోగిస్తుండడం వ్యవసాయం పట్ల, రైతాంగం పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.

సాగు విస్తీర్ణం పెరిగిందా?

సాగునీరు, ఉచిత కరంటు, రైతుబంధు, రైతుభీమా పథకాలతోనే ఆగిపోకుండా సకాలంలో ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నకిలీ విత్తనాలపై తొలిసారి పీడీ యాక్టు ప్రయోగించి రైతులు నష్టపోకుండా అరికట్టడం, పంటల నమోదు, పత్తి సాగు, పప్పు గింజలు, నూనె గింజల సాగు వైపు రైతులను ప్రోత్సహించడం, రైతులు పండించిన పంటలను వందశాతం కనీస మద్దతుధరకు సేకరించడం వంటి చర్యలతో తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలిచింది. 2014 నాటికి కోటీ 31 లక్షల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం 2022-23 నాటికి అది 2 కోట్ల 20 లక్షల ఎకరాలకు పెరిగింది. 2014-15 నాటికి 68 లక్షల టన్నులు మాత్రమే ఉన్న వరి ధాన్యం ఉత్పత్తి 2022-23 నాటికి రికార్డు స్థాయిలో సుమారు 2.70 కోట్ల టన్నులకు చేరుకున్నది. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రూ. లక్షా 27 వేల కోట్లతో, 699.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రూ.10,719 కోట్లతో ఇతర పంటలను సేకరించడం జరిగింది. కేసీఆర్ మార్గనిర్దేశనంలో నేడు తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా నిలిచింది.

సాగునీటి, ఇతర పథకాల కోసం ఇంతవరకు ఎన్ని కోట్లు ఖర్చు చేశారు :?

సాగునీటి ప్రాజెక్టుల కోసం ఇప్పటివరకు సుమారు రూ.1.59 లక్షల కోట్లు, విద్యుత్ మౌళిక సదుపాయాల కోసం రూ. 37,911 కోట్లు ఖర్చు చేశాం. వ్యవసాయానికి 24 గంటల కరంటు కోసం ఏటా రూ.10,500 కోట్లు ఖర్చు పెట్టాం. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు విడతలలో రూ.17,351.47 కోట్ల రుణమాఫీ, రూ. 5349 కోట్లతో మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు పునరుద్ధరించి, 8.93 టిఎంసి ల సామర్థ్యంతో 15.05 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి 5 వేల ఎకరాలకు ఒక ఏఈఓ, ఒక్కొక్కటి రూ.22 లక్షల వ్యయంతో రూ. 572 కోట్లతో 2601 రైతు వేదికల నిర్మాణం, రూ. 928.68 కోట్లతో 39.98 లక్షల క్వింటాళ్ల రాయితీపై వివిధ రకాల పంటల విత్తనాలు సరఫరా, 2014-15 నాటికి 39.01 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాంలు 73.80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు, వ్యవసాయయాంత్రీకరణలో భాగంగా, ఇప్పటివరకు మొత్తం రూ.963.26 కోట్లను వెచ్చించి 6.66 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చడం ఇలా మొత్తం వ్యవసాయరంగం సమగ్ర స్వరూపం మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన ఖర్చు రూ.4.50 లక్షల కోట్లు .

వ్యవసాయ రంగం ద్వారా అనుబంధ రంగాలు ఎలా అభివృద్ధి చెందుతాయి ?

ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా అనుబంధ రంగాలైన మిల్లులు, ఆహార ఉత్పత్తి సంస్థలు, ఆహార అమ్మకాలు కొనుగోళ్లు చేసే రంగాలలో ఉపాధి లభిస్తుంది. వ్యవసాయం వర్ధిల్లాలి, అందరి ఆకలి తీర్చే రైతన్న ఆనందంగా వుండాలి అనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష. 60 ఏండ్ల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు, కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా ప్రపంచానికి దిక్సూచిలా నిలుపగలిగిన అరుదైన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్. అశోకుడు చెట్లు నాటించెను, కాకతీయులు చెరువులు నిర్మించెను అన్నది మనం చదువుకుంటున్న చరిత్ర. భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో నీళ్లన్నా, చెరువన్నా, పంటన్నా ముఖ్యమంత్రి కేసీఆరే గుర్తుకు వస్తారు.

ఆగని రెజ్లర్ల పోరాటం

న్యూఢిల్లీ : దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. తమ పతకాలను మంగళవారం సాయంత్రం 6 గంటలకు హరిద్వార్‌లోని గంగానదిలో కలిపేందుకు ప్రయత్నించారు. రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, సంగీతా ఫోగట్ తదితరులు తమ మెడల్స్‌తో గంగానది వద్దకు చేరుకున్నారు. అంతకుముందు రెజ్లర్లు కన్నీరు మున్నీరయ్యారు. రెజ్లర్లు తమ పతకాలను పట్టుకుని నడుస్తూ భావోద్వేగానికి గురయ్యారు. రైతు నేత రాకేష్ టికాయిత్, నరేష్ టికాయిత్ తదితరులు అక్కడికి చేరుకున్నారు. నరేష్ టికాయిత్ జోక్యం చేసుకొని రెజ్లర్ల వద్ద మెడల్స్‌ను తీసుకొని, ఐదు రోజులు సమయం ఇవ్వాలని కోరారు. సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేష్ ఫోగట్ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో రెజ్లర్లు మంగళవారం సాయంత్రం 6 గంటలకు హరిద్వార్‌లోని గంగా నదిలో తమ పతకాలను నిమజ్జనం చేస్తారని చెప్పారు. ఈ పతకాలు తమ ప్రాణ మనీ, తమ ఆత్మ అని చెప్పారు. వీటిని గంగా నదిలోకి విసిరేసిన తర్వాత జీవించి ఉండటంలో అర్థం లేదన్నారు. వీటిని గంగా నదిలో కలిపిన తర్వాత తాము ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తమను 'మా బిడ్డలు' అని అంటూ ఉంటారనీ, కానీ ఆయన కూడా తమ పట్ల ఎటువంటి శ్రద్ధ చూపించడం లేదని ఆరోపించారు. తమను అణచివేస్తున్న బ్రిజ్ భూషణ్‌ను నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించారన్నారు. ఆయన తళతళ మెరిసే తెల్లని దుస్తుల్లో ఫొటోలకు ఫోజు లిచ్చారని మండిపడ్డారు. ఆ కాంతిలో తాము వెలిసిపోయామన్నారు.

మరోవైపు ఇండియా గేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని రెజ్లర్లు హెచ్చరించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇండియా గేట్ 'జాతీయ స్మారక చిహ్నం. అది ప్రదర్శనలకు స్థలం కాదు' కాబట్టి రెజ్లర్లు నిరసనకు అనుమతించబోమని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

రెజ్లర్లకు సీనియర్ క్రికెటర్ అనిల్ కుంబ్లే మద్దతు

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడుతున్న రెజ్లర్లకు సీనియర్ క్రికెటర్ అనిల్ కుంబ్లే మద్దతు తెలిపారు. '28న మన రెజ్లర్లు దాడికి గురికావడంతో ఏమి జరిగిందో విని విస్తుపోయాను. సరైన చర్చల ద్వారా దేన్నయినా పరిష్కరించుకోవచ్చు. వీలైనంత త్వరగా పరిష్కారం వస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు.

నిద్ర లేని రాత్రిని గడిపా: అభినవ్ బింద్రా

ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా మాట్లాడుతూ 'గత రాత్రి నిద్రలేదు. నా తోటి మల్లయోధుల నిరసనల భయానక చిత్రాలు వెంటాడాయి. మేము క్రీడా సంస్థల అంతటా స్వతంత్ర రక్షణ చర్యలను ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది' అని పేర్కొన్నారు.

రేపు దేశవ్యాప్త ఆందోళనలకు ఎస్‌కేఎం, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

రెజ్లర్లకు మద్దతుగా రేపు (జూన్ 1న) దేశవ్యాప్త ఆందోళనలకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చాయి. కాగా, రెజ్లర్ల పోరాటంపై అణిచివేతను తీవ్రంగా ఖండించాయి. జూన్ 1న దేశంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాల వద్ద భారీ ప్రదర్శనలు, దిష్టిబొమ్మ దహనం చేయా లని పిలుపునిచ్చింది. జూన్ 5న అయోధ్యలో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు మద్దతుగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, సన్యాసులు ర్యాలీ నిర్వహించనున్నారు. అదే రోజున గ్రామ, పట్టణ కేంద్రాల్లో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించింది.

జూన్ 1 నుంచి 3 వరకు ఆందోళనలకు మహిళ సంఘాల పిలుపు

రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల తీవ్ర దాడిని ఖండించిన మహిళ సంఘాలు జూన్ 1 నుంచి 3 వరకు దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు ఇచ్చాయి. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశాయి. మంగళవారం ఈ మేరకు ఐద్వాతో సహా 11 మహిళ సంఘాలు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి.

కార్మికుల పక్షాన నిరంతర పోరాటం

నవతెలంగాణ - మధిర/సిద్దిపేట అర్బన్

కార్మికుల పక్షాన నిరంతరం పోరాడేది సీఐటీయూ మాత్రమేనని సంఘం జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా రాష్ట్రవ్యాప్తంగా జెండావిష్కరణలు, 'మతోన్మాదం, కార్మిక వర్గంపై ప్రభావం' అంశంపై సెమినార్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని మార్కెట్ యార్డులో సీఐటీయూ మండల కన్వీనర్ పడకండి మురళి అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో ఎం.సాయిబాబా మాట్లా డారు. దేశంలో కార్మికులు, కర్షకులు కష్టంతో సంపద సృష్టిస్తుంటుంటే.. దాన్నంతా బడా కాంట్రాక్టర్లు, కార్పొ రేట్లకు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కారు చౌకగా దోచిపెడుతోందని విమ ర్శించారు. కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండాపోవడంతో కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా మారింద న్నారు. అనంతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది మంది ఉద్యోగులు కనీస వేతనం లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వారందరినీ పర్మి నెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించా లని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల జీవన ప్రమాణ స్థాయి పెరగలేదని, కార్మికులకు రెండు పూటల తిండి కూడా సరిగా లేని పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. వీట న్నింటికీ వ్యతిరేకంగా కార్మికు లంతా ఏకమై ఐక్యంగా ఉద్యమించా లని, వారికి సీఐటీయూ అండగా ఉంటుం దని స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో వివిధ కార్మిక సెంటర్లలో సీఐటీయూ జెండాను సంఘం అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంక టేశ్వర్లు ఆవిష్క రించారు. అనంతరం ఖమ్మంలోని ఎఫ్‌సీఐ గోడౌన్ లో కార్మికులతో సభ నిర్వహించారు. వైరా, నేల కొండపల్లి, తిరుమలాయపాలెంలో జెండా ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ఐటీసీ గేట్ వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ జెండా విష్కరించారు. ఇల్లందులో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అడ్డా వద్ద సంఘం మండల కన్వీనర్ కృష్ణ జెండావిష్కరించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో చుక్క రాములు సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చడంతో అన్ని రంగాల కార్మికులు యాజమాన్యాలకు కట్టు బానిసలగా మారారన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులను కాల రాసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లు కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కడానికి ప్రయత్నం చేస్తు న్నారని తెలిపారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చడం యాజమాన్యాల మెప్పు కోసం నరేంద్ర మోడీ చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానా లని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోంద న్నారు. 53 ఏండ్లుగా కార్మికుల పక్షాన ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసిన సీఐటీయూ కార్మికులకు అండగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో సీఐ టీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, నాయకులు శశిధర్, రవికుమార్ పాల్గొన్నారు.

దిక్కుతోచని రైతన్న

(మొదటిపేజీ తరువాయి)

చెప్పడంతో ధర్నా విరమించారు.

మల్హర్‌లో గాలివాన బీభత్సం

హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో వడగండ్ల వానతో పంటలు తీవ్రంగా నష్టపోయాయి. శాయంపేట మండల కేంద్రంలో పీఏసీఎస్ మక్కల కొనుగోలు కేంద్రంలో వెయ్యి బస్తాల వరకు తూకం వేసి రవాణా కొరతతో వదిలేశారు. లారీల కొరతతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ వేల సంఖ్యలో ధాన్యం బస్తాలు నిల్వలు పేరుకుపోయాయి. మంగళవారం ఉదయం వీచిన గాలి దుమారం.. భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు గత్యంతరం లేక ధాన్యం సంచుల చుట్టూ నీరు జాలు వారకుండా మట్టితో కట్టలు కట్టి, నీటిని ఎత్తి పారబోశారు. చెన్నారావుపేట మండల పరిధిలో అకాల వర్షాలకు రైతులు నిండా మునిగిపోయారు. మధ్యాహ్నం వరకు కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం మార్కెట్ యార్డులో ఐకేపీ కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం తడిసి ముద్ద అయింది. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో కొయ్యూర్, రుద్రారం, కొండంపేట, ఎడ్లపల్లి, తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో వరి, మామిడి, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించ డానికి పోసిన ధాన్యం కుప్పలు, అరబోసిన మిర్చి తడిసింది. మామిడి కా యలు రాలాయి. వరద తాకిడికి మిర్చి, వరి ధాన్యం కొట్టుకు పోయింది. పెద్ద తూండ్ల, అడ్వాలపల్లి, గాదంపల్లి గ్రామాల్లో మిర్చి, ధాన్యం తడిసి వరదలో కొట్టుకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. గణపురం మండలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కాంటాలు పెట్టినప్పటికీ లారీలు రాకపోవడంతో వర్షానికి తడిసింది. ధాన్యం చుట్టూ నీరు నిలిచింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మంథనిలో ధర్నా..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. వర్షానికి ధాన్యం రాశులు.. కాంటా వేసిన వడ్ల బస్తాలు తడిశాయి. మంథని-పెద్దపల్లి రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. సుమారు 20 రోజులు కావస్తున్నా మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు జరగడం లేదని, సక్రమంగా కాంటాలు పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ధర్నాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన రైతులు కోరుట్ల, వేములవాడ రహదారిపై బైటాయించి ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసు తుది రాతపరీక్ష ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల తుది రాత పరీక్ష ఫలితాలను తెలంగాణా పోలీసు నియామకమండలి మంగళవారం విడుదల చేసింది.

మొత్తం పోస్టులకు గాను 84శాతం మంది అర్హత సాధించినట్టు తెలిపింది. కానిస్టేబుల్ సివిల్, ట్రాన్స్‌పోర్టు, ఎక్సైజ్ పోస్టులకు 98,218 మంది అర్హత సాధించినట్టు తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది. కానిస్టేబుల్ ఐటీ అండ్ కమ్యునికేషన్‌కు 4,564మంది, ఎస్సై సివిల్ 43,708 మంది, ఎస్సై ఐటీ అండ్ కమ్యునికేషన్‌కు 729 మంది, డ్రైవర్, ఆపరేటర్ కానిస్టేబుల్ పోస్టులకు 1,779 మంది, ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏఎస్సై పోస్టులకు 1,153 మంది, పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఎస్సై పోస్టులకు 463 మంది, పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్‌కు 283 మంది చొప్పున అర్హత సాధించినట్టు రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది.మంగళవారం రాత్రి నుంచి అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలు వెబ్‌సైట్‌లో పెడతామని రిక్రూట్ మెంట్ బోర్డు తెలిపింది.

ఫైనల్ కీ, ఓఎంఆర్ షీట్లను తమ వెబ్‌సైట్‌లో ఉంచాక అభ్యర్థులు వ్యక్తిగత లాగిన్‌లో చెక్ చేసుకోవచ్చని పేర్కొ ంది. జూన్ ఒకటో తేదీ ఉదయం 8గంటల నుంచి జూన్ 3వ తేదీ రాత్రి 8గంటల వరకు అభ్యర్థులు రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

రీ కౌంటిగ్ లేదా రీ వెరిఫికేషన్ కోసం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2000, ఇత రులకు రూ. 3000 ఫీజు నిర్ణయించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో వివరాల తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పి స్తామని బోర్డు తెలిపింది.

KNR CONSTRUCTIONS LIMITED

Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033. Ph: 040 -40268759 / 61 /62, Fax: 040-40268760; website : knrcl.com; E-mail : investors@knrcl.com CIN: L74210TG1995PLC130199

31 , మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేసిన స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(షేర్ డేటా మినహా మిగతావి రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-2023 (ఆడిట్ చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31-12-2022 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31-03-2022 (ఆడిట్ చేసినవి)	ముగిసిన వార్షికం 31-03-2023 (ఆడిట్ చేసినవి)	ముగిసిన సంవత్సరం 31-03-2022 (ఆడిట్ చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-2023 (ఆడిట్ చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31-12-2023 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31-03-2022 (ఆడిట్ చేసినవి)	ముగిసిన వార్షికం 31-03-2023 (ఆడిట్ చేసినవి)	ముగిసిన సంవత్సరం 31-03-2022 (ఆడిట్ చేసినవి)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	117,558.53	83,021.23	101,074.42	374,379.62	327,259.17	124,533.24	87,492.63	110,208.64	406,235.97	360,582.24
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	17,348.13	10,785.50	18,064.38	56,710.86	55,738.59	18,726.52	12,346.28	20,756.40	62,021.38	53,049.53
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	17,348.13	24,582.11	18,064.38	70,507.47	57,878.54	18,726.52	18,530.77	20,756.40	68,205.87	55,189.48
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	12,860.44	16,183.51	11,278.55	49,883.32	38,179.64	14,202.37	10,742.04	13,970.57	44,022.11	35,490.58
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	12,957.86	16,167.82	11,235.93	49,933.67	38,116.88	14,271.02	10,811.69	14,029.19	43,991.76	36,579.16
6	ఈక్విటీ వాటా మూలధనం	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70
7	ఇతర ఈక్విటీ	-	-	-	267,802.82	218,572.24	-	-	-	271,445.29	226,296.14
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: (రూ.)	4.57*	5.75*	4.01*	17.74	13.58	5.24*	3.76*	4.95*	16.29	13.58
	2. డైల్యూటెడ్: (రూ.)	4.57*	5.75*	4.01*	17.74	13.58	5.24*	3.76*	4.95*	16.29	13.58

ముఖ్యాంశాలు:

1. పైన పేర్కొన్న స్టాండ్‌లోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29,మే,2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. గత సంవత్సరం /కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి యొక్క అంకెలకు నిర్ధారణకు రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసిక/ వార్షికం యొక్క ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు వార్షికం యొక్క ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్ వద్ద (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.knrcl.com పై అందుబాటులో ఉంటాయి.

For KNR Constructions Ltd.,
సం/-
కె. నర్సింహా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00382412

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2023

SURANA TELECOM AND POWER LIMITED

SURANA GROUP

(CIN: L23209TG1989PLC010336)
Regd Office: Plot No. 214, 215/A, Phase II, IDA, Cherlapally, Hyderabad - 500 051,
Ph:+9140 27845119, e-mail: surana@surana.com, Website: www.suranatele.com

31 మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన స్టాండలోన్ & కన్సోలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	461.22	437.68	584.98	1,710.93	1,770.04	733.05	691.67	849.42	2,791.33	2,944.58
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	(158.45)	103.81	261.61	885.17	591.21	(644.14)	159.38	257.93	588.01	920.69
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(158.45)	103.81	261.61	885.17	591.21	(644.14)	159.38	257.93	588.01	920.69
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(124.33)	78.31	212.83	736.79	487.41	(583.35)	120.87	238.13	432.41	791.60
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(106.24)	96.05	90.92	877.27	547.48	(565.26)	138.61	116.23	572.89	851.66
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- చొప్పున)	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59	1357.59
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)				10708.98	9831.70				10964.27	10403.00
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)										
	బేసిక్:	(0.09)	0.06	0.16	0.54	0.36	(0.43)	0.09	0.18	0.32	0.58
	డైల్యూటెడ్:	(0.09)	0.06	0.16	0.54	0.36	(0.43)	0.09	0.18	0.32	0.58

ముఖ్యాంశాలు:

1. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆడిటర్ రిపోర్టుతోసహా త్రైమాసిక మరియు వార్షిక ఆర్థిక ఫలితాలు మరియు సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి వివరాలు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.suranatele.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30,మే,2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డువారి ఆదేశానుసారం
For SURANA TELECOM AND POWER LIMITED
సం/-
సరేందర్ సురానా
చైర్మన్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 30.05.2023

Ramky Infrastructure Limited

CIN: L74210TG1994PLC017356
Regd. Office: 15th Floor, Ramky Grandiose, Sy. 136/2 & 4, Gachibowli, Hyderabad - 500032 Ph: 040 - 23015000 Fax: 040-23015100; website: www.ramkyinfrastructure.com; E-mail: secr@ramky.com

31 మార్చి,2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూపాయలు మిలియన్లలో, ప్రతి షేర్ డేటాకు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (Audited)	31.12.2022 (Unaudited)	31.03.2022 (Audited)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (Audited)	31.03.2022 (Audited)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (Audited)	31.12.2022 (Unaudited)	31.03.2022 (Audited)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (Audited)	31.03.2022 (Audited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	4,540.19	4,201.41	5,144.62	15,712.68	15,331.56	6,009.94	4,685.82	6,104.10	18,665.60	17,807.36
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	774.85	875.28	1,222.43	3,010.58	2,665.06	194.98	340.48	761.82	947.72	1,225.29
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	774.85	875.28	1,222.43	3,010.58	2,665.06	13,139.00	340.48	761.82	13,891.74	1,225.29
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	482.15	669.44	21.74	2,144.70	1,183.68	10,778.02	111.96	(477.22)	11,526.35	400.25
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	481.36	668.64	25.13	2,139.46	1,199.05	10,776.84	111.16	(466.33)	11,520.72	423.12
6	ఈక్విటీ వాటా మూలధనం	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98
7	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపించినట్లుగా (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) రిజర్వులు				8,306.77	6,167.31				13,424.82	2,068.80
8	వాటా ఒక్కింటికి రాబడి రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: (రూ)	6.97	9.67	0.31	30.99	17.11	155.65	0.98	(7.46)	164.83	3.41
	2. డైల్యూటెడ్: (రూ)	6.97	9.67	0.31	30.99	17.11	155.65	0.98	(7.46)	164.83	3.41

ముఖ్యాంశాలు:

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేయబడిన 31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ పేర్లు అనగా, బిఎస్ఇ లిమిటెడ్: (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్: (www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.ramkyinfrastucture.com పై అందుబాటులో ఉంటాయి.

For Ramky Infrastructure Limited
సం/-
వై ఆర్ నాగరాజా,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00009810

ప్రదేశం: హైదరాబాద్
తేది:30-05-2023

TECHNVISION VENTURES LIMITED

T: +91(40)42568500, El: cs@softsol.com, URL: www.softsolindia.com CIN: L72200TG1990PLC01171

31 మార్చి, 2023తో ముగిసిన నాలుగో త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు

పార్ట్-1 (రూపాయలు లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 Audited	31.12.2022 Unaudited	31.03.2022 Audited	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 Audited	31.03.2022 Audited	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 Audited	31.12.2022 Unaudited	31.03.2022 Audited	ముగిసిన సంవత్సరం 31.03.2023 Audited	31.03.2022 Audited
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	731.53	748.04	712.52	3,152.52	2,421.08	1,877.77	1,923.58	2,268.18	8,259.37	7,426.39
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	434.05	236.44	331.01	1,184.62	656.82	1,422.66	753.24	(645.24)	270.66	1,219.02
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	434.05	236.44	331.01	1,184.62	656.82	1,422.66	753.24	(645.24)	270.66	1,961.04
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	42.54	177.33	193.56	605.47	432.59	1,365.06	685.30	(820.58)	7.98	1,672.38
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.92)	289.72	614.96	1,211.98	1,081.00	422.43	853.73	(216.11)	(73.13)	2,463.13
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,517.77	1,723.65	1,723.65	1,517.77	1,723.65	1,723.65	1,723.65	1,723.65	1,517.77	1,723.65
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)			-			-		-		
8	సెక్యూరిటీ ప్రీమియం ఖాతా	3,093.01	6,701.13	6,701.13	3,093.01	6,701.13	3,093.01	6,701.13	6,701.13	3,093.01	6,701.13
9	నికర విలువ	13,323.00	17,432.02	16,217.13	13,323.00	16,217.13	14,728.80	18,097.81	18,615.86	14,728.80	18,615.86
10	చెల్లించిన క్యాపిటల్/ బకాయి ఉన్న రుణం	1,517.77	1,723.65	1,723.65	1,723.65	1,723.65	1,517.77	1,723.65	1,723.65	1,517.77	1,723.65
11	ఔట్‌స్టాండింగ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్స్	-	-	-	-	-			-		-
12	డెట్/ ఈక్విటీ షేర్	-	-	-	-	-	0.09	0.09	0.09	0.09	0.09
13	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)-రెండు- బేసిక్& డైల్యూటెడ్ (రూ.)	1.99	1.05	1.15	4.10	2.57	9.25	4.07	(4.87)	0.05	9.93
14	క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వు	386.40	180.51	180.51	386.40	180.51	386.40	180.51	180.51	386.40	180.51
15	డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-	-	-	-	-
16	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	-	-	-	-	-	-	-	-	-	-
17	ఇంట్రెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో	-	-	-	-	-	2.62	-	21.29	2.62	21.29

గమనిక:
(1) సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.softsolindia.com పై అందుబాటులో ఉంటాయి.
(2) పై పేర్కొన్న ఆడిట్‌చేసిన స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 మే, 2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
(3) నివేదిత అనునవి కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్) మరియు ఇతర గుర్తించబడిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు ఎక్స్‌టెండ్ వర్తించు పాలసీలతో అనుసరించి తయారు చేయబడినవి. 1 ఏప్రిల్, 2017 (ట్రాన్సిషన్ తేది.1 ఏప్రిల్, 2016) నుండి ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను కంపెనీ ఆమోదించింది.
(4) గత త్రైమాసికం కొరకు అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధిత ఆడిట్‌చేసిన అంకెలు & ఆర్థిక సంవత్సరపు 3వ త్రైమాసికం వరకు సంవత్సరం నుండి తేది వరకు బ్యాలెన్సింగ్ అంకెలు.

FOR SOFTSOL INDIA LIMITED
సం/- భాస్కర్ రావు మాదాల
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2022

ABHISHEK INFRAVENTURES LIMITED
CIN: L45204TG1984PLC111447
"Reg. Office :"6C-B, 6th Floor, Melange Tower Sy. No. 80-84 3/B7,4,5,5/A,B,6,6/A,8(P)&17,9/A/16&25/9, Madhapur, Hyderabad, Rangareddi. TS-500081

31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఫలితాల నివేదిక

(మొత్తం రూ.లక్షల్లో పేర్కొనపోతే)

	వివరాలు	స్టాండ్అలోన్ ఫైనాన్షియల్స్ ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	ముగిసిన త్రైమాసికం 31.03.2023 Audited	ముగిసిన త్రైమాసికం 31.03.2022 Audited	ముగిసిన సం॥నికి 31.03.2023 Audited	ముగిసిన సం॥నికి 31.03.2022 Audited	కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్స్ ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	ముగిసిన త్రైమాసికం 31.03.2023 Audited	ముగిసిన త్రైమాసికం 31.03.2022 Audited	ముగిసిన సం॥నికి 31.03.2023 Audited	ముగిసిన సం॥నికి 31.03.2022 Audited
I.	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	-	40.69	-	40.69	-	-	40.69	11,124.10	63.44	11,124.10
II.	ఇతర ఆదాయం	-	-	-	-	-	-	-	0.65	0.01	0.66
III.	పూర్తి రెవెన్యూ (1+2)	-	40.69	-	40.69	-	-	40.69	11,124.76	63.45	11,124.76
IV.	వ్యయాలు:										
	ఎ) వినియోగించిన మెటీరియల్ ధర	-	-	-	-	-	-	-	-	-	
	బి) స్టాక్ ఇన్‌ట్రేడ్ కొనుగోలు	-	-	-	-	-	-	-	11,012.85	21.04	11,012.85
	సి) ఫినిష్డ్ గూడ్స్, వర్క్‌ఇన్ ప్రోగ్రెస్ మరియు స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క ఇన్వెంటరీలోమార్పులు	-	-	-	-	-	-	-	105.62	-	105.63
	డి) ఎంప్లాయి బెనిఫిట్ వ్యయాలు	1.08	1.20	1.20	3.78	2.67	1.08	3.10	2.09	5.68	4.76
	ఇ) ఫైనాన్స్ ఖర్చులు	-	-	-	-	-	0.06	0.07	-	0.21	-
	ఎఫ్) తరుగుదల మరియు విమోచన వ్యయాలు	-	-	-	-	-	-	-	-	-	-
	(హెచ్) ఇతర వ్యయాలు	22.05	6.63	9.62	35.82	21.57	22.05	7.08	5.90	36.53	27.47
	మొత్తం వ్యయాలు	23.13	7.83	10.82	39.60	24.24	23.19	10.25	11,126.47	63.46	11,150.71
V.	మినహాయింపుగల మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం) (3-4)	(23.13)	32.87	(10.82)	1.09	(24.24)	(23.19)	30.44	(1.71)	(0.02)	(25.95)
VI.	మినహాయింపుగల ఐటంలు	-	-	-	-	-	-	-	-	-	-
VII	పన్నుకు ముందు లాభం/(నష్టం) (5-6)	(23.13)	32.87	(10.82)	1.09	(24.24)	(23.19)	30.44	(1.71)	(0.02)	(25.95)
VIII.	పన్ను వ్యయాలు:										
	ప్రస్తుత పన్ను	-	-	-	-	-	-	-	-	-	-
	వ్యత్యాస పన్ను	-	-	-	-	-	-	-	-	-	-
IX.	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (7-8)	(23.13)	32.87	(10.82)	1.09	(24.24)	(23.19)	30.44	(1.71)	(0.02)	(25.95)
X	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి కాలవ్యవధి కొరకు నికర లాభం	-	-	-	-	-	-	-	-	-	-
XI	నిలిచిపోయిన ఆపరేషన్ల యొక్క పన్ను వ్యయాలు	-	-	-	-	-	-	-	-	-	-
XII	పన్ను తరువాత నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి నికర లాభం/(నష్టం)	-	-	-	-	-	-	-	-	-	-
XIII	కాలవ్యవధి కొరకు లాభం/(నష్టం) (9-12)	(23.13)	32.87	(10.82)	1.09	(24.24)	(23.19)	30.44	(1.71)	(0.02)	(25.95)
XIV	ఇతర సమగ్ర ఆదాయం										
A).	(1) ఐటంలు లాభంలేదా నష్టానికి రిసైకిల్ చేయబడవు	-	-	-	-	-	-	-	-	-	-
	(2) ఐటంలకు సంబంధించి ఆదాయ పన్ను లాభం లేదా నష్టానికి రీక్లాసిఫైడ్ చేయబడదు	-	-	-	-	-	-	-	-	-	-
B).	(1) ఐటంలు లాభం లేదా నష్టానికి రీక్లాసిఫైడ్ చేయబడును	-	-	-	-	-	-	-	-	-	-
	(2) ఐటంలకు సంబంధించి ఆదాయ పన్ను లాభం లేదా నష్టానికి రీక్లాసిఫైడ్ చేయబడును	-	-	-	-	-	-	-	-	-	-
	పూర్తి ఇతర సమగ్ర ఆదాయం (ఎ+బి)	-	-	-	-	-	-	-	-	-	-
XV	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (నికర పన్ను)(13+14)	(23.13)	32.87	(10.82)	1.09	(24.24)	(23.19)	30.44	(1.71)	(0.02)	(25.95)
XVI	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి-(ముఖ విలువ రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు)										
	1) బేసిక్	(0.46)	0.65	(0.33)	0.02	(0.75)	(0.46)	0.60	(0.05)	(0.00)	(0.80)
	2) డైల్యూటెడ్	(0.46)	0.65	(0.33)	0.02	(0.75)	(0.46)	0.60	(0.05)	(0.00)	(0.80)
XVII	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి-(ముఖ విలువ రూ.10/-చొప్పున) (నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)										
	1) బేసిక్	-	-	-	-	-	-	-	-	-	-
	2) డైల్యూటెడ్	-	-	-	-	-	-	-	-	-	-
XVIII	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి-(ముఖ విలువ రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)										
	1) బేసిక్	(0.46)	0.65	(0.33)	0.02	(0.75)	(0.46)	0.60	(0.05)	(0.00)	(0.80)
	2) డైల్యూటెడ్	(0.46)	0.65	(0.33)	0.02	(0.75)	(0.46)	0.60	(0.05)	(0.00)	(0.80)
XIX	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	504.90	504.90	324.90	504.90	324.90	504.90	504.90	324.90	504.90	324.90

గమనికలు:
1) సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 మరియు కంపెనీల చట్టం, 2013లోని షెడ్యూల్ 3ను అనుసరించి పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే సిద్ధం, సమీక్షించబడినవి మరియు తరువాత 30.05.2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డుఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (సవరించిన)తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఐఎన్‌డి ఏఎస్‌లో పేర్కొన్న గుర్తించిన మరియు మేజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్‌ను అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: లో కూడా లభించును.
4) పోల్చుట నిమిత్తం అవసరమైనచోట గత సంవత్సరం/కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్-రీక్లాసిఫైడ్ చేయబడినవి.
5) కంపెనీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డింగ్ మెటీరియల్స్ & ఇన్‌ఫ్రా వర్క్స్ ట్రేడింగ్‌ను నిర్వహిస్తున్నది, కావున ఐఎన్‌డి ఏఎస్-108 'ఆపరేటింగ్ సెగ్మెంట్స్' ప్రకారం వేరుగా రిపోర్టబుల్ సెగ్మెంట్లు లేవు.

For ABHISHEK INFRAVENTURES LIMITED
నాగరాజు నూకల
పూర్తికాలపు డైరెక్టర్
DIN : 09083708

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30.05.2023

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా లోకేష్ గుప్త



నవతెలంగాణ -నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా కొప్పు రావూరి లోకేష్ గుప్త నియామకమయ్యారు. హైదరాబాదులోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లోకేష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ చింతల రజినీకాంత్, చిరుమామిళ్ల హర్షిత్, ఐవీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 30లక్షల రూపాయలను సీసీ రోడ్డు కోసం మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నిట్టు కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర్, రణధీర్ రెడ్డి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాల స్వర్ణ యుగం తెలంగాణ రాష్ట్రం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

సంక్షేమాల స్వర్ణ యుగం తెలంగాణ రాష్ట్రం అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో పురాతనమైన ఖిల్లా మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయించిన సందర్భంగా..దేవాలయంలో చేపట్టాల్సిన పనులను మంగళవారం దేవాలయ చైర్మన్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, అధికారులు, నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తూ, ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మేము హిందూవులం అని గొంతు చించుకొని అరిచే వాళ్ళు దేవాలయాల అభివృద్ధికి ఒక రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలో పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి.. రూ.5 కోట్లు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు అరవింద శర్మ, బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, నేలకొండ శ్రీనివాసరెడ్డి, లింగస్వామి గౌడ్, సాజిద్, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, దేవేందర్, శేఖర్, జగన్, శ్రీరాములు, దీపు, మహేష్, నియోజకవర్గ మహిళా పటేల్ సునీత రెడ్డి, మాధవి, స్వప్న రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించేది సీఐటీయూ మాత్రమే

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించేది సీఐటీయూ మాత్రమే అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హయత్ నగర్ సర్కిల్‌లోని క్రీడా విభాగంలో (మెట్ట వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో) మంగళవారం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యత వర్ధిల్లాలి, బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం- కార్మిక వర్గ ఐక్యతను సాధిద్దాం అని పిలుపునిచ్చారు. నేటికీ సీఐటీయూ ఏర్పడి 73 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. నాటినుండి నేటి వరకు కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పుతూ..ఐక్యంగా పోరాడుతూనే ఉందన్నారు. ఇంకా ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ముందుకెళుతుందని వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీస్తుందని విమర్శించారు. కులాలు, మతాలు పేరు చెప్పి చీలుస్తూ విభజన సృష్టిస్తుందని, కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఈ కుట్రను కార్మిక వర్గం అర్థం చేసుకొని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అభివృద్ధి కూడా కుంటుపడిందన్నారు. ఇంకా కార్మికుల శ్రమ దోపిడి పెరిగిందని వాపోయారు. పెట్టుబడి దారుల లాభాలు గణనీయంగా పెరిగాయని, మోడీ పాలనలో దేశాధిక వ్యవస్థ తిరోగమనములో కొనసాగుతుందని చెప్పారు. ద్రవ్యోల్బణం పెరిగిందని, కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దేశ ఆర్థిక సార్వభౌమత్వం స్వాలంబనకు ముప్పు వాటిల్లుతుందని మండిపడ్డారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, నేషనల్ మ్యానిటైజేషన్ పైప్ లైన్ పేరిట కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ ఆస్తులను తెగ నమ్మడం, ఎల్ఐసీ, జీఐసీ బ్యాంకింగ్ రంగ ఆర్థిక సంస్థలను బలహీనపరచడం రైల్వేలు, పోర్టులు, బొగ్గు బావులు, టెలికం, విద్యుత్ సంస్థలు, నేషనల్ హైవే పెట్రోలియం కంపెనీ భూములు, స్టీల్ ప్రభుత్వ గోదాముల వంటి అన్ని రకాల కీలక రంగాల ఆస్తులను తాకట్టు పెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు జీవిత బీమా సంస్థ నుండి ప్రజల సొమ్మును ఆదానికి ఎలా ధారాధత్వం చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సిహెచ్ కృష్ణయ్య, రావుల రాజు, బి. బాలరాజు, దర్శన్, ప్రసాద్, బాలయ్య, తులాల్ రెడ్డి, సత్తయ్య, ఎల్లమ్మ, రమాదేవి, సుకన్య, లింగమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ- నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోలు డివిజన్ ప్రాంతంలో ఐదు ఎకరాలలో మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని డివిజన్‌లోని 30 కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. తర్వాత ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డివిజన్‌లోని విద్యార్థులు, యువకులకు క్రీడా మైదానం లేదన్నారు. దీంతో వారు దూర ప్రాంతంలో ఉన్న ఓయూ క్యాంపస్, సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, ఇతర రోడ్లపై ఆడుకోవాల్సి వస్తుందని వివరించారు. హెచ్ఎండీఏ అధికారులతో చర్చించి నాగోలు డివిజన్‌లోని జైపూర్ కాలనీ స్మశాన వాటిక పక్కనున్న పెద్ద గోతులను పూడ్చి ఆట స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు శ్యామల యాదగిరి, రాగిరి మురళీమోహన్ విజయసింహారెడ్డి, సంపత్ కుమార్, శ్రీనివాసు క్రీడా కోచులు లక్ష్మణ్ గౌడ్, కుమారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ ఉత్సవాలపై సమావేశం



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై నియోజకవర్గ వ్యాప్తంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహి ంచాలని కోరారు. మనం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని సూచించారు. జూన్ 2 నుండి 22 వరకు జరిగే దశాబ్ది ఉత్స వాల్లో అధికారులు తొమ్మిదేండ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేప ట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్,రెవెన్యూ, జీహెచ్ఎంసీ, లేక్స్, విద్యాశాఖ, హాస్పిటల్స్, ఎస్ఎన్‌డీపీ, ఫారెస్ట్, ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ- నాగోల్

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మిక సంఘం బీసీ డబ్ల్యూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్ రంగారెడ్డి, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి జి. చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లె పాక వీరయ్యలు హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో తొమ్మిదేళ్లుగా సరళీకృత ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేస్తుందని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదనే భయంతో కార్మిక వర్గం ఐక్యతను పక్కదారి పట్టించేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటర్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మికుల సీఐటీయూ నాయకులు ఎండీ లతీఫ్, ఎల్ శంకర్, కే.చంద్రయ్య, డి.రవి, ఏ. బొందయ్య, ఏ. శ్రీను, డి. వెంకటేష్, పి. సత్యం, బి. బాలా గౌడ్, శ్రీను, సోమయ్య, పి రామస్వామి, జే. రామస్వామి, సిహెచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా పారంద శ్రీనివాస్ నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్ మంగళవారం శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవీని అందించినందుకు పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ.. ఎస్సీలను చైతన్య పరుస్తూ ముందుకు నడుస్తానని హామీ ఇచ్చారు. తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాజశేఖర్, ఎల్బీనగర్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ కొంగరి నవీన్ కుమార్, బీఎన్‌రెడ్డి డివిజన్ అధ్యక్షుడు కొంగరి నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో గ్రామ స్థాయిలో 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న 17,606 మంది వీవోఏల సమస్యలను పరిష్కరించి, సమ్మెను వెంటనే విరమింపచేయాలని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్ సీఎంకు రాసిన లేఖలో కోరారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వారు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని, సర్వేలలో వీరిని రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటున్నదని వాపోయారు. ఇంత కష్టపడుతున్నప్పటికీ వీవోఏలకు సెర్ప్ నుంచి కేవలం రూ.3,900 గౌరవ వేతనమే దక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసిన రాష్ట్ర సర్కారుకు 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న వీవోఏలు కనిపించకపోవడం బాధాకరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు, అణచివేత చర్యలు, బెదిరింపులకు పాల్పడినా వీవోఏలు 42 రోజులుగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని గుర్తుచేశారు. వీవోఏలు గొంతెమ్మ కోరికలేం కోరట్లేదని, వారి డిమాండ్లన్నీ న్యాయబద్ధమైనవేనని వివరించారు. వాటిని పరిష్కరించి సమ్మెను వెంటనే విరమింపచేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

సమాజ సేవలో యువత ముందుండాలి

- రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషారత్ ఉల్లా



నవతెలంగాణ- సంతోష్ నగర్

సమాజ సేవలో యువత ముందుండాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషారత్ ఉల్లా అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని కిల్ వాట్ రోడ్ ఉర్దూ మస్కాన్ హాల్లో వార్షిక అవార్డు వేడుకను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బదురుద్దీన్, సౌత్ బాంబ్, ఫైసల్ బాంబ్, సలహాకాసేరి, ఏడీఎంఏ ఖాన్, హైకోర్టు న్యాయవాది అసయ్యుధీర్ఖాన్, రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషారత్ ఉల్లా ప్రారంభించారు. తర్వాత సమాజ సేవలో ముందున్న నాయకులు, యువతను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాబోయే తరాలకు గుర్తుండేలా సమాజ సేవలో ముందుకు రావాలని సూచించారు. అనంతరం అధికారులు ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు నిరాజ్ సింగ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జంగల్ సెక్రెటరీ మహమ్మద్ ఆసిఫ్, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ రంజిత్ కౌర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంఏ హమీద్, వరంగల్ జిల్లా మీర్జా ఖాదర్ బేగ్, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

'పేద విద్యార్థులకు సాయం చేస్తాం'



నవతెలంగాణ - చైతన్యపురి

పేద విద్యార్థుల చదువులకు సాయం చేస్తామని 1988 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని చైతన్య హైస్కూల్ 1988 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆర్కే పురంలోని ఓ హెూటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను సత్కరి ంచారు. తర్వాత అల్యుమ్ని అసోసియేషన్ కమిటీగా ఏర్పడ్డారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పేద విద్యార్థులను చదివించడంలో తమ వంతు సాయం అందిస్తామన్నారు. 35 ఏండ్ల తర్వాత అందరం కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, ఇందిర, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు అనిల్, కృష్ణ, జగదీష్, సంధ్య కల్పన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-వనస్థలిపురం

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీకి చెందిన పేరూరి సాయిరాం కృష్ణ (57), గత కొంత కాలంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నాడు. ఇతనికి మతిస్థిమితం సరిగా లేదు. వివాహం కూడా కాలేదు. ఈనెల 26న ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో సాయిరాం తన ఇంట్లో వారికి వాకింగ్‌కు వెళున్నానని చెప్పి వెళ్ళి పోయాడు. ఎంతసేపు చూసినా అతను ఇంటికి రాలేదు. దీంతో పలు ప్రాంతాల్లో వెతికారు. ఎంతకీ అతని ఆచూకీ లభించకపోవడంతో సాయిరాం అన్న సత్యనారాయణ వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులకు జరిమానా



నవతెలంగాణ - వనస్థలిపురం

ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న నలుగురు యువకులకు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు మంగళవారం జరిమానా విధించారు. వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ ఎల్.బాలు చోహన్ తెలిపిన వివరాలు ప్రకారం వాహనాలకు నెంబర్ లేకుండా తిరుగుతున్న ఎల్బీనగర్ కి చెందిన ఎన్.బాలరాజు, నల్లగొండ దేవరకొండకు చెందిన వి.గానయ్య, ఉప్పుగూడకి చెందిన పి.అనిల్ కుమార్, బోడుప్పల్‌కి చెందిన చాంద్ పుష్పలను నలుగురు యువకులను వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి వాహనాలను స్వాధీనం చేసుకుని మంగళవారం సెవన్ మెట్రోపాలిటీ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామన్నారు. మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి మూడు వేలు చొప్పున జరిమానాతో పాటు ఒక్కొక్కరు ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీ చెయ్యాలని జరిమానా విధించారు. వాహనదారులు చట్టానికి లోబడి ప్రయాణించాలని, తమ వాహనాల నెంబర్లను ఏమాత్రం సరిగ్గా లేకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ బాలు హెచ్చరించారు. వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రయాణించాలని ఆయన కోరారు.

'కార్మికులకు అండగా ఉంటా'



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్‌పీటీ వద్ద యాదాద్రి కార్ ట్రావెల్స్ అసోసియేషన్‌లో పనిచేసిన రఘు, రాజులకు యూనియన్ నుండి వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలను బ్యాంక్ లో డిపాసిట్ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రతి డ్రైవర్, ఓనర్‌లు సంఘటితమై పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు భీమనపల్లి కనకయ్య, అధ్యక్ష, కార్యదర్శి ఉప్పలయ్య శీను, ఆంజనేయులు, సురేష్, నాగిరెడ్డి, గోపి, కృష్ణ, లక్ష్మణ్, నాని, జనార్ధన్, శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

'ప్రతీ చోట దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలి'



నవతెలంగాణ-ఘట్‌కేసర్

పోచారం మున్సిపల్ పరిధిలో ప్రతి చోట తెలంగాణ రా3ష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కమిషనర్ ఆర్ర సురేష్, కౌన్సిల్ సభ్యులు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగి రెడ్డి సాయి రెడ్డి, ఆకిటి శైలజ, బైర హిమ, బాలగోని వెంకటేష్ గౌడ్, మెట్టు బల్ రెడ్డి, నల్లవెల్లి లక్ష్మి, బెజ్జంకి హరిప్రసాదరావు, సామల శ్రీలత, సుర్వి రవీందర్, అభవతిని సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్విసుదాలక్ష్మి, బద్దం మమతారాణి, మున్సిపల్ ఏఈ కే.నరేష్ కుమార్, మేనేజర్ టీ.నర్సింలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాటం తప్పదు అని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సుబ్రహ్మణ్యం కాలనీలో మాస్ క్లాస్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తాం- కార్మిక ఐక్యతను సాధిద్దాం అనే నినాదంతో మంగళవారం సీఐటీయూ కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జెండా పుట్టి 53 ఏండ్లు పూర్తైన సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని మండిపడ్డారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు దాసరి బాబు, అధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షుడు ప్రమోద్, సహ కార్యదర్శి రాజేష్, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శి మణి, ఉప సహా కార్యదర్శి, ఉపాధ్యక్షులు కుమార్, సలహాదారులు ఎన్ నిరంజన్, కన్వీనర్‌గా జే. పెంటయ్య, కమిటీ సభ్యులు విశ్వనాథ్, మంజునాథ్, పరశురాం, జంగయ్య రాజేష్, మంజునాథు, రామ్, శివ, సత్యం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ పూరి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్‌లోని పవన్ పూరి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. పవన్ పూరి కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కాలనీ అధ్యక్షుడు మేకల సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. డివిజన్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్డు రవాణ, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు గండికోట యాదయ్య, కంచర్ల చంద్రా రెడ్డి, భాస్కరా చారి, వేముల రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్ చీర తిరుమలేష్, తలారి సత్య ప్రకాష్, గోపాల్ ముదిరాజ్, మేక సురేందర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు శివ, జగదీష్, గుండెబోయిన చందు యాదవ్, గూడూరు గౌతమ్ రెడ్డి, యూత్ నాయకులు గండికోట, శ్రీనాథ్, శివ, మణి, శ్రీరామ్, అరవింద్, అనిల్, రాజు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండల జనరల్ సెక్రటరీగా పవన్ కుమార్



నవతెలంగాణ-ఘట్కేసర్

భారతీయ జనతా పార్టీ మండల సెక్రటరీగా డోలి పవన్ కుమార్ ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు చలవాది ప్రవీణ్ రావు తెలిపారు. మండలంలోని అవుషాపూర్ స్టార్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పట్లను విక్రమ్ రెడ్డి సమక్షంలో ఆయన పవన్‌కుమార్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పాఠ్య పుస్తకాల దందాను అరికట్టాలి'



నవతెలంగాణ - హయత్‌నగర్

ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు చేస్తున్న పాఠ్య పుస్తకాల వ్యాపారాన్ని విద్యా శాఖ అధికారులు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయాత్ నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



చైతన్యపురి డివిజన్‌లోని భవాని నగర్ మెయిన్ రోడ్‌లో ఎస్‌వీ ఇంటి దోశ హెూటల్ ను మంగళవారం కార్పొరేటర్ రంగ నరసింహ గుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చైతన్యపురి

జూన్ 2 నుంచి దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ- ఘట్కేసర్

జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఘట్కే సర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పా వని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యక్రమంలో మంగళవారం ముల్లి పావని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు కావొస్తున్న సందర్భంగా ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క సంగీత, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, మల్లేష్ జహంగీర్, బేతల నర్సింగ్ రావు, కుతడి రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ, పల్లె అరుణ, ఎస్ కె షౌకత్ మియా, బొక్క సురేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అంజి రెడ్డి, ఎన్వోర్మెంట్ ఇంజనీర్ రాజేష్, స్వచ్ఛ సర్వేక్షన్ ఇంచార్జి యోగేష్ , వర్క్ ఇన్‌స్పెక్టర్ సన్నీ రాకేష్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ సందర్శన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ సందర్శించాడు. కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఎమ్మెల్యేకి కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న రేకుల షెడ్లు, ఫ్లోరింగ్, ఇతర సమస్యలను దృష్టికి తీసుకెళ్లగా.. సానుకూలంగా స్పందించిన ఎమ్మెలల్యే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సార అనిల్ ముదిరాజ్, మల్లారెడ్డి, గంప కృష్ణ, భూపతి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, వెంకటేష్, రాకేష్ శ్యాం, కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు ఆకిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బెల్లం కృష్ణ, దూడల మహేష్, ప్రధాన కార్యదర్శి భూపతి వెంకటేష్ గుప్తా, బానోతు రాములు నాయక్, సుధాకర్, కోశాధికారి, ఉప్పల ఆంజనేయులు గుప్తా, పుట్ట రవీందర్, రవి నాయక్, సూర్య కుమార్, యాదగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీ నగర్‌కు చెందిన మహిపాల్ రెడ్డి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో కుటుంబం బయటికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో పని చేయని స్థితిలో ఉండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, టస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ, సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఆపదలో తమ ట్రస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభినవ్ రెడ్డి, ముత్యాల కర్ణాకర్, చెరుకు వెంకటేష్, బానోతు జగన్ నాయక్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరెడ్‌మెట్ డివిజన్‌లోని అంతయ్య కాలనీ, ఆర్కే పురం, నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డు వద్ద సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి, జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు హాజరై సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1970లో ఏర్పడ్డ సీఐటీయూ ఐక్యత పోరాటం అనే నినాదంతో కార్మికవర్గం సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతుందన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలను ముందుకు తీసుకుపోయేందుకు సీఐటీయూ రాజీలేని పోరాటం చేసిందని



చెప్పారు. దేశవ్యాప్తంగా అతి పెద్ద సంఘం సీఐటీయూ అనీ, ఏ కార్మికుడికి ఏ సమస్య వచ్చినా కార్మిక ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రానున్న కాలంలో కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, మతోన్మాద చర్యలను తిప్పి కొట్టడమే తమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బేగంపేట్ : చిలకలగూడ, వారసిగూడలో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ సీఐటీయూ జెండాని ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో కార్మికవర్గం అగ్ర భాగాన నిలబడి శక్తి వంచన లేకుండా స్వతంత్ర పోరాటంలో సీఐటీయూ పాల్గొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ నాయకులు మధు, నర్సింగరావు, ఎల్లస్వామి, పర్శురాం, మల్లేష్, సుధాకర్, రమేష్, జగన్, వెంకన్న, శ్రీను, రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నాచారం : సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాచారం పారిశ్రామిక వాడలోని యునైటెడ్ పీరియడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.గణేష్ పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కష్టజీవులకు అండ సీఐటీయూ జెండా అన్నారు. దేశవ్యాప్తంగా 21 సమ్మెలను జయప్రదం చేసి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో సీఐటీయూ కీలక భూమిక పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అబ్దుల్లా, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రాము, సంతోష్, బాలరాజ్, శ్రీహరి, అల్తాఫ్, నారాయణరెడ్డి, నరేందర్, వెంకట్ రెడ్డి, బాబు, కవిత, అంజమ్మ, శ్యామల, అండాలు, ఎల్లమ్మ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కల్యాణ్ నగర్‌లో రూ.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో అన్ని డివిజన్లలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, అధికార ప్రతినిధి సతీష్ కుమార్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, సంతోష్ రాందాస్, కాలనీ వాసులు శ్రీమాన్ నారాయణ, భాస్కర్‌రావు, సోమేశ్వర్ రావు, వెంకట్‌రమణ, రమణరావు, రవి బాబు, నవీన్, సుభాష్, రమేష్, బాబు సింగ్, తదితరులు పాల్గొన్నారు

వీరాంజనేయ స్వామి పునర్ ప్రతిష్ఠ మహోత్సవం

వీరాంజనేయ స్వామి పునర్ ప్రతిష్ఠ, దీప స్తంభం ప్రతిష్ఠ మహోత్సవానికి మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ.లక్ష, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ రూ.లక్ష అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, గుండా నిరంజన్, పిట్ల శ్రీనివాస్, గంగాధర్ కృష్ణ, పీఎస్ శ్రీనివాస్, సూరి, సంతోష్ రాందాస్, ఆలయ కమిటీ సభ్యులు ఈశ్వర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, గంగాధర్, శ్రీకాంత్, నరేష్, అంజయ్య యాదవ్, బాలరాజ్ యాదవ్, వంశీ, నవీన్ యాదవ్, వినోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్ విహార్ కాలనీలో కార్పొరేటర్ మార్నింగ్ వాక్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని రైల్ విహార్ కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులతో కలిసి మార్నింగ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలో అవుట్లెట్ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్కులో పిచ్చి మొక్కలు, అసోసియేషన్ స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం వంటి పలు అంశాలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ యూజీడీ అధికారులతో మాట్లాడి 60 మీటర్ల ఔట్లెట్ నిర్మాణానికి, కాలనీ అసోసియేషన్ స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆర్టికల్చర్ అధికారులతో మాట్లాడి పార్కులో పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. డ్రయినేజీని శుభ్రం చేసే అంశంపై కూడా యూజీడీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలనీలో వోల్టేజీ సమస్య, వీధిలైట్ల సమస్యపై ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడారు. రైల్ విహార్ కాలనీ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన అధికారులు స్వరూప, కరుణాకర్, ఉదయ్, నరసింహ, కాలనీ అధ్యక్షులు బి.ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ ముత్తు మారన్, కాలనీవాసులు హనుమంతు నాయక్, జయతి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, ప్రభు గౌడ్, ధనుంజయ్ గౌడ్, మురళి గౌడ్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

80 ఏండ్ల వృద్ధుడికి గట్టిబడిపోయిన మెడ, వెన్నెముక





- మెడ పైకి ఎత్తలేక తీవ్రమైన సమస్య
- కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో 8 గంటల సంక్లిష్ట శస్త్రచికిత్స
- వృద్ధుడికి తిరిగి ప్రాణం పోసిన స్పైన్ సర్జన్ డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆయన వయసు దాదాపు 80 ఏండ్లు. సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలున్న వ్యక్తి. కానీ ఐదేండ్లుగా ఆయన సరిగా నడవలేకపోతున్నారు, మెడ నిలబెట్టలేకపోతున్నారు. వెన్నెముక, మెడ కలిసి గట్టిగా కర్రలా అయిపోవడంతో ఆయన మెడ కిందకు వాలిపోయింది. ఈ సమస్య వల్ల మూడేండ్ల నుంచి నిద్ర కూడా సరిగా ఉండట్లేదు. వైద్యపరిభాషలో దీన్ని యాంకీలోజింగ్ స్పాండిలైటిస్ అంటారు. సాధారణంగా మన వెన్నెముక కావల్సిన చోట కొంత వంపు తిరిగి ఉంటుంది. ఇలా వంపు తిరగకుండా తిన్నగా గట్టిబడిపోవడం వల్ల మెడను నిలబెట్టలేకుండా ముందుకు వాల్చేయాల్సి వస్తుంది. దానివల్ల ఎదురుగా ఉన్న వస్తువులను చూడలేరు, సరిగా నడవలేరు, పడుకోలేరు. ఈ సమస్యలతో పలు ఆస్పత్రుల చుట్టూ తిరిగిన ఆ వయోవృద్ధుడు.. చివరకు కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. అక్కడ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, స్పైన్ సర్జన్ డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య ఆయనకు పలురకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం అత్యంత సంక్లిష్టమైనది. చాలా రిస్కుతో కూడుకున్నది. దాంతో రోగికి, ఆయన కుటుంబ సభ్యులకు పెడికిల్ సబ్‌ట్రాక్షన్ ఆస్టియోటమీ అనే ఈ శస్త్రచికిత్స గురించి డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య వివరించారు. ఇది అత్యంత అధునాతనమైన శస్త్రచికిత్స గానీ, ఇందులో రిస్కు చాలా ఎక్కువగా ఉంటుంది. నేవిగేషన్ లాంటి అత్యాధునిక సదుపాయాలు ఉండటం, నైపుణ్యం కలిగిన వైద్యులు కూడా అందుబాటులో ఉండటంతో శస్త్రచికిత్స చేయొచ్చని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో భాగంగా వెన్నెముకలోని కొంత భాగాన్ని తొలగించి, అవకరాన్ని సరి చేస్తారు. ఇందులో కోణాలను అత్యంత జాగ్రత్తగా లెక్కించాలి. ఏ మాత్రం చిన్న తేడా వచ్చినా రోగికి శాశ్వతంగా ఇబ్బందులు వస్తాయి. మొత్తం అన్ని కోణాలను అత్యంత అప్రమత్తతతో లెక్కించిన తర్వాత వెన్నెముకలోని ఎల్3 భాగం నుంచి 30 డిగ్రీల ఎముకను తొలగించాలని నిర్ణయించారు. దానివల్ల వెన్నెముక మళ్లీ సాధారణ స్థాయికి వచ్చి, మెడను మామూలుగా నిలబెట్టగలిగే పరిస్థితి ఉంటుంది. ముందుగా రోగి వెన్నెముకకు 3డి ప్రింటింగ్ తీసుకుని, అవకరానికి అన్ని కోణాలనూ లెక్కించారు. కంప్యూటర్ నేవిగేషన్ సహాయంతో శస్త్రచికిత్స ప్రారంభించారు. ఇందుకు ప్రత్యేకమైన ఆపరేషన్ టేబుల్‌ను కూడా వినియోగించారు. ఇంట్రా ఆపరేటివ్ న్యూరల్ మానిటరింగ్ ద్వారా మొత్తం శస్త్రచికిత్స జరిగింది. దీనికి 8 గంటల సమయం పట్టగా, 1500 మిల్లీలీటర్ల రక్తం పోయింది. దాన్నంతటినీ తిరిగి ఎక్కించడంతో రోగి పూర్తిగా కోలుకున్నారు. శస్త్రచికిత్స జరిగినంతసేపూ ఆయనకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా మత్తువైద్య నిపుణులు సైతం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకున్నారు. ఆయన మెడ కూడా ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంది. ఈ శస్త్రచికిత్స ద్వారా తనకు మళ్లీ ప్రాణం పోశారని ఆ వయోవృద్ధుడు ఆనందం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలకృష్ణ గుప్త తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనంతరావు మృతుడి నివాసానికి వెళ్లి సంతాపం తెలిపారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎన్‌వీ.సతీష్ కుమార్, రాముయాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, పాషా, ఆగమయ్య, బాలరాజు, పేపర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో సీడీపీ నిధుల ద్వారా రూ.78 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైప్ లైన్ అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు డప్పు గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సారా అనిల్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జయకృష్ణ, సంపత్, వెంకటేష్, చంద్రమౌళి, యాదగిరి, కృష్ణ, రాకేష్, శ్యామ్, సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు సార వినోద్ ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, రామచందర్, ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, యాదగిరి, నర్సింగ్, వీరస్వామి, శ్రీధర్, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సినిమాలు చూసి చోరీ

- దుకాణంలో పనిచేసే వ్యక్తే సూత్రధారి
- 573 గ్రాముల బంగారం స్వాధీనం
- బంగారం చోరీ కేసులో నలుగురు అంతరాష్ట్ర నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐటీ అధికారులమంటూ సికింద్రాబాద్ పాట్ మార్కెట్లోని బంగారం దుకాణంలో పట్ట పగలు చోరీకి పాల్పడిన కేసును నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన అంతరాష్ట్ర ముఠాలోని నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి ఏడు బంగారం బిస్కెట్లను (573 గ్రాములు) స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీలు జోయేల్ డేవిస్, చందనా దీప్తి, పీ.రాధాకిషన్‌రావుతో కలిసి నగర సీపీ సీవీ ఆనంద్ వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన రెహమాన్ గఫూర్ అత్తర్, జాకీర్ ఘనీ అత్తర్, ప్రవీణ్ యాదవ్, ఆకాశ్ అరుణ్ హెూవిల్‌తోపాటు ఖాన్‌పూర్‌కు చెందిన అభిజిత్ కుమార్ గోడికే, అమోల్ గణపాత్రవ్ జాదవ్, గోవాకు చెందిన సిద్ధార్థ్, కర్నాటకాకు చెందిన సంజేయ్ పర్సురాం జాదావ్, గోవాకు చెందిన సుభం వినోద్ జాదవ్, అజయ్ వినోద్ జాదవ్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఖానాపూర్‌కు చెందిన జాకీర్ నెల రోజుల క్రితం సికింద్రాబాద్‌లోని హర్షా మెటల్ దుకాణంలో సేల్స్‌మెన్‌గా చేరాడు. వివిధ బంగారం దుకాణాల్లో నగల తయారీకి ఆర్డర్‌లు తీసుకుని, వారి నుంచి బంగారం తీసుకొచ్చేవాడు. ప్రతి రోజూ కిలోల కొద్ది బంగారాన్ని కలెక్ట్ చేస్తుండేవాడు. ఈ క్రమంలో వాటిని చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా వారి స్నేహితులకు విషయం చెప్పాడు. అందరూ కలిసి చోరీ చేసేందుకు సూర్య నటించిన గ్యాంగ్, అక్షయ్ కుమార్ నటించిన 'స్పెషల్ 26' సినిమాలు చూసి చోరికి పథకం వేశారు. 24న రైళ్లు, బస్సులో సికింద్రాబాద్‌కు చేరుకున్నారు. ప్యాట్నీ సెంటర్‌లో ఢిల్లీ లాడ్జ్‌లో రూములను అద్దెకు తీసుకున్నారు. రెండు రోజులపాటు రెక్కీ నిర్వహించారు. 27న ఉదయం రద్దీగా ఉండే సికింద్రాబాద్ హబ్ మార్కెట్లోన్ని బాలాజీ జ్యూవెలరీకి ఆరుగురు నిందితులు వచ్చి ఐటీ అధికారులమంటూ సిబ్బందిని ఓ గదిలో బంధించారు. తనిఖీల పేరుతో 17 బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకుని ఉడాయించారు. నిందితులు ఎలాంటి ఆధారాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో కేసు దర్యాప్తు పోలీసులకు సవాల్‌గా మారింది. సిద్ధివినాయక జ్యూవెలరీ మేనేజర్ వికాష్ ఖేడేకర్ ఫిర్యాదు మేరకు మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దుకాణంలోని మొత్తం సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆభరణాల దుకాణంలో పనిచేసే వ్యక్తి ఇచ్చిన సమాచారంతో చోరీ చేసినట్టు గుర్తించారు. జాకీర్ నుంచి వివరాలు సేకరించిన పోలీసులు మహారాష్ట్రలోని ఖానాపూర్‌కు వెళ్లి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, 10 బంగారం బిస్కెట్లు స్వాధీనం చేసుకోవాల్సి ఉందనీ, వారి కోసం మహారాష్ట్రలో ప్రత్యేక బందాలు గాలిస్తున్నాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బీ.రమేష్, ఇన్‌స్పెక్టర్లు టీ.శ్రీనాథ్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఎస్ఐలు బీ.అశోక్ రెడ్డి, కే.శ్రీకాంత్, అనంత చారీ, బీ.అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి

- కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్ యాదవ్
- కంటోన్మెంట్ ముఖ్య నేతలతో సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు తెలంగాణలో పార్టీని అధికారంలోకి తెచ్చి సోనియాగాంధీకి గిఫ్టుగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం బోయిన్‌పల్లి గాంధీ ఐడీఎల్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో కృషి చేయాలన్నారు. పార్టీ తెలంగాణలో బలంగా ఉందనీ, అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారనీ, అలాంటి నాయకుని నీడలో మనమంతా శ్రమించి జంట నగరాలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో పార్టీని పటిష్ఠం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కంటోన్మెంట్‌లో 500 మంది కార్యకర్తలు, బైక్ ర్యాలీతో ప్రతి డివిజన్ నుంచి ప్రారంభమై బషీర్ బాగ్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు రావాలని సూచించారు. జూన్ రెండో తేదీన జరిగే ఈ కార్యక్రమాన్ని విజయం చేయాలని కంటోన్మెంట్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీనియర్, జూనియర్ నాయకులు అనే విభేదాలు లేకుండా పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త వారి వంతు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిబి దేవేందర్, పారసాని రామ్ కుమార్, బొల్లు కిషన్, బలవంత రెడ్డి, వినోద్ కుమార్, నరసింహ, వరదరాని, యాదగిరి, భరత్, ప్రకాష్ ఇమామ్ బాయ్ పాల్గొన్నారు.

మా గేటును అక్రమంగా కూల్చివేశారు



- తహశీల్దార్‌కు స్కౌట్ అధికారుల ఫిర్యాదు

నవతెలంగాణ-బేగంపేట్

చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సికింద్రాబాద్ జిల్లా కార్యాలయం గేట్లు సికింద్రాబాద్ ఫైర్ సిబ్బంది అక్రమంగా కూల్చి వేశారని సికింద్రాబాద్ తహసీల్దార్ శైలజకు స్కౌట్ అధికారులు ఫిర్యాదు చేశారు. 1913లో బ్రిటీష్ ప్రభుత్వంలో లోకల్ బాయ్ స్కౌట్ అసోసియేషన్‌గా రిజిస్టర్ అయిన తమ సంస్థకు బ్రిటీష్ కంటోన్మెంట్ 1933లో ఈ భవనాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం లోకల్ బాయ్ స్కౌట్ అసోసియేషన్‌గా ఉన్న తమ సంస్థ బాయ్ స్కౌట్ అసోసియేషన్‌గా, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా రూపాంతరం చెందిందని తహసీల్దార్‌కు వివరించారు. 70వ దశకంలో పాన్ బజార్ లో ఉన్న ఫైర్ స్టేషన్ ను తమ కార్యాలయం ముందు ఏర్పాటు చేశారనీ, కాలక్రమేనా పక్కనే మరో భవనాన్ని నిర్మించారనీ, ఈ క్రమంలో రెండు భవనాల మధ్యన తమ కార్యాలయానికి చెందిన ఔట్ గేట్ ఉందని తహశీల్దార్‌కు వివరించారు. శనివారం ఉదయం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డీఎఫ్ఓ, ఎస్ఎఫ్ఓలు వారి సిబ్బందితో కలిసి ఆ గేటును కూల్చివేసి ఔట్ గేట్‌ను మూసివేసారని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి కె.రమేష్ చందర్, సహాయ కమిషనర్ డాక్టర్ ఎం.హెచ్.భతేన, కార్యనిర్వాహక కమిషనర్ ఎస్.విజయభాస్కర్, కోశాధికారి ఎం.రాజశేఖర్ రెడ్డి, స్కౌట్ మాస్టర్లు గౌరి నాథ్, విష్ణు ప్రసాద్, వనం రాజు, నాగేంద్ర ఉన్నారు.

బండ చెరువు సుందరీకరణకు చర్యలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బండ చెరువు సుందరీకరణకు తగిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ బండ చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండ చెరువును కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. చెరువులో మురుగు నీటి శుద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుర్రపు డెక్క తొలగించి, దోమల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, రామూయాదవ్, సత్తయ్య, ఫైజల్, ఆదినారాయణ, సందీప్ గౌడ్, రఘు యాదవ్, సంతోష్ రాందాస్ పాల్గొన్నారు.

చెత్తకుప్పలపై దృష్టి సారించండి

- కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

చెత్తకుప్పలపై ఎప్పటికప్పుడు జీహెచ్ఎంసీ సిబ్బంది, అధికారులు దృష్టి సారించాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించి రోడ్ల పైన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ 8 రవీందర్ నగర్ కాలనీలో సీడీపీ నిధులతో రూ.50 లక్షలతో రోడ్డు పనులను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నగర్ కాలనీవాసులు, బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, సుమన్ రావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగా కార్మికులకు కనీస హక్కులు

- సీఐటీయూ నగర కార్యదర్శి ఎం వెంకటేష్
- సెంట్రల్ సిటీ కార్యాలయంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అనేక పోరాటాలు ఉద్యమాల ఫలితంగా కార్మికులకు కనీస హక్కులు లభించాయని సీఐటీయూ నగర కార్యదర్శి ఎం వెంకటేష్ అన్నారు. సీఐటీయూ 53 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ సెంట్రల్ సిటీ కార్యాలయంలో జెండావిష్కరణ, సభ మంగళవారం నిర్వహించారు. ముందుగా సీఐటీయూ నగర అధ్యక్షుడు జె.కుమారస్వామి సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో నగర కార్యదర్శి ఎం వెంకటేష్ మాట్లాడుతూ.. సీఐటీయూ 1970లో ఏర్పడినప్పటి నుంచి కార్మికుల ఐక్యత, కార్మికుల హక్కులే లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ కార్యక్రమాన్ని సీఐటీయూ మాత్రమే తీసుకొచ్చిందని చెప్పారు. కేవలం కార్మిక పోరాటాలే కాదు, అనేక సంఘీభావ ఉద్యమాలు ప్రజా సమస్యలపై పోరాటాలు విపత్తులు ఏర్పడినప్పుడు సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. నేడు దేశంలో కార్మికులకు నష్టం చేసే విధానాలతో బీజేపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తున్నదని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలు చేసి కేవలం ఎనిమిది గంటలకే వేతనాలు ఇచ్చే పద్ధతిలో యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా ఇవాళ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఇదే విధానాలను కొనసాగిస్తామనే ధోరణితో ఉంటే సీఐటీయూ తీసుకునే రాజకీయ పిలుపులు సైతం కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నగర కోశాధికారి ఆర్. వాణి వందన సమర్పణ చేయగా సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సెంట్రల్ సిటీ కమిటీ ఉపాధ్యక్షులు వి. కామేష్ బాబు, నగర సహాయ కార్యదర్శి శ్యామలీల, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు రేణుక నగర కమిటీ సభ్యులు జహంగీర్ బాబు శారద తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద రాజకీయాలపై ఐక్యతతో పోరాడాలి : టీ.మహేందర్.

ఓయూ : ఓయూలో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ సీఐటీయూ జెండాని ఎగరవేసి అనంతరం మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో కార్మిక వర్గం అగ్ర భావన నిలబడి శక్తి వంచన లేకుండా పాల్గొన్నదని అన్నారు. దేశానికి స్వాతంత్రం వస్తే కార్మిక వర్గానికి పేద ప్రజానీకానికి అనేక రకాల అవకాశాలు సమానత్వం స్వేచ్ఛ ఆత్మగౌరవం వస్తుందనే ఆలోచనతో అనేకమంది ఆ పోరాటంలో పాల్గొని వారి ప్రాణా లను కూడా లెక్కచేయకుండా ముందుండి కొట్లాడారని అన్నారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చలేదని అన్నారు. అనం తరం ఏర్పడిన సీఐటీయూ అత్యంత శక్తివంతమైన సంఘంగా నేడు నిర్మాణం అయిందని అన్నారు. ఓయూ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సీతారాం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అనసూయ, సహాయ కార్యదర్శులు మోహన్ ,లక్ష్మమ్మ, నాగరాణి, శ్యామల, నాయకులు, సుధాకర్, నెహ్రూ, మక్బూద్, అలి.నాగేష్, పాల్గొన్నారు.



పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాలి..

- పంజరంలో బంధించకూడదు
- పెటా ఇండియా ప్రచార సమన్వయకర్త అదర్వ దేశముఖ్



నవతెలంగాణ-అడిక్‌మెట్

పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాలి.. పంజరంలో బంధించకూడదు అని పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్మెంట్ ఆఫ్ యానిమల్స్ (పెటా) ఇండియా ప్రచార సమన్వయకర్త అదర్వ దేశముఖ్ అన్నారు. మంగళవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద పక్షులను పంజరంలో బంధించడం.. వాటి ఎగిరే స్వేచ్ఛను నిరాకరించడం, క్రూరత్వం అవుతుందనీ ప్రజలకు వివరిస్తూ పక్షులు పంజరానికి చెందినవి కాదు... వాటిని స్వేచ్ఛగా ఎగరనివ్వండి. అనే ప్రకటన గల బోర్డును పట్టు కుని సందేశం అందించారు.అనంతరం అదర్వ దేశముఖ్ మాట్లాడుతూ పక్షులు వాటి రెక్కల పై నుండి వీచే గాలిని అనుభూతి చెందాలని, పంజరాలలో కొట్టుమిట్టాడుతూ ఉంచకూడదు అని తెలిపారు. ప్రకృతిలో, పక్షులు ఇసుక స్నానం, దాగుడు మూతలు ఆడడం, నత్యం చేయడం, వాటి సహచరులతో కలిసి గూళ్లు నిర్మించుకోవడం, తమ పిల్లలను పోషించడం వంటి సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటాయన్నారు. కాని వాటిని పంజరంలో బంధించినపుడు, ఈ శక్తివంతమైన జంతువులు నిరుత్సాహానికి లోనై కళించిపోతాయని ఆవేదన వ్యక్తంచేశారు. అవి తరచూ తమను తాము అత్యంత వికతంగా మారినట్లు ఊహించుకుంటాయని తెలిపారు. మానవులకు నడకలాగే పక్షులకు ఎగరడం సహజం అన్నారు. ప్రకతి నుంచి పొందిన పక్షులు చిన్న పెట్టెల్లో ప్యాక్ చేయబడి పంజరాల్లో పెట్టి విక్రయించేందుకు రవాణా చేయబ డుతున్నాయన్నారు. భారతదేశంలో దేశీయ జాతులకు చెందిన పక్షులను పట్టుకో వడం వాటితో వ్యాపారం చేయుటను హింస నివారణ చట్టం, 1960 ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. జంతు వులను వాటి సహేతుక కదలికలు సాధ్యప డని పంజరాలు కంటైనర్‌లలో ఉంచడం చట్టవిరుద్ధం అని సూచిస్తుందన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని స్వామి దాయానందు స్కూల్ గల్లీలో రూ.6.50 లక్షలతో నిర్మించనున్న వాటర్ వర్క్స్ పైప్ లైన్ పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని వాటర్ పొల్యూషన్ ఉన్న ప్రధానమైన హాట్ స్పాట్ లు గుర్తించి వాటన్నింటినీ నూతన పైపులైన్ ద్వారా మంచినీటి కాలుష్యాన్ని నివారిస్తున్నామని, మంచినీటిలో లో ప్రెషర్ ఉన్న ప్రాంతాలన్నింటినీ నూతన పైపులైన్ వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్,చుక్క జగన్, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గేల్వ య్య, శివ,కంచె మహేష్, నవీన్ యాదవ్, అఫ్రజ్ పటేల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ బాపూనగర్ రాజరాజేశ్వరి దేవాలయం పక్కన లైన్‌లో రూ. 10 లక్షల వ్యయంతో ఎస్ ఎస్ ఫ్లోరింగ్ పనులను స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలను త్వరగా పరిష్కరిస్తున్నా మన్నారు. బాపునగర్ బస్తీలో షాబాద్ బండల ఫ్లోరింగ్ శిథిలావస్థకు చేరడంతో వెంటనే నిధులు కేటాయించి నూతన ఫ్లోరింగ్ బండలను ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ ఫ్లోరింగ్ పనులను నాణ్యతతో నిర్మించి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ముఠా నరేష్, కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మెన్ ముచ్చ కుర్తి ప్రభాకర్, పున్న సత్యనారాయణ రాజ్ కుమార్, వెంకటేష్, పరశురాం, గడ్డమీద శ్రీనివాస్, బీజేపీ యువ నాయకులు వినయ్ కుమార్,దామోదర్, శ్రీకాంత్, ఆనంద్ రావు, సురేందర్, రాజేందర్, సాయికుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

యాదా శ్రీకాంత్‌కు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలోని ప్రొ. డాక్టర్ కమతం శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆదర్శ పాఠశాల వంచనగిరి వరంగల్ జిల్లా అధ్యాపకుడు యాదా శ్రీకాంత్ "పెర్ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ ఇండియా ఏ కంపారేటివ్ స్టడీ" లో పరిశోధన పత్రంను (పీహెచ్డీ) సమర్పిం చినందుకు ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం శ్రీకాంత్‌కు డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదా మాట్లాడుతూ ప్రొ. కమతం శ్రీనివాస్ రీసెర్చ్ గైడ్ సలహాల, సూచనల మేరకు పరిశోధన సాగించినట్టు తెలిపారు. తనకు డాక్టరేట్ లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రొ. కమతం శ్రీనివాస్‌కు, యూనివర్సిటీ కామర్స్ విభాగం అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. తన పీహెచ్డీ సమాజ శ్రేయస్సు కోసం తోడ్పాటు పడుతుందన్నారు. శ్రీకాంత్ ను అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు, స్వగ్రామ స్థానికులు అభినందించారు.

పార్ట్ టైమ్ టీచర్స్‌ను అప్‌గ్రేడ్ చేయాలి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఓయూ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ సమావేశం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓయూ పార్ట్ టైం టీచర్స్ సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణ పైన చర్చించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కాంట్రాక్టు జేఎల్, డీఎల్‌ను రెగ్యులరైజ్ చేయడము అభినందనీయ మన్నారు. ఓయూలో ఆరునెలల వేతనాలు, అర్ధాకలి బతుకులతో జీవితాన్ని గడుపుతున్నటువంటి పార్ట్ టైం టీచర్ సమస్యలను పరిష్కరించాలని, పార్ట్ టైం టీచర్లను అసిస్టెంట్ ప్రొఫెసర్(సి) గా అప్‌గ్రేడ్ చేసి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రెసిడెంట్ సోమేశ్వర్, డా. జానకి రెడ్డి, డా. నాగేశ్వర్, డా. యుగేందర్, డాక్టర్ వేణుగోపాల్, డా. వరలక్ష్మి డా. నాగమణి, ఆర్ రజిత, ఎన్ కావేరి, డాక్టర్ చంద్రయ్య, డా. అశోక్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకొని పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టకపోతే ఉద్యమాన్ని ఉధతం చేసే దేశవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కష్ణయ్య హెచ్చరించారు. మంగళవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశంలో కర్నాటక బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్, ఇన్‌చార్జిగా అవినాష్, దక్షిణాది రాష్ట్రాల బీసీ యువజన సంఘం కన్వీనర్‌గా శంకర్ ను నియమించి నియామక పత్రాన్ని కష్ణయ్య అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బీసీలు పార్టీలకతీతంగా బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. 75 సంవత్సరాలుగా దేశంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకొని పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణను చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలోని అన్ని కులాలకు లక్ష రూపాయలు కాకుండా రూ. పది లక్షల ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరారు. గురుకుల పాఠశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలా వెంకటేష్, సుధాకర్, జీలపల్లి అంజి, భూపేసాగర్, నందగోపాల్, వేముల రామకృష్ణ, నాని తదితరులు పాల్గొన్నారు

జూన్ 5న చలో ప్రగతి భవన్

- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు



నవతెలంగాణ - బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ జూన్ 5న చలో ప్రగతి భవన్‌కు నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పంజాగుట్ట నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు ఎం వెంకటేష్ నిమ్స్ ఆస్పత్రి సీఐటీయూ సభ్యులు,కార్మికులు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో నిమ్స్ యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిమ్స్ ప్రధాన ద్వారం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నిన్నటికి 36 రోజులు గడిచిన సందర్భంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మొండివైఖరికి నిరసనగా జూన్ 5వ తేదీన చలో ప్రగతి భవన్‌కు తీర్మానించామని తెలిపారు.

ఏప్రిల్ 17వ తేదీ నుండి కార్మికులు వివిధ రకాల పద్ధతుల్లో నిరసనలు, ఏప్రిల్ 25వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా నిమ్స్ యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తపరిచారు. నిమ్స్ యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. గత సంవత్సరంన్నర క్రితం నిమ్స్ కార్మికులకు రూ. 2100/- వేతనం పెంచుతామని, 2019 ఏప్రిల్ నుంచి వీడీఏ పాయింట్లు అమలు చేస్తామని, రిటైర్మెంట్ అయిన కార్మికులకు నిమ్స్ హాస్పటల్‌లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పిస్తామని జనరల్ బాడీ సాక్షిగా అధికారులు చేసిన వాగ్దానం అమలు చేయక పోవడం కార్మికులకు ద్రోహం చేయడమేనని కాక మరేమవుతుందన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ 26,000/- ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. సీఎం కేసీఆర్ జూన్ 14న నిమ్స్ హాస్పటల్‌కు వస్తున్న నేపథ్యంలో కార్మికుల అందరితో కలిసి నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రం ఇస్తామని తెలియజేశారు. నిమ్స్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఈ. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

ఈ కామర్స్ వ్యాపారం పేరుతో కుచ్చుటోపీ

- మోటివేషన్ క్లాస్‌ల పేరుతో కోట్ల సంపాదన
- నెలకు రూ.20వేల నుంచి 60 వేల లాభాలంటూ ప్రచారం
- ముగ్గురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలొస్తాయని అమాయకులను నమ్మించి లక్షలు వసూళ్లు చేస్తున్న ముగ్గురు నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లాకు చెందిన జీ.రాజేష్, హిమాయత్‌నగర్‌కు చెందిన మనీష్ కుమార్, మలక్‌పేట్‌కు చెందిన సయ్యద్ అజ్మల్ మెహదీ సజ్జద్ ఒక ముఠాగా ఏర్పాడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని మరికొంత మందితో కలిసి సికింద్రాబాద్‌లోని సవ్వలోక్ కాంప్లెక్స్‌లో 'వీ-ఎంపైర్' పేరుతో మల్టీలెవల్ మార్కెటింగ్‌ను స్థాపించారు. తమ కంపెనీలో తక్కువ పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని, సులువుగా లక్షలు సంపాదించవచ్చని ప్రచారం చేశారు. అమాయకులను, నిరుద్యోగులను టార్గెట్ చేస్తున్న నిందితులు వారితోపాటు వారి స్నేహితులకు మోటీవేషన్ క్లాస్‌ల పేరుతో గాలం వేస్తున్నారు. ఒకొక్కరి నుంచి రూ.50వేల నుంచి రూ.1.5లక్షల వరకు పెట్టుబడి పెట్టిస్తున్నారు. అందుకు నెలకు రూ.20వేల నుంచి రూ.60వేలు సంపాదించవచ్చని నమ్మిస్తున్నారు. 150 బాధితుల నుంచి దాదాపు రూ.3కోట్ల వరకు వసూళ్లు చేసినట్టు విచారణలో తేలిందని సీపీ తెలిపారు. 35 బ్యాంక్ అకౌంట్లలో దాదాపు రూ.54కోట్లు ఫ్రీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పీ.శబరీష్ అదనపు డీసీపీ ఎస్.మహేందర్, ఏసీపీ ఎన్.అశోక్‌కుమార్,ఎస్ఐ వీ.నరేందర్, హెడ్‌కానిస్టేబుళు యూ.శ్రీనివాసులు, ఎస్.వీ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రేసులో సాల్మాన్ రాజు..!



నవతెలంగాణ-అంబర్‌పేట

గవర్నర్ కోటలో త్వరలో ఖాళీ కానున్న 2 ఎమ్మెల్సీల రేసులో నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, మాజీ మైనార్టీ కమిషన్ చైర్మెన్ ఎం. సాల్మాన్ రాజు ఉన్నట్టు సమా చారం. సల్మాన్ రాజు ప్రముఖ విద్యావేత్త. సెయింట్ హన్నస్ ఎడ్యుకేషన్ గ్రూప్ చైర్మెన్, ఆల్ ఇండియా జాయిం ట్ క్రిస్టియన్ లో కీలకమైన సభ్యులు. గతంలో టీడీపీలో ఆయన చాలా సంవత్సరాలు కొనసాగి ఎన్టీఆర్ ఆశీస్సులతో ఉమ్మడి రాష్ట్రంలో మైనార్టీ కమిషన్ సభ్యులుగా ఉన్నారు. అనంతరం ఆ పార్టీలో తిరుగుబాటు జరిగినప్పుడు హరికృష్ణ కు అండగా ఉంటూ అన్న టీడీపీ అభ్యర్థిగా సీపీఐ(ఎం), బీఎస్పీ వామపక్షాల కూటమి మద్దతుతో సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశారు. అయితే ఆయన అప్పుడు ఓడిపోయారు. తదినంతరం రాజకీయాల పరిణామాల్లో సల్మాన్ రాజ్ కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరి 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో అంజన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయి మైనార్టీ, పేద క్రిస్టియన్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో క్రిస్టియన్ సామాజిక వర్గం సభ్యులైన ఆయనకు మైనార్టీ క్రిస్టియన్ కోటా కింద ఎమ్మెల్సీ పదవి వస్తుందని ఆయన అనుచరులు ఎదురు చూస్తున్నారు.

గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ట్యాంక్ బండ్ ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు (35) మృతి చెంది పడి ఉన్నాడు. అటువైపుగా వెళ్తున్న స్థానికులు గమనించి గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించి మృతుడి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. నవతెలంగాణ-అడిక్‌మెట్



'రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మరో చరిత్ర సృష్టించాలి'

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మరో చరిత్ర సృష్టించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఎమ్మెల్యే బాగ్ అంబర్‌పేట శివం రోడ్డులోని ధ్రువ హెూటల్‌లో కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించి, పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, నేడు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని మరోసారి చరిత్ర సృష్టించాలని కోరారు. బంగారు తెలంగాణ సాధనలో ముందున్న కేసీఆర్‌కు తోడుగా నిలిచి, బీఆర్ఎస్ ద్వారా బంగారు భారతదేశం నిర్మాణానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనీ, ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు ఇ.విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.



కస్టమర్లను ఆకర్షించేందుకు పాములు, తొండలు

- ఆరుగురిని అరెస్టు చేసిన వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వీకెండ్‌లో పబ్‌కు వచ్చే కస్టమర్లను, ముఖ్యంగా యూత్‌ను ఆకర్షించేందుకు పాములు, తొండలు, బెంగాళ్ క్యాట్‌ను ఏర్పాటు చేసిన ఆరుగురు నిందితులను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి బెంగాళ్ క్యాట్, తొండలు, పాములు, తొండలు, కుక్కల వంటి జంతువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ రాధాకిషన్‌రావు తెలిపిన వివరాల మేరకు జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లో క్సోరా నైట్ క్లబ్, పబ్‌లో విదేశీ వన్యప్రాణులను ఏర్పాటు చేశారు. 28న 'వైల్డ్ నైట్' పేరుతో ఈవెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈవెంట్‌కు వచ్చి వారిలో కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పబ్‌పై వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వెంట్ ఆర్గనైజర్ వినయ్ రెడ్డితోపాటు మేనేజర్ వరహాల నాయుడు, వన్యప్రాణులను విక్రయించే తరుణ్, యాసీర్, కార్తీక్‌లను అరెస్టు చేశారు. పరారీలోవున్న పృథ్వీ కోసం గాలిస్తున్నామని డీసీపీ తెలిపారు.

స్వయం సహాయక గ్రూపుల విధానాన్ని రద్దు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

20 ఏండ్లుగా జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న అర్బన్ మలేరియా స్క్రీన్ కార్మికులందరినీ భేషరతుగా క్రమబద్ధీకరించాలనీ, కార్మిక హక్కుల్ని హరించడానికి ఏర్పాటు చేయబోతున్న స్వయం సహాయక గ్రూపుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ అండ్ నటఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి తలమానికంగా ఉన్న జీహెచ్ఎంసీలో ఏండ్లుగా నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్న ఎంటమాలజీ విభాగం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, వారికి సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థ అధికారులు కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ కార్మిక చట్టాలు కార్మికులకు అందుబాటులో లేకుండా చేసేందుకు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటు చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారనీ, అధికారులకు చిత్తశుద్ధి ఉంటే వారికి ప్రభుత్వమే డైరెక్టుగా జీతాలను చెల్లించాలన్నారు. జీహెచ్ఎంసీ అధికారులే పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నప్పుడు అదనంగా స్వయం సహాయక గ్రూపులతో అవసరం ఏముందన్నారు. జీహెచ్ఎంసీ అధికారులే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్తున్నప్పటికీ జీహెచ్ఎంసీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించటం, వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించడం, చేయకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కమిషనర్ డాక్టర్ ప్రియాంకకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలియజేసిన అంశాలపై సమీక్షించి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి కిషన్, నాయకులు నరేందర్ రెడ్డి, జె.కొండలు, ఎ.నర్సయ్య, రసూల్ బాషా, యాదగిరి, షౌకత్ శ్రీనివాస్, భూమేష్, రాజశేఖర్, సత్యనారాయణ, నాగార్జునరెడ్డి, కళ్యాణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం విధానాలతో సంక్షోభంలో పారిశ్రామిక రంగం

- సీఐటీయు ఆవిర్భావ వేడుకలో సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్



నవతెలంగాణ - ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో కోరుకుపోయిందనీ సీఐటీయు సౌత్ జిల్లా కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయు ఆధ్వర్యంలో సీఐటీయు ఆలం కొందు మీర్ కేంద్రంలో ఆయన జిల్లా కమిటీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. కేక్ కటింగ్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో పడిందని, అభివృద్ధి కుంటుపడిందన్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజల, కార్మికుల శ్రమ దోపిడీ పెరిగిందన్నారు. పెట్టుబడిదారుల లాభాలు మోడీ పాలనలో గణనీయంగా పెరిగాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో కొనసాగుతున్నదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తుల స్వార్థపూరిత రాజకీయాలతో మత విద్వేషాలు మరింత రగిలేలా వ్యవహరిస్తున్నారన్నారు. దేశ ప్రతిష్టకు భంగం కలగడం లాంటిది చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి పోరాడాలని పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా అధ్యక్షురాలు ఎం. మీనా, ఎం బాలు నాయక్, అబ్దుల్ సత్తార్, మహేష్ దుర్గే, గులాబ్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ బ్లింకర్స్‌ను ప్రారంభించిన ఏసీపీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44 పై ఐటీఐ యూటర్న్ వద్ద ట్రాఫిక్ సీఐ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ బ్లింకర్స్‌ను మంగళవారం ఏసీపీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నందా రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సద్ది సురేష్ రెడ్డి,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బలరాం రెడ్డి,కౌన్సిలర్ జాకట దేవ పాల్గొన్నారు.

శాశ్వత ప్రాతిపదికన పనులు పూర్తి చేయండి

- కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



శాశ్వత ప్రతిపాదికన పనులను ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో వాటర్ వర్క్స్ సివరేజి అధికారులు సిబ్బందితో కలిసి బస్తీలలో పర్యటించి మాట్లాడారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సివరేజి సిబ్బంది డ్రయినేజీ మ్యాన్‌హెూళ్లలో మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లవంగు నాగరాజు, సంతోష్ చారి, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సివరేజి ఇన్‌చార్జ్ నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎన్నికలప్పుడే ప్రజల ముందుకొచ్చే నేతలకు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎన్నికలప్పుడే ప్రజల ముందుకొచ్చే విపక్ష నేతలకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని సురేందర్ రెడ్డి గార్డెన్‌లో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరేష్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మంగళ వారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా గులాబీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష అని , బీఆర్ఎస్ పార్టీ కష్టపడిన ప్రతీ కార్యకర్తను తప్పక గుర్తిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. కరోనా కష్టసమయంలో... భారీ వరదల సమయంలో ప్రజల ముందుకు రాని విపక్ష నాయకులంతా ఎన్నికలవేళ మాయ మాటలు చెప్పి మభ్య పెట్టేందుకు వస్తున్నారని వారికి రాబోయే రోజులలో సరైన బుద్ధి చెప్పేలా కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. గత పాలకుల హయాంలో నోచుకోని అనేక అభివద్ధి , సంక్షేమాలన్నీ గడిచిన ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఇంత చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విపక్షాలు అనేక అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలకు మన పథకాలు, కార్యక్ర మాలను విస్తతంగా తెలియజేసి కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలో రాబోయే రోజులలో గులాబీ జెండా మూడోసారి ఎగిరేల బీఆర్ఎస్ శ్రేణులు సమిష్టి కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్యప్రభ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కిషోర్ చారి, నార్ల కంటి బాలయ్య, సురేందర్ రెడ్డి, అరుణ, చిలుక సతీష్, జయంచారి, సిద్దయ్య , మధుకర్ రెడ్డి , వెంకటేష్ , అజయ్ , నజీర్ , సత్యవతి , జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేత

జగద్గిరిగుట్ట : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రామ్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న సుహూర్ అనే వ్యక్తి రేకుల ఇంటిపై ఉన్న వాటర్ ట్యాంక్ సోమవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు కూలడంతో అతని భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. నిరుపేదలు కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మంగళవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. మానవతాదకృథంతో స్పందించి తక్షణమే రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ప్రభుత్వం ద్వారా సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జయరాం, మాజీ కౌన్సిలర్ సాగర్ రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, కాలనీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ సతీష్ గట్టోజీ, వార్డు మెంబర్ అబ్దుల్ ఖాదర్, నాయకులు జల్దా లక్ష్మీనాథ్, కుంద శ్రీను, రషీద్, అన్వర్, రామకష్ణ, మోహన్ రెడ్డి, రామిరెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి, అన్వర్, బాల్ రాజ్, సాధక్, హఫీజ్ తదితరులు ఉన్నారు.



మండల పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీపీ



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జీవవైవిధ్యం బోర్డు సభ్యులు రఘు మాట్లాడారు.. సమావేశం వేదికగా గ్రామ పంచాయతీ కార్యదర్శులను జీవ వైవిధ్యం అంటే ఏంటో చెప్పాలని కోరాగా అదేంటో తెలియనట్టు కొందరు కార్యదర్శులు తెల్ల మొహం వేశారు. సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో సమస్యలు,అంశాలపై దృష్టి పెట్టకుండా కొందరు కార్యదర్శులు వారి వారి సెల్ ఫోన్లలో బిజీగా ఉండడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమావేశ కార్యక్రమంలో జీవవైవిధ్యంపై పనిచేయాలని అధికారులు,ప్రజా ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు.మండల స్థాయి సర్వ సభ్య సమావేశం మంగళవారం ఉదయం 11గంటలకు ప్రారంభమవ్వగా కొందరు అధికారులు ప్రజా ప్రతినిధులు సమయానికి విచ్చేశారు.మరి కొందరు అధికారులు,ప్రజా ప్రతినిధులు మాత్రం సమావేశం ముగిసేంత వరకు హాజరవుతూనే ఉన్నారు.ఇటీవల ముగిసిన విద్యా సంవత్సరంలో వెలువడిన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే పిల్లలకు 100 శాతం ఉత్తీర్ణత ఎందుకు రాలేదని దానికి గల కారణాలెంటని ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి మండల విద్యాధికారి వసంత కుమారుని సమావేశ సాక్షిగా ప్రశ్నించారు. విద్యార్థులు అధిక మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు బోధనలు జరిపేలా చూడాలని ఎంపీపీ వారిని కోరారు.ఆర్ అండ్ బీ ఎఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా లింగాపూర్ గ్రామ సర్పంచ్ బైరి లక్ష్మి తమ గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎందుకు కొనసాగించడం లేదని ప్రశ్నించారు.గ్రామానికి సంబంధించిన అధికారిక కార్యకలాపాలన్ని ఎక్కడ జరపాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి 15 రోజుల్లోపు సమస్యకు పరిష్కారం చూపుతామని అధికారులతో చర్చించి గ్రామపంచాయతీ నిర్మాణ పనులు ప్రారంభించేలా చూస్తామని తెలిపారు.. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల గాను శ్రీరంగవరం సర్పంచ్ విజయా నందారెడ్డి,ఎల్లంపేట సర్పంచ్ మేకల వెన్నెల,లింగపూర్ సర్పంచ్ బైరి లక్ష్మిసంజీవ,నూతన్ కల్ సర్పంచ్ చిన్నోళ్ల కవితజీవన్,డబిల్ పూర్ సర్పంచ్ వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి,సైదొనిగడ్డ సర్పంచ్ సుజాత కిషన్ నాయక్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి,తహసిల్దార్ సరిత,వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్,జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్, మండల కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా యనిష్ పాషా, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఏఎల్ జనరల్ మేనేజర్ పదవీ విరమణ



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ ప్రభుత్వ రంగ సంస్థ (హెచ్ఏఎల్) జనరల్ మేనేజర్ అరుణ్ జనార్ధన్ సర్కాటే మంగళవారం పదవీ విరమణ చేశారు. హెచ్ఏఎల్ క్యాంపస్ సౌత్ గేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కర్య నాగరాజు ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్‌ను శాలువాతో సన్మానించి పూలమాలతో పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. జనరల్ మేనేజర్ మాట్లాతూ హెచ్ఏఎల్ హైదరా బాద్ డివిజన్ కార్మికులు, ఇతర విభాగాల అధికారుల సహకారంతో 2022-23 ఫైనాన్సియల్ ఇయర్ కు గాను హైదరాబాద్ డివిజన్ కార్మికుల విలువైన శ్రమతో రూ. 3,500 ల టర్న్ ఓవర్ సాధించడం పట్ల గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షులు ఖాజా బషీరుద్దీన్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మహ్మద్ సిబ్గతుల్లాహ్, పరిశ్రమ అధికారులు, వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బస్తీ సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి గ్రామంలో గల చాకలి బస్తీ, మంగలి బస్తి, కుమ్మరి బస్తీల్లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలపైన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.ఈ శివ ప్రకాష్, శానిటేషన్ సూపర్వైజర్ వినయ్ కాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ కుమార్, ఎంటోమోలజీ సూపర్వైజర్ నరేశ్, సీఓ సుజాతా, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు,కూకట్ పల్లి గ్రామం బస్తీ కమిటీ అధ్యక్షుడు ప్రేమ కుమార్, మధు నాయీ, శేఖర్, వెంకటేష్, రమేష్, నర్సింగ్ సాయి తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొండపై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు (కళ్యాణోత్సవం) మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, జగద్గిరి గుట్ట సీఐ క్రాంతి కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా, గౌరవ చైర్మెన్ కాచం కైలాసం గుప్తా, వైస్ చైర్మెన్ నేతి శంకర్ గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి లక్ష్మణరావు గుప్తా, ఉపాధ్యక్షులు శర్విరాల కష్ణమూర్తి గుప్తా, లక్ష్మీనరసయ్య గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తా, యాద నరేంద్ర గుప్తా, కోశాధికారి మహంకాళి సురేష్ గుప్తా, పీ .నరసింహ గుప్తా, ఉపేందర్ గుప్తా, జగదీష్ గుప్తా, డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి నగర్‌లో కూన శ్రీశైలం గౌడ్ పాదయాత్ర



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా" కార్యక్రమంలో భాగంగా మంగళవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్, పంచశీల కాలనీ, చెన్నారెడ్డి నగర్ లలో బీజేపీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాదయాత్ర చేశారు. పాదయాత్రలో ప్రజలు పలు సమస్యలను ఆయన దష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యేకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ప్రభుత్వం ఇవ్వలేదని వాపోయారు. అనంతరం పలు బస్తీలలో బీజేపీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం పోరాటం చేయడానికే పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. మోస పూరిత వాగ్దానాలతో బీఆర్ఎస్ పార్టీ రెండు సార్లు గెలిచి ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు . ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకుడు మోటే శ్రీనివాస్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పి. జగన్ మోహన్ రావ్, డివిజన్ అధ్యక్షులు పరుష వేణు, నాయకులు ఏర్వ వెంకట్, ప్రవీణ్, సంజయ్, బండారి నారాయణ, రాకేష్, నాగేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, జూల సందీప్, షాకీర్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట్ డివిజన్ లోని బబ్బుగూడ, కబీర్ నగర్, మోతీనగర్ ఎక్టెన్షన్ అవంతి నగర్ లలో స్థానిక సమస్యలపై మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కబీర్ నగర్ లోనీ నాలా పక్కన నివాసం ఉండే వాళ్ల వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ,చేపట్టిన నాలా రిటర్నింగ్ వాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని, దీని వల్ల ముంపు సమస్య తగ్గడమే కాకుండా రోడ్డు సైతం వెడల్పు అవుతుందని తెలిపారు. మిగిలిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొ న్నారు,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్య క్షులు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, తిరుపతి, మాజీద్, జోసెఫ్, కండోదర్, అబ్బులు, జైరాజ్, శ్రీనివాస్, హరిబాబు, సుందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు హెల్త్ కార్డులు, నిధులు కేటాయించడం హర్షనీయం



నవతెలంగాణ-అడిక్‌మెట్

న్యాయవాదులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్‌కు నిధులు కేటాయించడం హర్షణీయమని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ గండ్ర మోహన్ రావు కు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి న్యాయవాదులకు ఇచ్చే హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్‌లో ప్రీమియం రూ.12 కోట్లు ఉంటుందన్నారు. సంక్షేమ ట్రస్టు ద్వారా ప్రిన్సిపాల్ నిధి రూ.100 కోట్లకు వచ్చే వడ్డీ రూ.6 కోట్లు ఉంటుందని తెలిపారు. గతంలో 20వేల మంది న్యాయవాదులు ఉన్నప్పుడు నిధిపై వచ్చే వడ్డీ న్యాయవాదుల హెల్త్ కార్డులకు, ఇన్సూరెన్స్‌కు సరిపో తుండే కానీ ప్రస్తుత న్యాయవాదుల సంఖ్య 40వేలకు చేరిన తరుణంలో ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులకు రూ.12 కోట్లు వ్యయం అవుతుందన్నారు. తమ సమస్యను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ గండ్ర మోహన్ రావు మిగిలిన డబ్బు రూ.7 కోట్ల ను న్యాయ వాదులకు అందించి మొత్తం రూ.12 కోట్లు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి ఎలాంటి ఇబ్బంద ఎలేకుండా చేశారనీ, అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్న మహిళలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళలు అన్ని రంగాల్లో పురోగతిస్తాదిస్తున్నారనీ, ఇందుకు అవకాశాలు నిండుగా ఉన్నాయనీ, నైపుణ్య విద్యను అభ్యసించిన వారికి మరీ ఎక్కువగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీ డైరెక్టర్ లంకా రమాదేవి తెలిపారు. నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాల షేక్‌పేటలో మంగళవారం సీఎస్, ఈసీఎస్, ఐటీ కళాశాలలో రెండో (2019-23) బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు పట్టాలు అందజేసి ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ రాఘవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రమేష్ రెడ్డి హాజరై విద్యార్థినుల నుద్దేశించి ప్రసగించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విభాగాధిపతి డా.సీత, ఐటీ విభాగాధిపతి డాక్టర్ రవిప్రకాశ్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు వారి తలితండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి రథోత్సవం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హిమాయత్‌నగర్ లోని టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మంగళవారం ఉదయం శ్రీవారి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్టు టీటీడీ ఏఈఓ రమేష్ బాబు, లోకల్ అడ్వైజరీ కమిటీ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి.భాస్కర్‌రావు, ఉపాధ్యక్షులు కొమ్మిర వెంకట్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం అశ్వ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని హిమాయత్ నగర్ పుర వీధుల్లో వేలాది మంది భక్తుల నడుమ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, సతీమణి జి.కావ్య రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు, దర్శనం చేసుకున్నారు. వారితో పాటు డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా ఉంటా

- కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్‌లోని వికలాంగులకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎన్‌పీఆర్‌డీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జంగిటి మల్లేష్ తాను స్వయంగా గీసిన కార్పొరేటర్ జగన్ చిత్రపటాన్ని మంగళవారం కమిటీ సభ్యులు డి.ఆదర్శ్ ,ఎం.రాజు, కే.బాల నర్సయ్య, టి .అంజు రాణి లు కార్పొరేటర్ జగన్‌ను మగ్దూమ్ నగర్‌లోని వారి కార్యాలయ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి అంద జేశారు. ఈ ప్రాంతంలో వికలాంగుల కోసం కమిటీ హాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన మాటను ఆయనకు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లా డుతూ ఎమ్మెల్యే వివేకానంద్ ,ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ శంబీపూర్ రాజు దృష్టికి తీసుకువెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని తెలిపారు. తన చిత్రపటాన్ని గీసినందుకు వికలాంగుల కమిటీ సభ్యులకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

వరద ముంపు సమస్యకు నివారణ చర్యలు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకల్ వాడలో నాలా రిటర్నింగ్ వాల్ పనులను మంగళ వారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. గతంలో ఏ ప్రభుత్వం ఎప్పుడూ నాలా పనుల గురించి పటించు కోక పోవడం వల్ల వర్ష కాలంలో నాలాలోని వరద నీరు సమీప బస్తీలోని ఇండ్లలోకి ప్రవహించడంతో కాలనీ, బస్తీ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, వరద ముంపు సమస్యను జింకాలవాడ లోని ప్రజలు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే స్పెషల్ బడ్జెట్ నిధులను జింకల్ వాడకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం కేటాయించినట్టు సతీశ్ గౌడ్ తెలిపారు. డీఈ శ్రీదేవి, ఏఈ పవన్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ నాలా రిటర్నింగ్ వాల్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లా డుతూ దాదాపు 80 శాతం పనులు పూర్తి చేశామని, మిగి లిన 20 శాతం పనులను కూడా అతి త్వరలో ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేయాలి

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మబస్తీ నుంచి చంద్రమ్మ కాలనీ వరకు రూ. 12.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు ,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, ఏడుపాయల శ్రీను, ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువులకు వచ్చే తీవ్రమైన పల్మనరీ హైపర్ టెన్షన్..

- డాక్టర్ సచిన్ షా



నవతెలంగాణ-బంజారాహిల్స్

రిఫ్రాక్టరీ హైపోక్సియా ,రిఫ్రాక్టరీ సిస్టమిక్ హైపోటెన్షన్ తో పాటు తీవ్రమైన నిరంతర పల్మనరీ హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న నవజాత శిశువులలో వాసోప్రెసిన్ ను రెస్క్యూ థెరపీగా ఉపయోగిం చడంతో చికిత్సకు అనుకూ లంగా స్పందిస్తున్నారని డాక్టర్ సచిన్ షా పేర్కొన్నారు. ఒక పరిశీలనాత్మక అధ్యయనం ప్రకారం ఈ థెరపీ కోసం నమోదు చేసుకున్న 31 నవజాత శిశువులలో 29మంది చికిత్సకు అనుకూలంగా స్పందిం చటమే కాక వారికి మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. పెర్సిస్టెంట్ పల్మనరీ హైపర్ టెన్షన్ అనేది అరుదైన , ప్రాణాంతక పరిస్థితి, ఇది దాదాపు 500 మందిలో ఒకరు అప్పుడే జన్మించిన వారికి వస్తుందని, దీని వలన శిశువులకు తక్కువ ఆక్సిజన్ స్థాయి లు అందటం , పుట్టిన తర్వాత ఊపిరితిత్తులలోని రక్తనా ళాలు వ్యాకోచిం చడంలో విఫలమవడం వల్ల పల్మనరి ఆర్టెరీస్‌లలో అధిక పీడనం కలిగి ఉంటుందన్నారు. నియోనాటల్ అండ్ పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ సచిన్ షా తాజాగా మాట్లాడుతూ తాము ఈ అధ్యయనాన్ని నిర్వహించి ఇంత మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తున్నామని, ఇతర చికిత్సలకు స్పందించనప్పుడు పీపీ హెచ్ఎన్ చికిత్సకు వాసోప్రెసిన్ సమర్థవంతమైన పరిష్కారం అన్నారు. చికిత్స గురించి తమ పరిశోధనలు క్లినికల్ ప్రాక్టీస్ ను తెలియజేయడంలో సహాయపడుతాయని తీవ్రమైన పీపీహెచ్ఎన్ ఉన్న నవజాత శిశువులలో రెస్క్యూ థెరపీగా వాసో ప్రెసిన్ ను ఉపయోగించడంలో భవిష్యత్తు పరిశోధనలకు మార్గనిర్దేశం చేయవచ్చని తాము విశ్వసిస్తున్నామని , తాము మా పరిశోధనను కొనసాగించడానికి నవజాత శిశువుల చికిత్స రంగాన్ని మరింత సహకారం అందించడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు.

'నియంతగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో రాజ్యాంగ ప్రకారం ప్రారంభించాల్సి ఉండగా అవేమీ లెక్క చేయకుండా ప్రధాని మోడీ మొండిగా నియంతగా వ్యవహరిస్తూ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరావు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. నూతన పార్లమెంట్ భవనానికి బీ.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేయకపోవడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆదివాసీలకు గౌరవం ఇవ్వకుండా రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ఈ విధంగా అవమానించడం అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనని అన్నారు. బీజేపీ విధానాలను దేశ ప్రజలు గమనిస్తున్నారనీ, రానున్న రోజుల్లో బీజేపీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. మంగళవారం జిల్లాలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ అల్వాల్ మండలంలో ఉన్న నారాయణ కళాశాలలు అధిక మార్కులు, ర్యాంకుల పేరుతో బ్యానర్లు కట్టి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఒక్కొక్కరి నుంచి రూ. 50 వేల నుంచి 60వేల వరకు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, దీనిపై జిల్లా డీఐఈవో స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా పలు ప్రయివేట్ కార్పొరేట్ కళాశాలలు అక్రమ అడ్మిషన్లతో పాటు ఫీజుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయని, ఏడాది ఫీజులో 80-90శాతం చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. జీవో నెంబర్ 46ని అమలు చేయకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ కళాశాలలో ఫీజు స్ట్రక్చర్ అంటూ లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ.. విద్యను వ్యాపారమయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైన విద్యాశాఖ అధికారులు నిద్రమత్తును వీడి తక్షణమే ఫీజుల దోపిడిని అరికట్టాలని, లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా నాయకులు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ వేదికల్లో అభిమానుల నీరాజనం. బెంగళూర్, అహ్మదాబాద్, ముంబయి, కోల్‌కత, లక్నో, ఢిల్లీ సహా ఎక్కడికెళ్లినా మైదానంలో పసుపు జెర్సీలే దర్శనమిచ్చాయి. ఆతిథ్య జట్టు విజయం కంటే చెన్నై సూపర్‌కింగ్స్ గెలుపు కోసం అభిమానులు తపించారు. అందుకు ఒకే ఒక్క కారణం.. ఇంద్రజాలకుడు ఎం.ఎస్ ధోని. మరో నెల రోజుల్లో 42వ వసంతంలోకి అడుగుపెట్టనున్న ధోని..అభిమానుల కోసం మరో సీజన్‌లో అలరించేందుకు సిద్ధమని ప్రకటించాడు. ఐపీఎల్ 17లో మహి మాయ అభిమానుల కోసం మిగిలే ఉంది!!.



మరో సీజన్ ఆడతా!

- అభిమానులకు ఇదే నా బహుమతి
- సూపర్‌కింగ్స్ సారథి ఎం.ఎస్ ధోని

నవతెలంగాణ-అహ్మదాబాద్

మిస్టర్ కూల్ అభిమానులకు తీయటి కబురు. ఎం.ఎస్ ధోని ఐపీఎల్ 17లోనూ అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌కు రికార్డు ఐదో ఐపీఎల్ టైటిల్ అందించిన మహి.. మూడు రోజుల పాటు సాగిన (టెక్నికల్‌గా) ఐపీఎల్16 ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌ను మట్టికరిపించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ టైటిల్ విజయంతో క్రికెట్‌కు గుడ్‌బై చెబుతాడని అందరూ అంచనా వేయగా.. ధోని మాత్రం అభిమానులకు గిఫ్ట్ ప్రకటించాడు. తనపై చూపించిన ప్రేమాభిమానులకు బహుమతిగా వచ్చే ఐపీఎల్ సీజన్‌లోనూ ఆడేందుకు సిద్ధమని తెలిపాడు. ఐపీఎల్ ఫైనల్స్ అనంతరం ప్రసారదారు వ్యాఖ్యాత హర్ష భోగ్లేతో మాట్లాడిన ఎం.ఎస్ ధోని పలు విషయాలపై స్పందించాడు. ఈ విషయాలు ఇవిగో..



ఐపీఎల్ 16 టైటిల్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ ఆటగాళ్ల కేరింతలు

ఉత్తమ సమయమే..!

'పరిస్థితుల పరంగా చూసినప్పుడు రిటైర్మెంట్‌కు ఇదే ఉత్తమ సమయం. ఈ ఏడాది ఐపీఎల్‌లో ఎక్కడికి వెళ్లినా అభిమానులు నాపై అపారమైన ప్రేమ, అభిమానం చూపించారు. ఇంత గొప్ప అనుభూతి ఆస్వాదించిన అనంతరం.. 'అందరికీ ధన్యవాదాలు' అని ఓ మాట చెప్పి ముగించవచ్చు. కానీ ఇందులో కఠిన పని ఏంటంటే.. మరో తొమ్మిది నెలల పాటు కష్టపడి వచ్చే సీజన్‌కు సిద్ధమవటం. అభిమానులకు ఇదే నా బహుమతి. ఈ వయసులో ఇది నాకు ఏమంత సాధారణ విషయం కాదు. అభిమానులు నాపై ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపించారు. అభిమానుల కోసం నేనూ చేయాల్సింది ఉంది' అని ధోని అన్నాడు.

భావోద్వేగం సహజం

'భావోద్వేగానికి లోనవుతాను. అందుకు గల కారణం ఒక్కటే.. ఇది నా కెరీర్‌లో చివరి అంకం. ఐపీఎల్ 2023లో తొలి మ్యాచ్ ఆడేందుకు అహ్మదాబాద్ వచ్చినప్పుడు.. నిండుకుండను తలపించిన స్టేడియం నా పేరుతో మార్మోగినప్పుడు కండ్లలో నీళ్లు తిరిగాయి. డగౌట్‌లో కాసేపు కూర్చున్నాను. కాస్త సమయం తర్వాత ఇది ఒత్తిడికి లోనయ్యే సన్నివేశం కాదు.. విజయాన్ని ఆస్వాదించే సమయమని గ్రహించాను. చెపాక్‌లో చివరి లీగ్ మ్యాచ్ ఆడినప్పుడు చెన్నైలోనూ ఇదే జరిగింది. చెపాక్‌లో మళ్లీ ఆడనుండటం గొప్ప భావన కలిగిస్తుందని' ధోని తెలిపాడు.

అలా చేయలేను

'అభిమానులు ఇంతలా అభిమానించడానికి నేను నాలాగా ఉండటమే కారణమని భావిస్తాను. ఏ సమయంలోనైనా ఒదిగి ఉంటాననే అభిమానులు ఇష్టపడుతున్నారు. నేను మైదానంలో ఆడే క్రికెట్ సైతం అందుకు ఓ కారణం. నేను ఆడే షాట్లను అభిమానులు సైతం ఆడగలమని అనుకుంటారు. ఎందుకంటే, నేను సంప్రదాయ క్రికెట్ షాట్లను ఆడను. అభిమానులు తమను నాలో చూసుకుంటున్నారని అనుకుంటున్నాను. ఇదే సమయంలో నేను ఎన్నడూ నా శైలి మార్చుకోవాలని అనుకోను, నేను కాని పాత్ర, స్వభావంలో నన్ను చూపించాలనుకోలేదు. అంతా సింపుల్‌గా ఉంచాను' అని మహి అన్నాడు.

కోపం వస్తుంది!

'కోపం నాకు కూడా వస్తుంది. నేనూ మానవ మాత్రుడనే. కానీ నేను పొరపాటు జరిగినప్పుడు ఏం జరిగిందనే విషయాన్ని.. అవతలి వ్యక్తి కోణంలో నుంచి చూస్తాను. ఒత్తిడిని ఒక్కొక్కరు ఒకలా మేనేజ్ చేస్తారు. మనం ఆటగాళ్లకు మద్దతు నిలిచి ప్రోత్సహిస్తే మనం ఉన్నప్పుడూ రాణిస్తారు. మనం లేకపోయినా.. అదే స్థాయిలో మెప్పిస్తారు. అజింక్య రహానె అనుభవజ్ఞుడు. జట్టులో ఇంకొందరు సైతం అనుభవం కలిగి ఉన్నారు. వారి గురించి ఆందోళన చెందను, బాధ్యత తీసుకోవాలని వారికి చెబుతాను. ఏమైనా సందేహం ఉంటే.. నా వద్దకు రావాలని చెబుతాను. ఓవరాల్‌గా ఫైనల్లో అందరూ బాధ్యత తీసుకున్నారని' ఎంఎస్‌డి చెప్పాడు.

రాయుడుతో ఆ అవార్డు రాదు!

'అంబటి రాయుడు జట్టులో ఉండగా నేను ఫెయిర్‌ప్లే అవార్డు సాధించలేను. ఎందుకంటే అతడు దేనికైనా వేగంగా స్పందిస్తాడు. (నవ్వుతూ. ఈ సమయంలో రాయుడు సైతం నవ్వుతూ కనిపించాడు). కానీ రాయుడు మైదానంలోకి అడుగుపెడితే 100 శాతం ప్రదర్శన చేస్తాడు. అతడు జట్టు ఆటగాడు.. భారత్-ఏకు ఆడిన రోజుల నుంచి రాయుడు అద్భుతమైన క్రికెటర్. స్పిన్, పేస్ సమర్థవంతంగా ఆడే క్రికెటర్లలో రాయుడు ఒకడు. ఫైనల్ మ్యాచ్‌లో రాయుడు ప్రత్యేక ప్రదర్శన చేస్తాడని అనుకున్నాను. రాయుడి పట్ల ఎంతో సంతోషంగా ఉంది. ఈ మ్యాచ్‌ను అతడు కొన్నాండ్ల పాటు గుర్తుంచుకుంటాడు. రాయుడు కూడా నాలాగే ఎక్కువగా ఫోన్ వాడడు. రాయుడు జీవితంలో తర్వాతి అంకాన్ని సైతం ఆస్వాదించాలని కోరుకుంటున్నాను' అని ధోని అన్నాడు.

క్రికెట్ వృద్ధికి అడ్డంకి!

దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) నూతన ఆదాయ పంపిణీ విధానంపై అసోసియేట్ సభ్య దేశాలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేశాయి. 2024-27 కాలంలో ఐసీసీ ఆదాయంలో బీసీసీఐ 38.5 శాతం అందుకోనుందని సమాచారం. పూర్తి సభ్య దేశాలు (12) ఆదాయంలో 88.81 శాతం పంచుకోనుండగా.. 94 అసోసియేట్ సభ్య దేశాల క్రికెట్ బోర్డులు మిగిలిన ఆదాయాన్ని పొందనున్నాయి. క్రికెట్ సూపర్‌పవర్ దేశాలకే ఐసీసీ ఆదాయంలో అధిక భాగం దక్కితే.. అసోసియేట్ సభ్య దేశాల్లో క్రికెట్ అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ఈ విధానంపై వ్యతిరేకత వ్యక్తం చేయగా.. అసోసియేట్ సభ్య దేశాలు పీసీబీ వాదనకు స్వరం పలుకుతున్నాయి. భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాలకు మాత్రమే అధిక ఆదాయం దక్కుతుండగా.. మిగతా దేశాలు నామమాత్రపు నిధులు పొందనున్నాయి. జులైలో జరుగనున్న ఐసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నూతన ఆదాయ పంపిణీ విధానంపై ఓటింగ్ జరుగనుంది.




వెల్లివిరిసిన క్రీడోత్సాహం

- ఉత్సాహంగా సిఎం కప్ పోటీలు
- ఆరు వేదికల్లో శాట్స్ చైర్మెన్ పర్యవేక్షణ

నవతెలంగాణ-హైదరాబాద్

సిఎం కప్ 2023 పోటీలతో క్రీడోత్సాహం వెల్లివిరిసింది. 18 క్రీడాంశాల్లో 33 జిల్లాలు తలపడుతున్న తెలంగాణ క్రీడా సంగ్రామంలో గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, బాక్సింగ్, ఆర్చరీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, టెన్నిస్, రెజ్లింగ్, షూటింగ్ క్రీడాంశాల్లో పోటీలు తుది దశకు చేరుకోవటంతో పోటీలు ఆద్యంతం ఉత్కంఠగా సాగాయి. అథ్లెటిక్స్, ఆర్చరీ, షూటింగ్ క్రీడాంశాల్లో మంగళవారం కొన్ని విభాగాల్లో తుది పోటీలు జరిగాయి. పతక పోటీలకు హాజరైన శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విజేతలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లోనూ మంగళవారమే పతక పోటీలు నిర్వహించారు.

నేడు చివరి రోజు : సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు నేటితో ముగియనున్నాయి. ఆదివారం మొదలైన సిఎం కప్ పోటీలకు బుధవారం చివరి రోజు. ఎల్బీ స్టేడియం, యూసుఫ్‌గూడ, గచ్చిబౌలి, జింఖాన, సరూర్ నగర్, హెచ్‌సీయూ షూటింగ్ రేంజ్ వేదికల్లో నేడు ముగింపు వేడుకలు జరుగనున్నాయి. ముగింపు వేడుకలకు మంత్రులు సబిత ఇంద్రారెడ్డి (గచ్చిబౌలి), శ్రీనివాస్ యాదవ్(ఎల్బీ స్టేడియం), డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ (జింఖాన గ్రౌండ్స్), మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి (సరూర్ నగర్) ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ మేరకు ఆరు వేదికల్లో ముగింపు వేడుకల ఏర్పాట్లు, తుది అంకం పోటీలను శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ పర్యవేక్షించారు.



ముగిసిన హ్యాండ్‌బాల్ వివాదం

- హెచ్ఏఐ ప్రధాన కార్యదర్శిగా జగన్ • ఒలింపిక్ సంఘం నుంచి గుర్తింపు



హైదరాబాద్ : జాతీయ హ్యాండ్‌బాల్ సమాఖ్యపై సుదీర్ఘంగా కొనసాగుతున్న వివాదానికి తెరపడింది. వ్యక్తుల స్వార్థపూరిత ఆలోచనకు ఆట, క్రీడాకారులకు అన్యాయం జరుగకూడదనే బృహత్తర ఉద్దేశ్యంతో భారత హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ (హెచ్ఎఫ్ఐ), భారత హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఏఐ) చేతులు కలిపాయి. అంతర్జాతీయ, ఆసియా హ్యాండ్‌బాల్ సమాఖ్యల గుర్తింపు పొందిన హెచ్ఐఏ అధ్యక్షుడిగా దిగ్విజయ్ చౌతాల, ప్రధాన కార్యదర్శిగా తెలుగు వ్యక్తి అర్శినపల్లి జగన్‌మోహన్ రావు ఎన్నికయ్యారు. రెండు హ్యాండ్‌బాల్ సంఘాలు ఏకతాటిపైకి రావటాన్ని భారత ఒలింపిక్ సంఘం (ఐఓసీ) అధ్యక్షురాలు పి.టి ఉష, సీఈవో కళ్యాణ్ చౌబే స్వాగతించారు. హ్యాండ్‌బాల్ అభివృద్ధి అజెండాతో రాజీ కుదుర్చుకున్న జగన్, దిగ్విజన్‌లను అభినందించారు. దేశంలో హ్యాండ్‌బాల్ అభివృద్ధి కోసం పని చేసేందుకు ముందుకు సాగుదామని తెలిపారు.

ఆసియా క్రీడల్లో పతకమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఈ ఏడాది జాతీయ క్రీడల్లోనూ హ్యాండ్‌బాల్‌ను చేర్చనున్నట్టు హెచ్ఏఐ నూతన ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్ రావు తెలిపారు. జూన్‌లో ఆరంభం కానున్న ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్ఎల్) షెడ్యూల్ ప్రకారమే సాగుతుందని, ఈ లీగ్‌తో దేశంలో హ్యాండ్‌బాల్‌కు ఆదరణ రెట్టింపు కానుందని జగన్ ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్ఏఐ అనుబంధ రాష్ట్ర సంఘాలకు మాత్రమే అధికారిక గుర్తింపు కొనసాగుతుందని, భారత ఒలింపిక్ సంఘం సహకారంతో రానున్న రోజుల్లో హ్యాండ్‌బాల్‌కు మరింత జోష్ రానుందని అన్నారు.

శక్తివంతమైన భావోద్వేగాలతో అహింస : వెంకటేష్

తేజ దర్శకత్వంలో అభిరామ్ హీరోగా అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస'. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ కథానాయిక.

జూన్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన మీడియా సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ, 'యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్స్‌తో దర్శకుడు తేజ చాలా గొప్ప విజయాలు అందుకున్నారు. 'అహింస' కూడా అన్ని ఎమోషన్స్ ఉన్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్. కొత్త నటీనటులు నుంచి పవర్ ఫుల్ ఎమోషన్స్ క్యాప్చర్ చేశారు తేజ. ఎవరూ చూడని అద్భుతమైన లోకేషన్స్‌లో తీసిన సినిమా ఇది. ఆర్పీ పట్నాయక్ వండర్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. నిర్మాతగా కిరణ్ చిత్రానికి కావాల్సింది సమకూర్చారు. అభిరాం, గీతిక సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు' అని అన్నారు. 'వెంకటేష్ రావడం వలన సినిమాకి వాల్యూ పెరిగింది. కొన్ని వందల మందికి అవకాశాలు ఇచ్చిన రామానాయుడు గారి కోరిక మీద ఈ సినిమా తీశాను. అభితో సినిమా చేయడానికి ఆయనే ప్రధాన కారణం. రామానాయుడు గారి ఆశీర్వాదంతో ఈ సినిమా బాగా ఆడుతుందని నమ్ముతున్నాను' అని దర్శకుడు తేజ చెప్పారు. హీరో అభిరామ్ మాట్లాడుతూ, 'ఇంత మంచి సినిమా ఇచ్చిన తేజకి, అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన ఆర్పీకి, నిర్మాత కిరణ్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు మంచి హిట్ అవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు. నిర్మాత పి కిరణ్ మాట్లాడుతూ, 'అహింసలో యాక్షన్ ఎంటర్‌టైన్మెంట్, లవ్ ..అన్నీ ఉన్నాయి. సినిమా ఖచ్చితంగా హిట్ అవుతుంది' అని తెలిపారు.



తేజ, వెంకటేష్, అభిరామ్, గీతికా తివారీ

నవ్వుతూనే ఉంటారు..


తిరువీర్ హీరోగా రూపక్ రొనాల్డ్సన్ దర్శకత్వం వహించిన చిత్రం 'పరేషాన్'. వాల్తేరు ప్రొడక్షన్స్ బ్యానర్ పై సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి హీరో రానా దగ్గుబాటి సమర్పణ.

జూన్ 2న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరో తిరువీర్ మీడియాతో మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు విలక్షణమైన పాత్రలు చేశాను. తొలిసారి హాస్య ప్రధానమైన జోనర్‌ని ఎంచుకున్నాను. దర్శకుడు రూపక్ తను చూసిన జీవితం, ఊరు, స్నేహం, అక్కడి ప్రజల పాత్రలని తీసుకుని ఒక ఇమాజినరీ వరల్డ్‌ని క్రియేట్ చేశాడు. కథ, పాత్రలు, లొకేషన్స్ .. అన్నీ చాలా ఫ్రెష్‌గా ఉంటాయి. ఈ కథ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే సింగరేణి పోరగాళ్ళ కథ. మంచిర్యాల ఊరుని ఒక బయోపిక్‌లా తీస్తే అదే ఈ కథ. ఇందులో చాలా నేచురల్ కామెడీ ఉంటుంది. అవుట్ అండ్ అవుట్ కామెడీ డ్రామా. ఇందులో ప్రతి పాత్రకు ఏదో పరేషాన్ ఉంటుంది. అందుకే ఈ చిత్రానికి 'పరేషాన్'అని పేరు పెట్టాం. రానా ఈ సినిమా చూసిన తర్వాత.. డైరెక్టర్, నిర్మాతతో 'నేను మీకు ఏం చేయగలుగుతాను. సినిమాని జనాల్లోకి తీసుకువెళ్ళడానికి ఏం చేద్దాం' అని మాత్రమే అన్నారు. సినిమా చూస్తున్నంత సేపు ఆయన నవ్వుతూనే ఉన్నారు' అని అన్నారు.




తిరువీర్

దేశభక్తిని చాటే భారతీయన్స్



దీన్‌రాజ్, డా॥శంకర్ నాయుడు

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్ హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన బహుభాషా చిత్రం 'భారతీయన్స్'. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రవాస భారతీయుడు డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి నిర్మించారు. రచయిత దీన్ రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయమవు తున్నారు. ఈ చిత్రాన్ని మాజీ సైనికాధికారుల కోసం ప్రసాద్ ల్యాబ్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. చైనా నీచ బుద్ధిని ఎండగడుతూ రూపొందిన ఈ చిత్రం సంచలన విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. నిర్మాత డాక్టర్ శంకర్ నాయుడు మాట్లాడుతూ, 'మన సైనికుల ప్రాణాలు బలి తీసుకుంటూ, మన దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి భంగం కలిగించే నీచ చర్యలకు పాల్పుతున్న చైనా పేరును తొలగించమని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆశ్చర్యం కలిగించింది. ఈ విషయంలో ఎంత దూరం వెళ్ళడానికయినా సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. 'త్రివిధ దళాల్లో పనిచేసిన మన దేశ ముద్దుబిడ్డలైన సైనికాధికారులు మా చిత్రాన్ని చూసి మెచ్చుకోవడం ఎంతో గర్వంగా ఉంది' అని దర్శకుడు దీన్ రాజ్ చెప్పారు.



చిరంజీవి

చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'భోళా శంకర్'. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్ర షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తొలుత మ్యూజికల్ జర్నీ 'భోళా మానియా' త్వరలో ప్రారంభమవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. మహతి స్వర సాగర్ ఈ చిత్రానికి చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ని స్కోర్ చేసారు.

భోళా మానియా షురూ..

కొంత టాకీ పార్ట్, క్లైమాక్స్ షూటింగ్, భారీ సెట్ సాంగ్ ఇంకా చిత్రీకరించాల్సి ఉంది. షూటింగ్‌తోపాటు పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోంది. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో తమన్నా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సిస్టర్‌గా కీర్తి సురేష్ కనిపించనుంది. సుశాంత్ లవర్ బాయ్ పాత్ర పోషించారు. ఈ చిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

నవచిత్రం

భిన్న కాంబినేషన్‌లో కొత్త సినిమా

టాలీవుడ్‌లో ప్రస్తుతం ఓ క్రేజీ కాంబినేషన్‌లో నయా సినిమాని తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్ రెడ్డి ఈ కొత్త సినిమా చేస్తున్నారు. మిర్యాల సత్యనారాయణరెడ్డి సమర్పిస్తున్న ఈ చిత్ర టైటిల్, ఫస్ట్‌లుక్‌ను జూన్2న మేకర్స్ రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రక్తం మరకలతో ఉన్న చేయి.. సినిమా కథపై అందరిలోనూ ఆసక్తిని క్రియేట్ చేసింది. అంతేకాకుండా 'అఖండ' వంటి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్‌ని అందించిన బ్యానర్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో సర్వత్రా భారీ అంచనాలూ ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుందనే దీమాని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పోస్టర్ తీరు చూస్తుంటే దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల న్యూ ఏజ్ సినిమాతో రాబోతున్నారని అర్థమవుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే చిత్ర బృందం తెలియజేయనుంది.




శ్రీకాంత్ అడ్డాల, మిర్యాల రవీందర్‌రెడ్డి

మెప్పించే చక్రవ్యూహం

అజయ్ ప్రధాన పాత్రలో నటించిన మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ 'చక్రవ్యూహం' -ది ట్రాప్ అనేది ఉపశీర్షిక. చెట్కూరి మధుసూదన్ దర్శకుడు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై సావిత్రి నిర్మించిన ఈ చిత్రం జూన్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డైరెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ,' ఇప్పటికే విడుదల అయిన ఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వస్తుంది. అలాగే సినిమాకి కూడా అని థియేటర్స్‌లో ఇదే విధంగా రెస్పాన్స్ వస్తుందనే ఆశాభావంతో ఉన్నాం. ట్రైలర్ విడుదల చేసిన హీరో సాయిధరమ్ తేజ్‌కి ధన్యవాదాలు. యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో ఈ చిత్ర ట్రైలర్ దూసుకెళ్తోంది. జూన్ 2న ప్రేక్షకులు థియేటర్స్‌లోనే సినిమా చూసి ఆదరించాలని కోరుతున్నాను' అని తెలిపారు. 'మధుసూధన్ సినిమాని తీసిన తీరు నాకెంతో నచ్చింది. స్క్రీన్ ప్లే, కథ పై తనకి మంచి కమాండ్ ఉంది. ఈ సినిమా అందరికి నచ్చుతుంది' అని అజయ్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా హక్కులను సొంతం చేసుకున్న మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూషన్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ,'కథ వినగానే నచ్చి కొన్నాం. ఇప్పుడు డైరెక్టర్ తీసిన సినిమా చూశాక 100 శాతం సినిమా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది. ప్రస్తుతం ప్రేక్షకులు కోరుకుంటున్న రీతిలోనే ఈ సినిమా ఉంది. అందర్నీ మెప్పిస్తుంది' అని చెప్పారు. ఈ వేడుకలో శశిధర్ రెడ్డి చేతులు మీదుగా చిత్ర యూనిట్ అంతా కలిసి బిగ్ టికెట్‌ని ఆవిష్కరించారు.



ఊర్వశి, అజయ్, మధుసూదన్

వైభవంగా ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ వేడుక

ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంయుక్తంగా నిర్వహించిన ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ వేడుక ఎల్ వీ ప్రసాద్ ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరిగింది. 8 రాష్ట్రాలకు చెందిన సినీ, సామాజిక ప్రముఖులకు అందించిన ఈ పురస్కార వేడుకకు మురళీ మోహన్, కోట శ్రీనివాసరావు, బాబుమోహన్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, జెన్‌కో చైర్మన్ ప్రభాకరరావు, ఎఫ్‌డిసిచైర్మన్ అనిల్ కూర్మాచలం, బసిరెడ్డి, దామోదర్ ప్రసాద్, కాశీ విశ్వనాథ్, ఎన్టీఆర్ మనవడు నందమూరి యశ్వంత్, గౌతమ్ రాజు తదితరులు విచ్చేసి గ్రహీతలకు అవార్డులను ప్రదానం చేశారు.

ముఖ్య అతిథిగా, అవార్డు గ్రహీతగా విచ్చేసిన మురళీ మోహన్ మాట్లాడుతూ,' జాతీయ స్థాయిలో ఇంతమందిని ఒక వేడుకలో భాగస్వామ్యం చేయడం ఎంతో కష్టసాధ్యం. అయినప్పటికీ యుగపురుషుడు ఎన్టీఆర్‌పై అభిమానంతో ఈ సంస్థలు ఈ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించడం విశేషం' అని అన్నారు. రెండున్నర గంటల సమయంలో 101 మందికి అవార్డులను అందజేసిన ఈ వేడుక.. వరల్డ్ బుక్ అఫ్ రికార్డులో చోటు సంపాదించింది. ఈ ఘనత సాధించిన ఎఫ్ టీ పీ సి సంస్థ అధ్యక్షులు చైతన్య జంగా - కార్యదర్శి వీస్ వర్మ పాకలపాటి లకు వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్స్ లండన్ సి ఈ ఓ రాజీవ్ శ్రీవాత్సవ్ సర్టిఫికెట్ ని ప్రదానం చేశారు.



సురేష్‌కృష్ణ, మురళీమోహన్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangana Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

సీఎంవో కార్యదర్శి స్మితా సభర్వాల్



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మిషన్ భగీరథ ఇంజనీర్లు, అధికారులను ముఖ్యమంత్రి కార్యదర్శి, మిషన్ భగీరథ కార్యదర్శి స్మితా సభర్వాల్ ఆదేశించారు. జూన్ 18న నిర్వహించే 'మంచినీళ్ల పండుగ' కోసం ఏర్పాట్లు ఘనంగా చేయాలని సూచించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్లు, అన్ని జిల్లాల ఎస్.ఈలతో దశాబ్ది ఉత్సవాలపై స్మితా సభర్వాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వేడుకల కోసం హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలకు ఇన్‌ఛార్జిలను స్మితా సభర్వాల్ నియమించారు. జూన్ 18 నాడు మిషన్ భగీరథ నీటిశుద్ధి కేంద్రాలు, గ్రామాల్లో వేడుకలు నిర్వహించాలని చెప్పారు. నాడు మంచినీళ్ల కోసం పడ్డ కష్టాలను, నేడు మిషన్ భగీరథతో అవుతున్న తాగునీటి సరఫరాను గ్రామస్థులకు వివరించాలని కోరారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులను వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(డబ్ల్యూటీపీ)కు తీసుకుపోయి నీటిశుద్ధి ప్రక్రియను చూపించాలని చెప్పారు. నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎన్ని గ్రామాలకు సరఫరా అవుతున్నాయన్న అంశాలను వారికి వివరించాలని ఆదేశించారు. ఈ సంబరాల్లో గ్రామస్థులందరూ పాల్గొనేలా చూడాలన్నారు. ఇక జూన్13వ తేదీన నిర్వహించే మహిళా సంక్షేమ దినోత్సవం సంబరాల్లో మిషన్ భగీరథ మహిళా ఇంజనీర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. భగీరథ ప్రధాన కార్యాలయంతోపాటు ఎస్.ఈ ఆఫీసుల్లో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు. అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించాలన్నారు. ఈ సమావేశంలో ఈఎన్సీ జి కపాకర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్‌తో పాటు చీఫ్ ఇంజనీర్లు, అన్ని జిల్లాల ఎస్.ఈ, ఈఈలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- జూన్ నుంచి గృహలక్ష్మి అమలు :

ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, జూన్ నుంచి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రాష్ట్రానికి కరువు వలసలు తప్ప ఏమీ ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యవంతులను చేస్తూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్ ఇచ్చి 102 ద్వారా ఇంటి వద్దకు చేర్చుతున్నారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి ఇస్తున్నామని చెప్పారు. జూన్ నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వాళ్లకు ఇల్లు కట్టుకునేందుకు నిధులు లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎంపీ పి.రాములు, జెడ్పీ చైర్మెన్ శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ నరసింహ గౌడ్, రైతు సేవ సమితి జిల్లా కన్వీనర్ తోకల మనోహర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో శిశువు మృతి

- అందుబాటులో లేని డాక్టర్.. ప్రసవం చేసిన నర్సులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ అందుబాటులో లేకపోవడం.. సమాచారం అందించినా రాకపోవడంతో చివరకు నర్సులే ప్రసవం చేశారు. కానీ.. శిశువు పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ ఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ ప్రభుత్వాస్పత్రిలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నడిగూడెం మండలం కరివిరాల (పెరికగూడెం) గ్రామానికి చెందిన మానసకు పురిటి నొప్పులు రావడంతో సోమవారం కోదాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించి వాతం నొప్పి అని చెప్పారు. మరలా మంగళవారం తెల్లవారుజామున నొప్పులు రావడంతో నర్సులు వైద్యురాలికి సమాచారం అందించారు. ఆమె రాలేనని చెప్పడంతో నర్సులే కాన్పు చేశారు. శిశువు పరిస్థితి ప్రమాదంగా ఉందని, ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని హడావుడి చేశారు. అయితే, అంబులెన్స్ డ్రైవర్ ప్రయివేట్ ఆస్పత్రికి రానన్నారు. ఇదే సమయంలో పరిస్థితి విషమించి శిశువు మృతిచెందింది. తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బాధితులు డాక్టర్లను నిలదీశారు. వైద్యులు అందుబాటులో ఉంటే శిశువు బతికి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారిని సముదాయించారు.

70 శాతం మంది కనీసం

8 గ్లాసుల నీళ్లు కూడా తాగట్లేదు

- పదిమందిలో ఏడుగురు తగినస్థాయిలో ఫైబర్ తీసుకోవట్లేదు :ఐటిసి లిమిటెడ్, న్యూట్రిషన్ సైన్సెస్ విభాగం హెడ్ డాక్టర్ భావన శర్మ

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రతి వ్యక్తి రోజులో నాలుగైదు లీటర్ల నీళ్లను తాగాల్సి ఉండగా మన దేశంలో 70 శాతం మంది కనీసం 8 గ్లాసుల నీళ్ళు కూడా తాగడం లేదని ఐటీసీ లిమిటెడ్, న్యూట్రీషన్ సైన్సెస్ విభాగం హెడ్ డాక్టర్ భావన శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. పది మందిలో ఏడుగురు తగిన స్థాయిలో ఫైబర్ తీసుకోవట్లేదని తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ జీర్ణక్రియ ఆరోగ్య దినాన్ని పురస్కరించుకుని ఆశీర్వాద్ ఆటా విత్ మల్టీ గ్రెయిన్ ప్రోటీన్స్ ఫుడ్, న్యూట్రీషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఫైబర్ మీటర్ టెస్ట్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయని పేర్కొన్నారు. తమ వెబ్‌సైట్‌లో 69 వేల మంది వ్యక్తులపై ఫైబర్ మీటర్ టెస్టు నిర్వహించి సమాచారం సేకరించామని తెలిపారు. జీర్ణక్రియలో ఫైబర్ అనేది ఎంతో అవసరమైన పదార్థమనీ, అరుగుదల శక్తిని ఆరోగ్యంగా ఉండేలా కాపాడుతుందనీ, మనిషి ఎక్కువసేపు చురుగ్గా ఉండేలా చేస్తుందని వివరించారు. 47 శాతం మంది ఆరుగంటల కంటే తక్కువ నిద్రపోతున్నారనీ, 35 శాతం మంది ఎటువంటి శారీరక శ్రమ చేయడం లేదని వెల్లడించారు. 40 శాతం మంది కొంతవరకు రోజువారీ శారీరక శ్రమ చేస్తున్నారని వివరించారు.

75 శాతం మంది భారతీయులు ఒకస్థాయి నుంచి అతి తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. జీర్ణక్రియ వ్యవస్థ ఆరోగ్యకరంగా ఉండటానికి జీవన శైలిలో అవసరమైన సానుకూల మార్పులు చేసుకోవడానికి ప్రజల్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. జీర్ణక్రియ సమర్థవంతంగా పనిచేసేలా చూసుకోవాలంటే ఫైబర్ ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. అప్పుడే జీర్ణ సంబంధిత వ్యాధులను నివారించగలమని పేర్కొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను తరలించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

- ఘటనా స్థలంలో ధర్నా



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని కాలనీల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్‌ను తరలించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల మధ్య డంపింగ్‌యార్డ్ ఉండటం వల్ల దుర్వాసన, చెత్తాచెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యర్థాలను నిల్వ చేయడంతో దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. వెంటనే యార్డును తరలించాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి బలమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీపీవో రాధకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, సీనియర్ నాయకులు నూకల జగదీష్‌చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడావత్ రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశరాములు, శశిధర్‌రెడ్డి, ఎండి అంజాద్, గాయం వెంకటరమణా రెడ్డి, పాపారావు, ఫాతిమా భేగం, మున్ని, పాదూరి గోవర్ధన, బాబునాయక్, గోవింద్‌రెడ్డి, వాడపల్లి రమేష్, కరిమున్నిసా బేగం పాల్గొన్నారు.

చల్లబడ్డ వాతావరణం

- దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు వాన
- నల్లగొండ జిల్లా గుర్రంపోడ్‌లో 7.38 సెంటీమీటర్ల భారీ వర్షం
- వచ్చేరెండ్రోజులకు వర్షసూచన
- ఉష్ణోగ్రతలూ పెరిగే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. నాలుగైదు రోజులతో పోల్చిచూస్తే చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నాలుగైదు డిగ్రీల మేర తగ్గాయి. అయితే, ఉక్కపోత మాత్రం యథాతథంగా ఉంది. మంగళవారం రాష్ట్రంలోని దక్షిణ, పశ్చిమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడింది. నల్లగొండ జిల్లా గుర్రంపోడ్‌లో అత్యధికంగా 7.38 సెంటీమీటర్ల భారీ వర్షపాతం రికార్డయింది. మంగళవారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 170కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. 40 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు కూడా తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని పేర్కొన్నారు. గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. అయితే, వచ్చే రెండురోజుల్లో ఉష్ణోగ్రతలు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ధరణి దేశంలోనే పెద్ద కుంభకోణం

- బీఆర్ఎస్ నేతలకు కోట్ల ఆదాయం : కోదండరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ దేశంలోనే పెద్ద కుంభకోణమని కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండరెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టినట్టు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ధరణి పోర్టల్ చిక్కులతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణిని అడ్డుపెట్టుకుని చేస్తున్న అక్రమాలపై కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ధరణి పోర్టల్‌తో 52 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 15 లక్షల ఎకరాల రైతులకు సంబంధించిన భూములు ఆన్‌లైన్‌లో ఎక్కలేదన్నారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను మంత్రి హరీష్‌రావు ఎందుకు సరిదిద్దలేదని ప్రశ్నించారు.

లారీ డ్రైవర్‌కు గుండెపోటు..

- వెనుక నుంచి కారును ఢీ
- లారీ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

లారీ డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో రోడ్డుపై ఆగి ఉన్న కారును అతివేగంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూల్‌కు చెందిన నర్సింహులు(49) మంగళవారం ఉదయం ఆరాంఘర్ నుంచి కర్నూలు వెళ్తున్నాడు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రధాన రహదారి వద్దకు రాగానే లారీ డ్రైవర్‌కు గుండెపోటు వచ్చింది. వెంటనే తన భార్యకు ఫోన్ చేసి తన గుండెలో కొంచెం నొప్పిగా ఉందని చెప్పాడు. అదే సమయంలో అతివేగంగా రోడ్డు పక్కనే ఉన్న కారును ఢీకొట్టాడు. దాంతో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కారు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వికలాంగుల పదం తొలగింపు

- వారి వివరాలు నమోదు చేయకుంటే ఉద్యమం : ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే కోసం తయారుచేసిన ప్రశ్నాపత్రంలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవసరమైన ప్రశ్నను తొలగించటం సరికాదంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆ ప్రశ్నాపత్రంలో వికలాంగుల పదాన్ని వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు. 2023 జూన్ నుంచి జాతీయ కుటుంబ ఆరో ఆరోగ్య సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తుచేశారు. గతంలో చేసిన సర్వేలకు భిన్నంగా వికలాంగుల వివరాలను నమోదు చేయడానికి ప్రశ్నాపత్రంలో చోటు కల్పించకపోవడం సమంజసం కాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటూనే వికలాంగులను విస్మరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. "వైకల్యం వైద్య ధృవీకరణపై నిర్ణయించబడుతుంది. మా సర్వేయర్లు వైద్యులు కాదు వారు మెడికల్ సర్టిఫికేట్లను తనిఖీ చేయలేరని సర్కారు చెప్పడం దాని అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 'తప్పుని డేటా ఇవ్వడం' బదులుగా ప్రశ్నను తొలగించమని కోరడం సరికాదని పేర్కొన్నారు. వికలాంగుల వివరాలు నమోదు కోసం సర్వే చేసే వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. పైస్థాయిలో ఉన్న వ్యక్తులు తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. వారి నిర్లక్ష్యంతో వికలాంగులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వికలాంగుల సమాచారం సేకరించడానికి నిరాకరిస్తున్నదని తెలిపారు. "ఇంక్లూజివ్" అనే పదం ఆచరణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సెన్సస్, నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ), ఎన్ఎఫ్‌హెచ్ఎస్‌ని ఉపయోగించి డేటాను సంగ్రహించే విశ్లేషించే ఏజెన్సీ తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించే విభిన్న పద్ధతుల కారణంగా రకరకాలగణాంకాలు నమోదు అవుతున్నాయని తెలిపారు. 2011లోనమోదు చేసిన జనాభా లెక్కల పై ఆధారపడుతే వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వికలాంగుల జనాభా 2.21గా ఉన్నదని తెలిపారు. వీరిలో సగం మందికి కూడా ధృవీకరణపత్రాలు, కార్డులు ఇవ్వలేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత వలన దేశ పౌరులుగా అన్ని హక్కులు అర్హతలను కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మన మహిళా సంఘాలు దేశానికే ఆదర్శం

ఈ ఏడాది సెర్ప్ బ్యాంకు లింకేజీ లక్ష్యం రూ.15,037.40 కోట్లు

2023-24 బ్యాంకు లింకేజీ వార్షిక ప్రణాళిక ఆవిష్కరణలో మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మన మహిళలు, మహిళా సంఘాలు దేశానికే ఆదర్శమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో మహిళా సంఘాలు బలోపేతమవుతున్నాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ సెర్ప్, బ్యాంకు లింకేజీ వార్షిక ప్రణాళికను మంత్రి ఆవిష్కరించారు. వివిధ కేటగిరీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు అవార్డులు అందజేశారు. బ్యాంకు రుణాలతో చిన్న పరిశ్రమలు నెలకొల్పి సక్సెస్‌గా నడుపుతున్న మహిళల విజయగాథల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..ఈ బ్యాంకు లింకేజీ వార్షిక లక్ష్యం రూ.15,037.40 కోట్లుగా నిర్ణయించామన్నారు. మహిళలు చిన్న తరహా నుంచి పెద్ద పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అందుకు తగినన్ని రుణాలను బ్యాంకులివ్వాలనీ, నిబంధనలను సడలించాలని బ్యాంకర్లను కోరారు.

దేశంలో 57శాతం మహిళలకు రుణాలందుతుంటే మన రాష్ట్రంలో 76శాతం రుణాలిస్తున్నామనీ, సగటున ఒక్కో డ్వాక్రా సంఘానికి రూ.5,56,556 రుణాలు అందించామని వివరించారు. రాష్ట్రంలో 553 మండల సమాఖ్యలు, 4,30,358 స్వయం సహాయక సంఘాలలో 46,46,120 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని వివరించారు. స్వయం సహాయక సంఘాల రుణ నిలువ ఈ ఏడాది 2023 మార్చి 31 నాటికి రూ.3,924.50 కోట్లుగా ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో మహిళలను సభ్యులుగా చేర్పించడంలోనూ, సంఘాలకు రూ.10 లక్షలు, అంతకన్నా ఎక్కువ రుణం అందించడంలోనూ తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. బ్యాంకింగ్ సదుపాయాలు లేనిచోట్ల 680 మంది మహిళలకు వారం రోజుల శిక్షణ ఇచ్చామనీ, అందులో 622 మంది మహిళలు (97శాతం) ఐఐబిఎఫ్ పరీక్ష ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఆ మహిళలందరూ గ్రామాల్లో చిన్న చిన్న బ్యాంకింగ్ కార్యకలాపాలు (డిగీ పే సఖి) నిర్వహిస్తూ సేవలందించడంతో పాటు కమిషన్ ద్వారా ఆదాయం కూడా పొందుతున్నారని వివరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ..మహిళల విజయగాథలను చూస్తుంటే మహిళల అవసరాలకు అనుగుణంగా బ్యాంకర్లు మారాల్సిన అవసరం కనిపిస్తున్నదన్నారు. పలువురు మహిళలు తమ విజయ గాథలను వివరిస్తుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక్క బేనిషాన్ విషయంలోనే చూస్తే కేవలం 4 ఏండ్లల్లో మహిళలు 100 కోట్ల రూపాయల వ్యాపారం చేశారని అభినందించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబమే గాక, రాష్ట్రం, దేశం కూడా బాగుపడుతుందని ఆయన వివరించారు.కార్యక్రమంలో ఆర్‌బీఐ ప్రతినిధి అమిత్, నాబార్డు సీజీఎం సుశీల చింతల, అనిల్ కుమార్, సెర్ప్ డైరెక్టర్ వైఎస్.రెడ్డి, సెర్ప్‌లోని వివిధ విభాగాల డైరెక్టర్లు, డీఆర్‌డీఓలు, ఏపీడీలు, పాల్గొన్నారు.

జూన్ 2న మీరాకుమార్ రాక

- తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు హాజరు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ హైదరాబాద్‌కు రానున్నట్టు టీపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. టీపీసీసీ ఆధ్వర్యంలో వేడుకలను పెద్దఎత్తున ఘనంగా నిర్వహించనున్నామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఐదు గురుకులాల్లో ఒకే కాల నిర్ణయ పట్టికను అమలు చేయాలి

- సీఎస్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఐదు రకాల గురుకుల విద్యాసంస్థల్లో ఒకే కాల నిర్ణయ పట్టికను అమలు చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యా సంస్థలు, ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ గురుకులాలు, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ గురుకులాలు, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ గురుకులాలున్నాయని వివరించారు. అన్ని రకాల గురుకుల పాఠశాలల్లో ఐదు నుంచి పదో తరగతి వరకు ప్రతి తరగతిలో 80 మంది విద్యార్థులు రెండు సెక్షన్లుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కొన్నింటిలో ఇంటర్ తరగతులను కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఐదు రకాల గురుకుల విద్యాసంస్థల్లో కాల నిర్ణయ పట్టిక ఒకే రకంగా లేదని తెలిపారు. ఒకే రకమైన కాల నిర్ణయ పట్టికను అమలు చేయాలని కోరారు. ఇంటర్ తరగతులు బోధించే అధ్యాపకుల వేతన స్కేలు వేర్వేరుగా ఉన్నట్టుగా తన దృష్టికి వచ్చిందని వివరించారు. అన్ని రకాల విద్యాసంస్థల్లో ఇంటర్ బోధిస్తున్న అధ్యాపకుల వేతన స్కేలు సమానం చేయాలని పేర్కొన్నారు. ఐదు రకాల గురుకుల విద్యాసంస్థల్లో ఒకే రకమైన నిబంధనలుండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'డీకోడెడ్' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సబిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అడ్మిషన్లపై సమగ్ర సమాచారంతో ప్రముఖ విద్యావేత్త, రచయిత ఎస్ సుధీర్‌రెడ్డి రచించిన 'కాలేజ్ అడ్మిషన్స్ డీకోడెడ్' అనే పుస్తకాన్ని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆవిష్కరించారు. అడ్మిషన్లపై సమగ్ర సమాచారంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపయోగపడేలా పుస్తకాన్ని రచించిన సుధీర్‌ను మంత్రి అభినందించారు. ఇది అందరికీ ఒక దిశ చూపుతుందంటూ ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రచయిత సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంసెట్‌తోసహా వివిధ పోటీ పరీక్షలకు హాజరైన వారు తదుపరి చేరాల్సిన కోర్సులు, కళాశాలలు లాంటి వివరాలతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవటానికి ఈ పుస్తకం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమిరెడ్డి నరసింహారెడ్డి, ఎన్ చెన్నారెడ్డి, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లతో రికార్డ్ : మంత్రి గంగుల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువగా రికార్డ్ స్థాయిలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్టు పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దాదాపు రూ.10,200 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని ఎనిమిది లక్షల మంది రైతుల నుంచి సేకరించినట్టు చెప్పారు. ఇందుకోసం రైతు చెంతనే ఉండే విధంగా ఏడు వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనుగోలు పూర్తయిన వెంటనే రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

అవినీతి వీసీ రాజీనామా చేసి వెళ్లిపోవాలి

- అవినీతి నుంచి దృష్టి మరల్చేందుకు వివాదాలు : టీయూలో వీసీ చాంబర్‌ను విద్యార్థి సంఘాల ముట్టడి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అవినీతి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ తన పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని టీయూలో వీసీ చాంబర్‌ను పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ, బీవీఎం విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం ముట్టడించారు. వీసీని ఘెరావ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు జన్నారపు రాజేశ్వర్, వేణు రాజ్, విట్టల్ మాట్లాడారు. యూనివర్సిటీలో విద్యార్థులు ఫీజులు కట్టిన డబ్బులను వీసీ విచ్చలవిడిగా ఖర్చు చేసి, యూనివర్సిటీ ఖజానా ఖాళీ చేశారన్నారు. ఉద్యోగాల పేరుతో లక్షలాది రూపాయలు తీసుకొని అక్రమ నియామకాలు చేశారని, ఉద్యోగుల వేతనాలు చెల్లించడానికి కూడా కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ఇలాంటి ఎన్నో అవినీతి ఆరోపణలు పక్కదోవ పట్టించడానికే వీసీ పలు అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. యూనివర్సిటీకి రిజిస్ట్రార్ ఎవరో తెలియక విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీకి ఎవరు రిజిస్ట్రార్ అనేది తేల్చి, వీసీ అవినీతిపై విచారణ చేసి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో వీసీ కుర్చీ పైనే ఉండగా విద్యార్థులు టేబుల్స్ పైకి ఎక్కి వీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు.. వీసీ ఛాంబర్‌లోకి వచ్చి విద్యార్థులను బయటికి పంపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సంతోష్, స్నేహిత, లక్ష్మి నారాయణ, మోహన్, ఎన్ఎస్‌యూఐ నాయకులు నిఖిల్ రెడ్డి, సయ్యద్ అహ్మద్, సందీప్ రెడ్డి, శివ, రమణ, ఇంజిమ్ము, లక్కీ, ఉదయ్, లక్ష్మీకాంత్, బీవీఎం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ టెండర్లపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సీఎం కేసీఆర్‌కు బండి లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను బహిర్గతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. ఓఆర్ఆర్‌పై ఏటా రూ.415 కోట్ల ఆదాయం వస్తున్నదనీ, ఏటా ఐదు శాతం పెంచుకుంటూ పోయినా 30 ఏండ్లకు రూ.30 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్ర సర్కారు ఈ ఆలోచన చేయకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

ప్రపంచ గమనం

మరోసారి చైనాపై విరుచుకుపడనున్న బైడెన్-మీడియా



చైనా డెఫెన్స్ పరిశ్రమలో అమెరికా పెట్టుబడులను నియంత్రించటానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఒక ఎక్సిక్యూటివ్ ఆర్డర్‌ను తయారు చేస్తున్నట్టు ఒక అజ్ఞాత వనరు అందించిన సమాచారం ఆధారంగా ఆక్సియోస్ వార్తా సంస్థ రిపోర్ట్ చేసింది. అమెరికా తీసుకుంటున్న ఇటువంటి చర్యలను చైనా "ఆర్థిక బలాత్కారం"గా పేర్కొంటోంది. ఈ ఎక్సిక్యూటివ్ ఆర్డర్ మరి కొన్ని రోజుల్లో విడుదల అవుతుందని ఆక్సియోస్ రాసింది.

ఈ ఆర్డర్ ఎప్పుడో రావలసిందని, జి-7 దేశాలన్నింటితో ఇటువంటి విధానాన్ని అవలంబించేలా చేయాలనే ఉద్దేశం ఉండటంవల్ల ఇది ఆలస్యం అయినదని అమెరికా మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నెలలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జి-7 సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. చైనా "డిఫెన్స్ పరిశ్రమ"ను ఎంత విస్తృతంగా నిర్వచిస్తారనే విషయంపట్ల ఇంకా స్పష్టత రాలేదు.

చైనా మిలిటరీ-ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ దాదాపు ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉంది. దీనిపై ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఆంక్షలు విధించాడు. ఇది కాకుండా వివిధ టెక్నాలజీలు రక్షణ రంగాన్ని ప్రభావితం చేస్తాయనే పేరుతో "సెమీ కండక్టర్లు, కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల"పై ఆంక్షలు విధించే అవకాశముందని బ్లూమ్ బర్గ్ గత నెలలో రిపోర్ట్ చేసింది.

ఇప్పటికే అక్టోబర్ నెలలో చైనాకు సెమీకండక్టర్లు, సెమీకండక్టర్ల తయారీలో ఉపయోగించే హార్డ్ వేర్, సాఫ్ట్‌వేర్‌ల ఎగుమతులపైన అమెరికా ఆంక్షలను విధించింది. అంతేకాకుండా చైనాను సెమీకండక్టర్ సప్లై చైన్ల నుంచి మినహాయించేందుకు "చిప్ 4 ఎలియన్స్" పేరుతో జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ దేశాలతో అమెరికా చర్చలు జరుపుతోంది. ఈ చర్యలను జాతీయ భద్రతకు సంబంధించిన విషయంగా అమెరికా సమర్థించుకుంటోంది. అయితే ఈ చర్యల "వాస్తవ లక్ష్యం చైనా తనను తాను అభివృద్ధి చేసుకునే హక్కును లేకుండా చేయటమేనని, ఇది ఆర్థిక బలాత్కారం తప్ప మరొకటి కాదు" అని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్ బిన్ ప్రకటించాడు.

టర్కీ అధ్యక్షుడిగా ఎర్డోగన్ తిరిగి ఎన్నిక



కెమాల్ కిలిక్ దరోగ్లును ఓడించి తయ్యిప్ ఎర్డోగన్ మూడవసారి టర్కీ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు టర్కీ సుప్రీమ్ ఎలెక్షన్ కౌన్సిల్ సోమవారం నాడు ప్రకటించింది. ఈ ఎన్నికల్లో ఎర్డోగన్‌కు 52.14 శాతం ఓట్లురాగా, కిలిక్ దరోగ్లుకు 47.86 శాతం ఓట్లు వచ్చాయని సుప్రీమ్ ఎలెక్షన్ కౌన్సిల్ చైర్మన్ అహమ్మద్ యెనీర్ ఒక పత్రికా సమావేశంలో చెప్పాడు. ఎలెక్షన్ కౌన్సిల్ విడుదల చేసిన సమాచారం ప్రకారం ఎర్డోగన్ తన ప్రత్యర్థిని 22 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచాడు.

"ఈరోజు ఎవరూ ఓడిపోలేదు. మన 8.5 కోట్ల పౌరులలో ప్రతి ఒక్కరూ గెలిచారు. ఎన్నికల ప్రచారంలో పేర్కొనబడిన తగవులను, తగాదాలను పక్కనపెట్టి, మన జాతి కన్నకలల కోసం, లక్ష్యాల కోసం ఐక్యమవ్వాల్సిన సమయం ఇది" అని రాజధాని అంకారాలోని అధ్యక్ష భవనం బయట చేసిన తన విజయానంతర ఉపన్యాసంలో ఎర్డోగన్ విజ్ఞప్తి చేశాడు.

ఆదివారం రాత్రి ఎన్నికలు ముగిసిన తరువాత కొన్ని గంటల్లోనే ఎర్డోగన్ తన ప్రత్యర్థి, కిలిక్ దరోగ్లు కంటే చాలా ముందున్నట్టు అందరికీ అర్థమైందని టర్కీ అనడోలు వార్తా సంస్థ పేర్కొంది. 98 శాతం ఓట్ల లెక్కింపు జరిగేటప్పటికే తాను గెలుపొందినట్టు, అందుకు దేశంలోని ప్రతి ఒక్కరికీ తాను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎర్డోగన్ తన ఇస్తాంబుల్ నివాసం బయట ప్రకటించాడు. ఈ ఎన్నికలకు ముందు మే14న జరిగిన మొదటి రౌండు ఎన్నికల్లో ఎర్డోగన్ ఆధిక్యంలో వున్నప్పటికీ ఆయనకు అధ్యక్షుడుగా గెలవటానికి కావలసిన 50 శాతం ఓట్లు పడలేదు. పర్యవసానంగా రెండవ రౌండు ఎన్నిక అనివార్యం అయింది. మూడవ అభ్యర్థి, సినాన్ ఒగాన్‌ను తొలగించి ఆదివారంనాడు రెండవ రౌండు ఎన్నికను నిర్వహించారు.

ఎర్డోగన్ 11 సంవత్సరాలపాటు టర్కీ ప్రధానిగా పనిచేసిన తరువాత 2014 నుంచి అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఆయన పాలనలో టర్కీ యూరోపియన్ యూనియన్‌లో చేరకుండా దూరంగా జరిగింది. ఉక్రెయిన్‌తో సహా ప్రాంతీయ ఘర్షణలను పరిష్కరించే శాంతికాముకుడి పాత్రను ఎర్డోగన్ పోషిస్తున్నాడు. ఆయన నాయకత్వంలోని టర్కీకి రష్యా, చైనాలతో మంచి వాణిజ్య, దౌత్య సంబంధాలున్నాయి. ఆయన ప్రత్యర్థి కిలిక్ దరోగ్లు ఎర్డోగన్ కంటే ఉదారవాది. నాటో కూటమి దేశాలతో దెబ్బతిన్న టర్కీ సంబంధాలను మెరుగుపర్చాలని, యూరోపియన్ యూనియన్‌లో చేరేందుకు చర్చలను తిరిగి మొదలెట్టాలని ఈయన ఆశించాడు. కిలిక్ దరోగ్లు తన ఓటమిని హుందాగా అంగీకరిస్తూ తన ఓటమికి విచారిస్తున్నాననీ, "నిజమైన ప్రజాస్వామ్యం"కోసం తన పోరాటం కొనసాగుందనీ ప్రకటించాడు.

నాటో దేశాలలో ఎర్డోగన్ నాయకత్వంలోని టర్కీ ఒక్కటే రష్యాపై ఆంక్షలను విధించలేదు. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక రష్యా, టర్కీ దేశాలమధ్య సంబంధాలు మరింతగా బలోపేతమయ్యాయి. తన విదేశాంగ విధానం సమతుల్యంగా ఉందని, టర్కీని ఒక ప్రాంతీయ ఇందన వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేయదలిచానని, ఇంధన ఉత్పత్తిదారులైన రష్యా, అజర్‌బైజన్ వంటి తూర్పు దేశాలకు, వినియోగదారులైన పశ్చిమ దేశాలకు మధ్య టర్కీ సంధానకర్త పాత్రను పోషిస్తుందని ఎర్డోగన్ అన్నాడు.

డ్రైవింగ్‌పై కేరళ యువతుల ఆసక్తి

కొచ్చి : కేరళ యువతులు డ్రైవింగ్ నేర్చుకోవడంపై ఆసక్తి కనబరుస్తున్నారు. గత సంవత్సరం కేరళలో సుమారు 11 లక్షల మంది డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్) పొందగా వారిలో 40శాతం మంది మహిళలే ఉన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎల్ఎల్ పొందుతున్న మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ఎల్ఎల్ పొందిన మహిళల సంఖ్యలో గోవా రెండో స్థానంలో ఉంది. అక్కడ ఎల్ఎల్ తీసుకున్న వారిలో 33శాతం మంది మహిళలే. అయితే ఉత్తరప్రదేశ్‌లో వీరి సంఖ్య అత్యంత తక్కువగా 5శాతం, బీహార్‌లో 3శాతం మాత్రమే ఉంది. విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం కారణంగా కేరళలో ఎక్కువ మంది మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడంపై మక్కువ చూపుతున్నారని నిపుణులు అభిప్రాయపడ్డారు. కేరళలో విద్యావంతులైన మహిళల సంఖ్య కూడా ఎక్కువే. ప్రజా జీవితంలో కూడా వారు చాలా క్రియాశీలకంగా వ్యవహరిస్తుంటారు. ఉద్యోగినులు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు ఉపయోగిస్తున్నారు. యువతులే కాకుండా మధ్యవయస్కులైన మహిళలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

రిటైర్డ్ జడ్జిలకు రెండేళ్లపాటు రాజకీయ పదవులొద్దు

- సుప్రీంకోర్టులో పిటీషన్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలు పదవీ విరమణ చేసిన తరువాత రెండేళ్ల వరకూ గవర్నర్ వంటి రాజకీయ పదవులు స్వీకరించకుండా నిషేధం విధించాలని కోరుతూ పిటీషన్ దాఖలయింది. బాంబే లాయర్స్ అసోసియేషన్ సోమవారం సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసింది.

సుప్రీంకోర్టు మాజీ జడ్జీ ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఇటీవల నియమించడాన్ని పిటీషన్‌లో ప్రస్తావించారు. ఈ పిటిషన్ వేయడానికి ఇదే కారణమని తెలిపింది. ప్రజాస్వామ్య సూత్రాలను, రాజ్యాంగం యొక్క ప్రాథమిక లక్ష్యాన్ని కాపాడాలని పిటీషన్ కోరింది. బాబ్రీమసీదు-రామజన్మభూమి, 2016 నోట్ల రద్దుకు వ్యతిరేకంగా కేసుల్లో కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ నజీర్ ఒక న్యాయ మూర్తిగా ఉన్నారు.

డబుల్ ఇంజన్ పేరుతో పేదలపై బుల్డోజర్

మోడీ, యోగి ప్రభుత్వాలపై మండిపడ్డ బి.వెంకట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగం, అభివృద్ధి గురించి చెప్పిన గొప్పలు గ్రామీణ ప్రాంతాల్లో భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ విమర్శించారు. యూపీలో గ్రామీణ ప్రాంత ప్రజల స్థితిగతుల పరిశీలనకు వెంకట్ నాయకత్వాన మూడు రోజులుగా అనేక జిల్లాల్లో వ్యకాస బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా మురదాబాద్, బరేలీ జిల్లాలలో పర్యటించిన అనంతరం ఈ బృందం గమనించిన అంశాలను వెంకట్ మీడియాకు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువై, బతుకు బరువై, పెరుగుతున్న నిత్యావసర ధరలతో జీవనం సాగించలేక దేశంలోని అనేక ప్రాంతాలకు యూపీ ప్రజలు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తినటానికి తిండి లేక, పస్తులుంటున్న కుటుంబాలు అనేకం కనిపించాయని, ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం పేదలకు అందుబాటులో లేదని అన్నారు. ఉపాధికి కేంద్రం రూ.1,50,000 కోట్లు నిధులు కుదించినందున గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులన్నీ అటకెక్కాయని ఫలితంగా మోడీ, యోగి ప్రభుత్వాల పట్ల గ్రామీణ పేదల్లో తీవ్రమైన ఆగ్రహావేశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదారి పట్టించి, ప్రజలు ఐక్యం కాకుండా మతోన్మాద చర్యలను మోడీ, యోగి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ప్రయోగిస్తున్నదని విమర్శించారు. పేదలపై తమ ప్రతాపం చూపెడుతున్న యోగి ప్రభుత్వం యూపీలో సంపదనంతా లూటీ చేసేందుకు కార్పొరేట్లకు లైసెన్స్ ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రతిఘటించిన ప్రజలను, ఉద్యమకారులను లాఠీలు తూటాలతో అణిచివేతకు పాల్పడుతున్నారని, పేదలను పిట్టలను కాల్చినట్లు అమానుషంగా కాల్చి చంపుతున్నారని విమర్శించారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విచ్ఛిన్న చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 4 కోట్ల మంది దళితులు, 5 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, దేశంలోనే అనేక రాష్ట్రాల జనాభాకు రెట్టింపు సంఖ్యలో దళితులు మైనారిటీలు యూపీలో ఉన్నారని తెలిపారు. 80 శాతం దళితులు నేటికీ వ్యవసాయ కార్మికులుగానే ఉన్నారని, ఉపాధి కోసం వస్తున్న అరకొరా నిధులు కూడా వారికి దక్కటం లేదని అన్నారు. అధికారంలో ఉన్న బిజెపి, ఇతర నేతలు నకిలీ జాబు కార్డులతో ఉపాధి నిధులను దోచుకుంటున్నారన్నారు. చేసిన పనులకు కూడా వేతనాలు ఇవ్వకుండా వేధిస్తు న్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం అమలు ఉత్తరప్రదేశ్‌లో అత్యంత దారుణంగా ఉందని అన్నారు. ఈ అధ్యయన బృందంలో వెంకట్‌తో పాటు వ్యకాస నాయకులు బ్రిజ్ లాల్ భారతి, రాజీవ్, తాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇందిరాపార్కు వద్ద ఎంప్లాయీస్ యూనియన్ సామూహికదీక్షల్లో నేతలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయాలే చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ఇలాంటి దుస్థితి వస్తుందని ఊహించలేదని ఆవేదన చెందారు. టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి ఇందిరాపార్కు వద్ద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామూహిక నిరాహారదీక్షలు చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ దీక్షల్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ప్రారంభించారు. పలు డిపోల నుంచి వచ్చిన ఆర్టీసీ కార్మికులు దీక్షల్లో కూర్చున్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులు వీఎస్ బోస్, యూనియన్ అధ్యక్షులు ఎస్ బాబు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగింపు లోపు ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే, భవిష్యత్ ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం సీసీఎస్ బకాయిలు చెల్లించాలనీ, రెండు వేతన సవరణలు ఇవ్వాలనీ కోరారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపకపోగా రాష్ట్ర ప్రభుత్వం వారి హక్కుల్ని కూడా పూర్తిగా హరించివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో కార్మిక సంఘాల కార్యకలాపాలను రద్దు చేశారనీ, మూడు నెలల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశిస్తే, రాష్ట్రప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం, కార్మికశాఖ కమిషనర్ కార్యాలయాల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. సింగరేణి, టిఎస్‌ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామని ప్రభుత్వం భయపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థ సహా రాజ్యాంగ వ్యవస్థల్ని ఏమాత్రం గౌరవించట్లేదని విమర్శించారు. కార్మిక సంఘాలపై సర్కార్ ఎంత నిర్బంధం విధించినా, తాము పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి, ఆ తర్వాత వాటి ఊసే ఎత్తట్లేదని ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఎక్కువయ్యాయనీ, చిన్న తప్పిదాలకు కూడా సస్పెన్షన్, రిమూవల్స్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 వేతన సవరణకు సంబంధించిన బాండ్ల సొమ్మును ఇంతవరకు కార్మికులకు విడుదల చేయలేదని చెప్పారు. సాయంత్రం దీక్షల్ని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్ విరమింపచేశారు. అనంతరం ప్రతినిధి బృందం కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి రాణి కుముదినికి ఆమె కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డీ గోపాల్, డీకే స్వామి, మంగ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- జూన్ 30న భూమి అధికార్ ఆందోళన
- దేశవ్యాప్త ఆందోళనకు పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



గిరిజనులతోపాటు అడవులు, అటవీ సంపదపై ఆధారపడి జీవిస్తున్న వారి హక్కులను హరించే ప్రతిపాదిత అటవీ పరిరక్షణ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని భూమి అధికార్ ఆందోళన (బిఎఎ) డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును వీలైనంత త్వరగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భూమి అధికార్ ఆందోళన్‌లో భాగమైన దాదాపు 50 సంఘాలు జూన్ 30న దేశవ్యాప్త నిరసనను నిర్వహించనున్నాయి. దేశంలోని ఖనిజాలు అధికంగా ఉన్న అటవీ ప్రాంతాలను కార్పొరేట్లకు ఇవ్వడమే ఈ బిల్లు లక్ష్యమని పేర్కొంది. మంగళవారం నాడిక్కడ ఎఐకెఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హన్నన్ మొల్లా, విజూ కృష్ణన్ (ఎఐకెఎస్), విక్రమ్ సింగ్ (ఎఐఎడబ్ల్యుయు), ప్రేమ్ సింగ్ (కిసాన్ మహసభ), సత్యవాన్ (రైతు కార్మిక సంఘం), రోమా మల్లిక్ తదితరులు మాట్లాడారు. "ప్రతిపాదిత బిల్లు అటవీ నిర్వచనాన్నే మార్చేసింది. అటవీ హక్కుల చట్టం, అటవీ రక్షణ చట్టం, పెసా చట్టం, జాతీయ అటవీ విధానానికి విరుద్ధమైన నిబంధనలను ఈ బిల్లు కలిగి ఉంది. రైల్వే ట్రాక్‌లు, పబ్లిక్ రోడ్‌లకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాలు, అంతర్జాతీయ సరిహద్దుల నుండి 100 కిలో మీటర్ల పరిధిలోని అడవులు, నియంత్రణ రేఖలకు అటవీ రక్షణ నిబంధనల నుండి మినహాయింపు ఉంది. అదేవిధంగా, జాతీయ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక సంస్థలు, నిర్మాణాల కోసం అడవులను సేకరించవచ్చు" అని నేతలు తెలిపారు. "అటవీ హక్కుల చట్టం ప్రకారం అడవులపై అధికారం గ్రామసభలకే ఉంటుంది. గ్రామసభల అనుమతితో మాత్రమే అటవీ భూమిని ఇతర అవసరాలకు వినియోగించుకోవాలి. కానీ కొత్త బిల్లుతో మైనింగ్, ఇతర అవసరాల కోసం కార్పొరేట్లకు అటవీ భూములను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. దీంతో ఆదివాసీలు తదితరులను పూర్తిగా అడవు లకు దూరం చేయనున్నారు" అని నాయకులు విమర్శించారు.

ఉన్నత విద్యకు దూరమవుతున్న ముస్లింలు

- యూపీలో మరింత దారుణం
- కేరళలో పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ : ఒకవైపు దేశంలోని ముస్లిం విద్యార్థుల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ తగ్గుతున్నది. దేశ జనాభాలో ముస్లింలు 14శాతం ఉండగా వారిలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య కేవలం 4.6శాతం మాత్రమే ఉంది. 2020-21 సంవత్సరపు ఏఐఎస్‌హెచ్ఈ సర్వే ప్రకారం ఉన్నత విద్యా సంస్థల్లో చేరుతున్న ఎస్సీ విద్యార్థుల సంఖ్య 4.2శాతం, ఎస్టీ విద్యార్థుల సంఖ్య 11.9శాతం, ఓబీసీ విద్యార్థుల సంఖ్య 4శాతం పెరిగితే ముస్లిం విద్యార్థుల సంఖ్య 8శాతం తగ్గింది. ముస్లిం విద్యార్థులు ఎక్కువగా డిగ్రీ కోర్సుల్లో చేరడానికి బదులు ఏదో ఒక ఉద్యోగం వెతుక్కొని చేరిపోతున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తరప్రదేశ్‌లో ముస్లింల జనాభా 20శాతం. అయితే అక్కడ డిగ్రీ, ఆపై కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య అత్యంత దారుణంగా 36శాతం తగ్గిపోయింది. ఈ తగ్గుదల జమ్మూకాశ్మీర్‌లో 26శాతం, మహారాష్ట్రలో 8.5శాతం, తమిళనాడులో 8.1శాతంగా ఉంది. 2020-21లో ఉత్తరప్రదేశ్‌లో కళాశాలల సంఖ్య పెరిగినప్పటికీ వాటిలో చేరిన ముస్లిం విద్యార్థుల సంఖ్య కేవలం 4.5% మాత్రమే. దేశ రాజధానిలో ప్రతి ఐదుగురు ముస్లిం విద్యార్థులలో ఒకరు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఈ రాష్ట్రాలన్నింటికీ భిన్నంగా కేరళలో 43శాతం మంది ముస్లిం విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో చేరారు. ఉన్నత విద్యా సంస్థలలో ముస్లిం అధ్యాపకుల కొరత కూడా అధికంగానే ఉంది. జాతీయ స్థాయిలో జనరల్ కేటగిరీ అధ్యాపకులు 56శాతం, ఓబీసీలు 36శాతం, ఎస్సీలు 9శాతం, ఎస్టీ అధ్యాపకులు 2.5శాతం ఉండగా ముస్లిం అధ్యాపకులు కేవలం 5.6శాతం మాత్రమే ఉన్నారు. దేశంలో ఓబీసీ తరగతులకు చెందిన విద్యార్థుల్లో 36శాతం మంది, ఎస్సీల్లో 14శాతం మంది ఉన్నత విద్యా సంస్థలలో చేరారు. అంటే ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థుల్లో 50శాతం మంది డిగ్రీ కోర్సులలో చేరారన్న మాట. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ముస్లిం విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంటే కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్కడి బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు ఉన్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేయడం గమనార్హం.

జమ్మూలో ఘోర ప్రమాదం

- బ్రిడ్జి పై నుంచి నదిలోపడ్డ బస్సు
- 10 మంది వైష్ణోదేవీ యాత్రికులు మృతి
- 52 మందికి గాయాలు
- బాధితులోల అత్యధికులు బీహార్ వాసులే
- రాష్ట్రపతి, ప్రధాని, ఏచూరి ప్రభృతుల సంతాపం

జమ్ము/న్యూఢిల్లీ : జమ్ములో మంగళవారం నాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వైష్ణోదేవీ ఆలయ సందర్శనకు వెళ్తున్న యాత్రీకుల బస్సు కాత్రా ప్రాంతంలోని ఒక బ్రిడ్జిపై నుంచి నదిలో పడిపోవడం తో పది మంది చనిపోయారు. మరో 57 మంది గాయపడ్డారు. అమృత్‌సర్ నుంచి కాత్రా వెళుండగా ఈ ప్రమాదం జరిగిందని జమ్ము ఎస్ఎస్‌పి చందన్ కొహ్లి చెప్పారు. జమ్ము జిల్లాలోని కాత్రాకు 15 కిలోమీటర్ల దూరంలో ఝజ్జర్ కొట్లీ దగ్గర బస్సు వంతెనపై నుంచి పడిపోయిందని ఆయన తెలిపారు. క్షతగాత్రులను జమ్ము వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుల్లో అత్యధికులు బీహార్ వాసులే. వైష్ణోదేవీ యాత్రికుల మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నరు మనోజ్ సిన్హా తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేషన్ రూ.5 లక్షల చొప్పున, బీహార్ ప్రభుత్వం రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాయి. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని, మృతుల కుటుం బాలకు జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేషన్ న్యాయమైనరీతిలో పరిహారం అందజేయాలని ఏచూరి డిమాండ్ చేశారు. మానవ తప్పిదం వల్లే ప్రమాదం జరిగివుంటుందని డిజిపి దిల్‌బాగ్ సింగ్ చెప్పారు. రాత్రిబవళ్లూ ఒకరే బస్సు నడపటం, పూట బస్సు నడపడం, అతివేగం ప్రమాదానికి కారణమై వుండవచ్చునని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని తెలిపారు.

అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ఆర్టీసీకి రెండు పతకాలు

- అభినందించిన ఎమ్‌డీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



సౌత్ కొరియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులు రెండు పతకాలు సాధించారు. ఆర్చరీలో ఈ ఘనత సాధించారు. జీడిమెట్ల డిపో కండక్టర్ ఎమ్ అంజలి ఆర్చరీ 18 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ మెకానిక్ కే కిషన్ 30 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా మాస్టర్స్ గేమ్స్‌లో వీరు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ మాస్టర్స్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. సౌత్ కొరియాలోని జియోన్‌బుక్ లో ఈ నెల 12 నుంచి 20 వరకు ఈ పోటీలు జరిగాయి. మంగళవారం విజేతలు సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌ను బస్‌భవన్‌లో కలిసి, తాము సాధించిన మెడల్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ యాదగిరి, సీపీఎం కష్ణకాంత్, ఫిజియో హిమన్షు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్ల విషయంలో రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

- తెలంగాణ రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రెజ్లర్లు ఇప్పటి వరకు తాము సాధించిన పతకాలను గంగానదిలో నిమజ్జనం చేస్తామని ప్రకటించడంపై తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివద్ధి సంస్థ (రెడ్కో) చైర్మెన్ వై సతీష్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరుతో విసిగిపోయి తాము బతికి ఉండటమే వృథా అంటూ క్రీడాకారులు విడుదల చేసిన ప్రకటన చాలా బాధాకరమన్నారు. క్రీడాకారులు ఎంత ఆత్మక్షోభకు గురై ఉంటే ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో దేశ ప్రజలకు అర్థమవుతున్నది కానీ, ప్రధాని నరేంద్రమోడీకి అర్థం కావట్లేదని విమర్శించారు. ఐదు నెలలుగా ఢిల్లీలో ధర్నా చేస్తున్నా పట్టించుకోకపోవడం ప్రధాని మోడీ నియంతృత్వ పోకడకు నిదర్శనమన్నారు. దీనిపై తక్షణం రాష్ట్రపతి జోక్యం చేసుకుని, దేశ ప్రతిష్టను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. రెజ్లర్లపై లైంగికవేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ను తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై మౌనంగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు.

బిజినెస్

భారత్‌లో అసెంబ్లింగ్ ఫోన్లే..

- పిఎల్ఐ లోపాలే కారణం :ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రాజన్ వెల్లడి



న్యూఢిల్లీ: భారత్‌లో ఉత్పత్తి అవు తోన్న మొబైల్ ఫోన్లు అన్నీ అసెంబ్లింగ్ ద్వారా తయారు చేస్తున్నవేనని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. దేశంలో నిజమైన తయారీ కంటే అసెంబ్లింగ్ ద్వారానే ప్రధానంగా ఉత్పత్తి జరుగుతుందని రాజన్ ఓ పరి శోధన పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించ డానికి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహ (పిఎల్ఐ) పథకం లోపాలే కారణమని విమర్శిం చారు. "దేశంలో ఫోన్‌ను పూర్తి చేయడా నికి మాత్రమే సబ్సిడీ చెల్లించబడు తుంది. తయారీ ద్వారా ఎంత విలువ జోడించ బడుతుందనే దానిపై కాదు. ఫోన్ల ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు లను పెద్ద మొత్తంలో దిగుమతి చేసు కుంటుంది. దీంతో నికర ఎగుమతుల్లో పెరుగుదల కష్టం." అని రాజన్ పేర్కొ న్నారు. పిఎల్ఐ పథకం అర్హత కలిగిన కంపెనీలకు భారత్‌లో తయారు చేయ బడిన వస్తువుల అమ్మకాలపై తొలి ఏడాది 4 శాతం నుండి 6 శాతం వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ ప్రోత్సాహకం ఐదేళ్లపాటు వర్తిస్తుంది.

పిట్టీ ఇంజినీరింగ్ లాభాల్లో 25 శాతం వృద్ధి

హైదరాబాద్ : పిట్టీ ఇంజినీరింగ్ 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 25 శాతం వృద్ధితో రూ.25 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.5 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.1.20 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.2.70 డివిడెండ్‌ను అందించినట్లయ్యింది. 2022-23లో సంస్థ స్థూల లాభాలు 13 శాతం పెరిగి రూ.59 కోట్లుగా, రెవెన్యూ రూ.1,118 కోట్లుగా నమోదయ్యింది.

హైయర్ కినౌచి ఎసితో 65 శాతం విద్యుత్ ఆదా


న్యూఢిల్లీ : గృహోపకరణాల ఉత్పత్తుల కంపెనీ హైయర్ తాము ఆవిష్కరించిన కినౌచి 5 స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్‌తో 65 శాతం విద్యుత్ ఆదా అవుతుందని తెలిపింది. ఇందులో 10 సెకన్లలో సూపర్ సోనిక్ కూలింగ్ ఫీచర్ ఉందని తెలిపింది. సెల్ఫ్ క్లీనింగ్ టెక్నాలజీని కలిగి ఉన్న అత్యుత్తమ నాణ్యత కలిగిన మోడల్ పేర్కొంది. కినౌచి 5 స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్ 'ఏడాది ఉత్తమ వినూత్న ఉత్పత్తి'గా అవార్డు పొందిందని వెల్లడించింది.

సింక్రోనీ వార్షిక వేడుకలు



హైదరాబాద్ : సింక్రోనీ సంస్థ తమ వార్షిక 'ఫ్యామ్స్ డే అవుట్' ఈవెంట్ ఘనంగా నిర్వహించింది. మాదాపూర్‌లోని హెచ్ఐసిసి నోవోటెల్‌లో జరిగిన ఈ కార్యక్రమం వినోదం ప్రశంసలతో ఉద్యోగులకు చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆ సంస్థ తెలిపింది. ఉద్యోగులు, వారి కుటుంబాలు హాజరైన ఈ కార్యక్రమంలో పలు ఉత్కంఠభరితమైన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని పేర్కొంది.

సెప్టెంబర్17న టెడ్ఎక్స్ 9వ ఎడిషన్



హైదరాబాద్ : స్ఫూర్తినిచ్చే వ్యక్తులను ఒక్క చోటకు చేర్చే టెడ్ఎక్స్ హైదరాబాద్ తన 9వ ఎడిషన్‌ను సెప్టెంబర్ 17న నిర్వహించనున్నట్లు వెల్లడించింది. గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్‌లో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. టెడ్ఎక్స్ 2023 పోస్టర్‌ను నటుడు టెడ్ఎక్స్ స్పీకర్ రానా దగ్గుబాటి ఆవిష్కరించారు. సమాజంలో మార్పును రేకెత్తించే పరివర్తన ఆలోచనలను రేకెత్తించడానికి టెడ్ఎక్స్ హైదరాబాద్ ఒక వేదిక అని ఆ సంస్థ క్యూరేటర్, లైసెన్సీ వివేక్ వర్మ పేర్కొన్నారు. విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన 12-16 మంది స్పీకర్‌లను ఒకచోట చేర్చి వారి ఆలోచనలు, అనుభవాలను ఈ వేదిక పంచుకోనుందన్నారు.

మాల సంఘాల జేఏసీ చైర్మెన్‌గా జి.చెన్నయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మాల సంఘాల జేఏసీ చైర్మెన్‌గా జి.చెన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బూర్గుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వర్కింగ్ చైర్మెన్లుగా బూర్గుల వెంకటేశ్వర్లుతో పాటు కరణం కిషన్, మట్టుపల్లి సుబ్బారాయుడు, గద్ద శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు. తమను ఎన్నుకున్నందుకు మాల నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహంతో పాటు దళితుల సంక్షేమం కోసం దళిత బంధు వంటి పథకాలు అమలుచేస్తున్నందుకు సమావేశం హర్షం వ్యక్తం చేసింది. మాలల ఆత్మగౌరవ భవన్ కోసం ఐదెకరాల స్థలంతో పాటు రూ.10 కోట్లను కేటాయించాలని డిమాండ్ చేసింది.